తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

RNI NO.TELTEL / 2013 /50370

# జనంసాక్షి

Estd : 2002

www.janamsakshi.org

ఆదివారం 08.02.2026 | సంపుటి : 12 సంచిక : 200 | పేజీలు : 12 వెల : రూ. 4/-

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698







## వామ్మో పులి..

- జనగామ నుంచి సిద్దిపేట జిల్లాలోకి ప్రవేశించిన వ్యాఘ్రం
- భయందోళనలో ప్రజలు
- పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషణ

నర్మేట(జనంసాక్షి):జనగామ, సిది ్దపేట జిల్లాల పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. నర్మేట మండలం అమ్మాపూర్‌లో పెద్దపులి

మిగతా 2లో..



## శాటిలైట్లను ధ్వంసం చేసే మైక్రోవేవ్ వెపన్

అందుబాటులోకి తీసుకొచ్చిన చైనా

బీజింగ్(జనంసాక్షి): శత్రువు ఏ రూపంలో వచ్చినా ఎదుర్కొనేలా ఎప్పటికప్పుడు కొత్తకొత్త ఆయుధాలు పుట్టుకొస్తున్నాయి. తాజాగా అదే బాటలో చైనా శక్తిమంతమైన ఆయుధాన్ని అభివృద్ధి చేసింది భూమి నుంచే శాటిలైట్లను ధ్వంసం చేయగల హై-పవర్ మైక్రోవేవ్ వెపన్ సిస్టమ్ తయారుచేసింది. ఈ మేరకు సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్

మిగతా 2లో..

## బీజేపీ, బీఆర్ఎస్‌ల మధ్య
# చీకటి ఒప్పందం

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం**
**అభివృద్ధి చేస్తున్నాం..ఇంకా చేసి చూపిస్తాం**

"తెలంగాణ ఉద్యమనాయకుడని చెప్పుకునే కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారు. కేసీఆర్ మనోడు కాదు. పరాయి వాడు. పక్క రాష్ట్రం గురించే ఆలోచిస్తారు. రోజమ్మ చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ చెప్పారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కట్టేందు కు ప్రణాళికలు పూర్తి చేస్తాం. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లలో కూలేశ్వరం అయ్యింది. కాళేశ్వరం వల్ల కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్లను సస్యశ్యామలం చేస్తాం."

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




- వికారాబాద్, పరిగి, తాండూర్‌లకు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది
- దళితుడిని సీఎం చేస్తానని మోసం చేసిన చరిత్ర దాగదు
- బీజేపీ, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్

వికారాబాద్ బ్యూరో(జనంసాక్షి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సిఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మిరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ..వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామని అన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అంటూ హామీ ఇచ్చారు. వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన- ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు.

మిగతా 2లో..




## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో
# అగ్నిప్రమాదం

**ఘటనలో కాలిబూడిదైన ఆధారాలు**

- మొదటి అంతస్తులో చెలరేగిన అగ్నికీలలు
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు
- మంటల్లో కీలక పత్రాలు, కంప్యూటర్లు ఆగ్నికి ఆహుతి
- సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి
- కుట్రకోణంలో పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు.

మిగతా 2లో..

## ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారు

ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం ప్రమాదంపై అనుమానాలున్నాయి : కేటీఆర్

2లో..

## అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- రేవంత్ ఏనాటికైనా బీజేపీ మనిషే
- ఆయన కప్పుకున్న బీజేపీ ముసుగు తొలగించి చూడండి
- బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

కామారెడ్డి,ఫిబ్రవరి(జనంసాక్షి): కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు పోయారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉందని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో స్వర్ణయుగం నడిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పేదల కోసం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. కానీ అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ పాల్గొన్నారు. ముందుగా కొయ్యగుట్టలో అమర వీరుల స్తూపం వద్ద కేటీఆర్ నివాళులర్పించారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

మిగతా 2లో..





## కేసీఆర్‌ను అరెస్టు చేస్తే మాకేం అభ్యంతరం లేదు

చర్యలు తీసుకుంటామంటే మేమెందుకు అడ్డుకుంటాం:కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు.భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు.

మిగతా 2లో..



## తెలంగాణ పోలీసు శాఖ సమాచార వారధి 'సురక్ష'

**ఆన్‌లైన్ డైలీ వంద రోజుల వేడుకలో డీజీపీ బి .శివధర్ రెడ్డి**

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ పోలీస్ శాఖ అధికారిక గొంతుకగా, సిబ్బందికి సమాచార వారధిగా సేవలందిస్తున్న 'సురక్ష' ఆన్‌లైన్ డైలీ సరికొత్త మైలురాయిని అధిగమించింది. విజయవంతంగా వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం డిజిపి కార్యాలయంలో శతదినోత్సవ వేడుకల జరిగింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, ఈ వంద రోజుల ప్రయాణంలో కృషి చేసిన సురక్ష ఎడిటర్ డాక్టర్ ఎం.రమేష్ మరియు బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా 'సురక్ష' ప్రత్యేక సంచికను డిజిపి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి 'సురక్ష' పత్రిక చీఫ్ ఎడిటర్ గా ఉన్న డిజిపి శ్రీ బి.శివధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ... తాను స్వయంగా ప్రారంభించిన సురక్ష ఆన్‌లైన్ డైలీ, వంద రోజుల వేడుకలోనూ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. గతంలో మాసపత్రికగా ఉన్న సురక్ష వృత్తిపరమైన మెళకువలను అందించేదనీ , ఇప్పుడు డిజిటల్ రూపంలో ప్రతిరోజూ వేల సంఖ్యలో ఉన్న సిబ్బందికి చెరువవుతుం దన్నారు. సురక్ష పత్రిక మాత్రమే కాదు, మన శాఖ సమాచార వారధి అని , సమాచార మార్పిడిలో దీన్ని మరింత పటిష్టం చేయాల్సి ఉందన్నారు. దశాబ్దాల అనుభవం ఉన్న రిటైర్డ్ పోలీస్ అధికారుల ,

మిగతా 2లో..

## మున్సిపాలిటీలన్నీ కాంగ్రెస్‌వే..

- అభివృద్ధి చేస్తున్న ప్రజాప్రభుత్వానికే ప్రజల మద్దతు
- విపక్షాలు అభివృద్ధికి అడ్డం పడుతున్నాయి
- మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం,తుమ్మల ఫైర్

సిద్దిపేట(జనంసాక్షి):పంచాయితీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని, మెజార్టీ సీట్లను కాంగరెస్ గెలుచుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండు సంవత్సరాలుగా అసాధ్యమని భావించిన ఎన్నో సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరించిందని స్పష్టం చేశారు. కేవలం అసూయతోనే ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, ప్రజలు వారిని ఎప్పుడో తిరస్కరించారని ఆయన ఎద్దేవా చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వేదికగా జరిగిన మీడియా సమావేశంలోతుమ్మల నాగేశ్వర్ రావు ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక నిర్ణయాలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా బీసీ కులగణన చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన గర్వంగా ప్రకటించారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకునే నేడు కేంద్ర ప్రభుత్వం కూడా తలవంచి కులగణన చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో దశాబ్దాల నాటి కల సాకారం చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని వివరించారు.

మిగతా 2లో..

## జూన్‌లోగా యుద్ధానికి ముగింపు పలకాలి

**ఉక్రెయిన్,రష్యాలకు డెడ్‌లైన్ విధించిన అమెరికా**





న్యూయార్క్(జనంసాక్షి):ఉక్రెయిన్- రష్యా యుద్ధం ముగింపునకు అమెరికా తనవంతు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. వాషింగ్టన్ మధ్యవర్తిత్వంలో అబుధాబీ వేదికగా ఇరుదేశాల ప్రతినిధులు చర్చలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది జూన్‌లోగా యుద్ధం ముగింపుపై ఓ ఒప్పందానికి రావాలంటూ ఇరు పక్షాలకు అమెరికా డెడ్‌లైన్ విధించిందని తెలిపారు. ఒకవేళ గడువులోగా లక్ష్యం నెరవేరకపోతే.. దాన్ని సాధించేందుకు ట్రంప్ యంత్రాంగం ఇరుపక్షాలపై ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉందని చెప్పారు."ఈ వేసవి ప్రారంభంలోగా యుద్ధాన్ని ముగిం చాలని అమెరికన్లు సూచించారు. జూన్ నాటికి అన్ని వ్యవహారాలను కొలిక్కి తీసుకురావాలని చెప్పారు. యుద్ధానికి తెరదించేందుకు అన్ని విధాలా సహ కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో అన్ని కార్యక్రమాలకు సంబం ధించి ఒక స్పష్టమైన షెడ్యూల్ కావాలన్నారు. దీని ప్రకారం సంబంధిత పక్షాలపై అమెరికా ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం ఉంది" అని జెలెన్‌స్కీ మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మూడో విడత చర్చలు అమెరికాలో

మిగతా 9లో..

## అమెరికాతో ఒప్పందంతో భారత్‌కే ఎక్కువ నష్టం

**మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది**
**ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు**



న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను

మిగతా 2లో..

## అమెరికాతో ట్రేడ్‌డీల్‌తో రైతులకు నష్టం ఉండదు

**చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన ఒప్పందం**
**కేంద్రమంత్రి పీయూష్ గోయల్ వెల్లడి**



న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికాతో ట్రేడ్ డీల్ వల్ల భారత రైతులకు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎటువంటి నష్టం ఉండదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. కొన్ని రంగాల్లో సున్నాశాతం సుంకాలు పోటీతత్వాన్ని పెంచుతాయన్నారు. అమెరికాకు ఎగుమతయ్యే అనేక ఉత్పత్తులపై అసలు సుంకాలే ఉండవన్నారు. అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై ఆయన మీడియాతో మాట్లాడారు."అమెరికాకు ఎగుమతయ్యే అనేక వస్తువులపై సుంకాలు ఉండవు. రత్నాలు, వజ్రాలు, దాదాపు 13 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులు, స్మార్ట్‌ఫోన్‌లు సహా అనేక వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపైనా సుంకాలు లేవు. సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీ, కొబ్బరి, జీడిపప్పు, కూరగాయలు, మామిడి, అరటి, జామ, బొప్పాయి, కివీ వంటి పండ్లు ఈ జాబితాలో ఉన్నాయి. మన దగ్గర్నుంచి ఎగుమతయ్యే వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు

మిగతా 2లో..

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్

- భారత సంతతి కమ్యూనిటీ ఉన్న రెండో దేశం మలేషియా
- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు



కౌలాలంపూర్(జనంసాక్షి): మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారం కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్ళువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో

మిగతా 2లో..

## తెలంగాణ పోలీసు శాఖ సమాచార వారధి 'సురక్ష'

సిబ్బంది సలహాలను ప్రచురించడం ద్వారా, విధుల్లోకి కొత్తగా వస్తున్న యువ పోలీసులకు ఇది ఒక దిక్సూచిలా ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సురక్ష ఆన్లైన్ డైలీ ప్రారంభించిన అనంతరం ఈ 100 రోజుల ప్రయాణంలో ఏ రకమైన అనుభవాలు ఎదురయ్యాయని డిజిపి అడిగి తెలుసుకున్నారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ , సురక్ష ఎడిటర్ డాక్టర్ ఎం.రమేష్ మాట్లాడుతూ పత్రిక భవిష్యత్తు ప్రణాళికలను వెల్లడించారు. శాఖలో అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బంది సేవలను గుర్తించడం, వారి మధ్య సమన్వయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ డైలీని తెచ్చామని , గత కొన్ని సంవత్సరాల నాటి సంకల్పం నేడు వంద రోజుల ప్రయాణానికి దోహద పడిందన్నారు. .త్వరలోనే 'సురక్ష'ను సాధారణ దినపత్రికల తరహాలో అన్ని హంగులతో పూర్తిస్థాయి పత్రికగా తీర్చిదిద్దాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. డిజిపి సూచనల మేరకు సమాచార వారధిగా ఉన్న సురక్ష పత్రికలో మెరుగైన మార్పులు తీసుకువస్తామన్నారు.వంద రోజుల వేడుకలో భాగంగా 'సురక్ష'ను ప్రతి రోజు పాఠకుల ముందుకు తీసుకురావడంలో కృషి చేసిన నాంపల్లి శ్రీనివాస్‌ను డిజిపి సన్మానించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ యూనిట్లలో పనిచేస్తున్న పిఆర్ఓ లకు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు పోలీస్ పి ఆర్ ఓ లు ఆన్‌లైన్ డైలీ రాకతో క్షేత్రస్థాయిలో తమకు కలిగిన అనుభవాలను పంచుకున్నారు.

## కేసీఆర్‌ను అరెస్టు చేస్తే మాకేం అభ్యంతరం లేదు

ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## అమెరికాతో ఒప్పందంతో భారత్‌కే ఎక్కువ నష్టం

ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

## అమెరికాతో ట్రేడ్‌డీల్‌తో రైతులకు నష్టం ఉండదు

50శాతం నుంచి సున్నాకు తగ్గుతాయి.సేంద్రీయ ఎరువులు, అలంకరణ సామగ్రి, యంత్రాల ఎగుమతులకు గొప్ప అవకాశం. మేక్ ఇన్ ఇండియా బలోపేతానికే కొన్నింటిపై సుంకాలను సున్నా శాతానికి తీసుకొచ్చాం. అమెరికాతో ఒప్పందం ద్వారా భారత్‌కు గణనీయమైన లాభాలు ఉన్నాయి. వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులకు ఈ ఒప్పందంలో పూర్తి రక్షణ కల్పించాం" అని తెలిపారు.

## శాటిలైట్లను ధ్వంసం చేసే 'మైక్రోవేవ్ వెపన్'

పేర్కొంది. క్షిపణులు, తుపాకులను మించిన అధునాతన ఆయుధాలపై దృష్టి సారించిన పలు దేశాల సైన్యాలు తక్కువ ఖర్చుతో కూడిన శక్తిమంతమైన ఆయుధాల వైపు దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో హై-పవర్ మైక్రోవేవ్ వెపన్స్ సిద్ధం అవుతున్నాయి ఈ కాన్సెప్ట్‌తో చైనాలోని నార్త్‌వెస్ట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూక్లియర్ టెక్నాలజీలోని వాంగ్ గ్యాంగ్ బృందం ఈ వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఈ డివైజ్ నుంచి సుదీర్ఘంగా మైక్రోవేవ్ పల్స్ జనరేట్ అవుతుంటాయి. నాలుగు మీటర్ల పొడవు, ఐదు టన్నుల వరకు బరువు ఉండే ఈ పరికరం.. ఒక నిమిషం పాటు 20 గిగావాట్ల శక్తిని ఎలాంటి ఆటంకం లేకుండా అందించగలదు. ప్రస్తుతం ఉన్న ఈ తరహా వ్యవస్థలు భారీ పరిమాణంతో.. కొన్ని సెకన్ల వరకు మాత్రమే శక్తిని ఉత్పత్తిచేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ శాటిలైట్లపై చైనాలో ఎప్పటినుంచో ఆందోళనవ్యక్తం అవుతోంది. అవి దేశభద్రతకు ముప్పుగా మారాయని ఆ దేశ నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాంతో స్టార్‌లింక్ కిల్లర్‌ను తయారు చేసుకోవాలనే వాదన ఎప్పటినుంచో ఉంది.

# బీజేపీ,బీఆర్ఎస్‌ల మధ్య చీకటి ఒప్పందం

తాండూరు, పరిగి , వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం , దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత – చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కూడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. రెండేళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చాం. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.






## మున్సిపాలిటీలన్నీ కాంగ్రెస్‌వే..

దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 13,000 కోట్లు వెచ్చించి పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని ఆయన వెల్లడించారు. గత పదేళ్ల పాలనలో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిన వారే నేడు నీతులు మాట్లాడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతాంగం, పేదలు, నిరుద్యోగులు సంతోషంగా ఉంటే ఓర్వలేక ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తున్నాయి. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ , పంచాయతీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పని అయిపోయిందని ప్రచారం చేశారు, కానీ ప్రజలు తమ ఓటుతో మమ్మల్ని ఆశీర్వదించి వారికి బుద్ధి చెప్పారు' అని తుమ్మల గుర్తు చేశారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే స్థాయిలో ప్రతిపక్షాల విమర్శలకు ప్రజలు సమాధానం చెబుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం ఆశించిన స్థాయిలో సహకరించకపోయినప్పటికీ, అవసరమైతే తల తాకట్టు పెట్టయినా సరే అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని మంత్రి తుమ్మల తేల్చి చెప్పారు. తాము చేసే పనులే తమకు రక్షణ అని, కాంగ్రెస్ పార్టీ ఎవరి విమర్శలకూ బెదరదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 100 శాతం కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతోందని జోస్యం చెప్పారు.

## మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్

భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఈ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచం లోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

## ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారు

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

## వామ్మో పులి..

కనిపించింది. ఇది రెండు దూడలను చంపినట్లు స్థానికులు తెలిపారు. పులి సంచారంపై అటవీశాఖ సిబ్బందికి రైతులు సమాచారం ఇచ్చారు. పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషిస్తున్నారు. పెద్దపులి సిద్దిపేట జిల్లాలోకి వెళ్లినట్లు అనుమానిస్తున్నారు. నిన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇది సంచరించినట్లు చెబుతున్నారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

పోలీసులు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌ను క్రమ బద్ధీకరిస్తూ, ఎవరినీ ల్యాబ్ లోపలికి వెళ్లకుం డా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. కాగా ఉదయం 10:00 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కం ప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యా యి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసు లకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అ గ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యు మెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

### ఫోరెన్సిక్ కార్యాలయ దగ్ధంతో రుజువలన్నీ దగ్ధం

హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ కార్యాలయంలో చోటుచేసుకున్న అగ్నిప్రమాదం భారీ నష్టాన్ని మిగిల్చింది. నేర పరిశోధనలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలను భద్రపరిచే చోట మంటలు చెలరేగడంతో, పలు కేసుల్లో సేకరించిన భౌతిక ఆధారాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంపై డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీదాస్ క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం మీడియాతో మాట్లాడుతూ విస్తుపోయే వివరాలను వెల్లడించారు. మంటలు వ్యాపించిన తీరు, జరిగిన ఆస్తి నష్టం, కేసులపై పడే ప్రభావం గురించి ఆయన వివరించారు. ఈ అగ్నిప్రమాద తీవ్రత ఎంతలా ఉందంటే, సాక్ష్యాధారాలను భద్రపరిచిన గది మొత్తం పూర్తిగా కాలిపోయిందని శ్రీదాస్ తెలిపారు. విచారణలో ఉన్న పలు కేసులకు సంబంధించి సీజ్ చేసిన ప్రాపర్టీ మొత్తం ఈ ప్రమాదంలో ధ్వంసమైందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డిజిటల్ సాక్ష్యాల నిధిగా భావించే సుమారు 40 నుండి 50 కంప్యూటర్లు మంటల్లో కాలిబూడిదయ్యాయి. గదిలో అత్యంత భద్రంగా స్టోర్ చేసి ఉంచిన హార్డ్ డిస్కులు కూడా మంటల ధాటికి పూర్తిగా కాలిపోయాయని, దీనివల్ల కీలకమైన డిజిటల్ డేటా శాశ్వతంగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఎలక్ట్రానిక్ వస్తువులే కాకుండా, ఆ గదిలో ఉన్న వివిధ రకాల ఎ÷-లాస్టిక్ వస్తువులు కూడా మంటలకు తోడవడంతో నష్టం తీవ్రత ఊహించని స్థాయిలో జరిగింది. ఈ దుర్ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూటే ప్రధాన కారణమని ప్రాథమికంగా నిర్ధారించారు. తొలుత మంటలు వ్యాపించిన సమయంలో అక్కడే ఉన్న ఎఫ్ఎస్ఎల్ సిబ్బంది తమ వద్ద ఉన్న పరికరాలతో వాటిని ఆర్పేం దుకు శతవిధాలా ప్రయత్నించారు. అయితే, లోపల ఉన్న ఎలక్ట్రానిక్ విడిభాగాలు ,ప్లాస్టిక్ సామగ్రి కారణంగా మంటలు ఒక్కసారిగా చెలరేగి, గది మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. దీంతో మంటలను అదుపు చేయడం సిబ్బందికి సాధ్యం కాలేదని, చూస్తుం డగానే సాక్ష్యాధారాలన్నీ అగ్నికి ఆహుతయ్యాయని ఆయన వివరించారు. దట్టమైన పొగ కారణంగా లోపలికి వెళ్లడం కూడా అగ్నిమాపక సిబ్బందికి సవాలుగా మారింది.

## అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ పాల్గొన్నారు. కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ మాట్లాడుతూ .. పోచారం శ్రీనివాస్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని నమ్మి గెలిపిస్తే ఏం చేశాడని ప్రశ్నించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆయన తనయులు దోచుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి గతంలో అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుచేశారు. ఒక ఆంబోతు, రెండు దున్నపోతు లంటూ విమర్శించలేదా అని ప్రశ్నించారు. అయినప్పటికీ వెళ్లి రేవంత్ రెడ్డి పక్కకు చేరాడని విమర్శించారు. ఈ సందర్భంగా గతంలో పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి తిట్టిన తిట్లను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బండ కట్టుకొని బాయిలో దుంకాలె అని మండిపడ్డారు. కాంగ్రెస్‌లోకి ఎందుకు వెళ్లారో పోచారం శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని ఓటేసి గెలిపించిన పోచారం శ్రీనివాస్ రెడ్డిని గల్లా పట్టి అడగాలని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి బాన్సువాడ సిగ్గు తీసిండని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. తామే బాన్సువాడను మున్సిపాలిటీ చేశామని గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బాన్సువాడ నియోజకవర్గంలో 10వేల కోట్లతో అభివృద్ధి జరిగిందని వివరించారు. భవనాలు, ఆస్పత్రి, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని తెలిపారు.42వేల మందికి ఆసరా పెన్షన్లు, 70 వేల మందికి రైతుబంధు, 14వేల మందికి రైతుబీమా ఇచ్చామని పేర్కొన్నారు. 15 వేల మందికి కల్యాణ లక్ష్మీ, 30 వేల మందికి కేసీఆర్ కిట్లు అందించామని చెప్పారు. ఆ నిధులు అన్నీ కేసీఆర్ ఇచ్చిందని.. పోచారం పీకిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లోకి వెళ్లాక ఒక్క రూపాయి కూడా పోచారం తీసుకురాలేదని విమర్శించారు. కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని సూచించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డికి కేసీఆర్ ఏం అన్యాయం చేశాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేసే ఎంగిలి మెతుకులకు పోచారం ఎగిరెగిరి పడ్డాడని విమర్శించారు. బాన్సువాడ ప్రజలు గులాబీ జెండా ఎగురాలని అనుకుంటున్నారని అన్నారు. పోచారం లాంటి దొంగలకు సద్దులు కట్టింది చాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కాంగ్రెసోళ్లు బంగారం ఇచ్చేవాళ్లు కాదు.. మెడలో పుస్తెలతాడు ఎత్తుకెళ్లే బ్యాచ్ అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు దండుపాళ్యం బ్యాచ్.. స్టువర్టుపురం దొంగలని ఎద్దేవా చేశారు. కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆయన భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చిందని.. వాటిలో ఒక్క హామీనైనా నెరవేర్చిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తులం బంగారం లేదు.. స్కూటీలు లేవు.. ఆరు గ్యారెంటీలు లేవని విమర్శించారు. రైతుబంధు లేదు.. రైతు భరోసా లేదని అన్నారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్ చెప్పిన నాలుగు వేల పెన్షన్ ఎవరికైనా వస్తుందా అని ప్రశ్నించారు. ఫ్రీ బస్సు పేరుతో రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మనిషి కాదు అని అన్నారు. మోదీ, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలని ఆరోపించారు. రేవంత్, ప్రధాని మోదీ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌నే గెలిపించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ఏనాటికైనా బీజేపీ మనిషే, ఆయన కప్పుకున్న ముసుగు తొలగించి చూడాలని కోరారు.

## కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పాతాళానికి పడిపోయాయి
### హరీశ్‌రావు

**గజ్వేల్ (జనంసాక్షి):** కేసీఆర్ పాలన వల్లే తెలంగాణ రాష్ట్రంలో భూముల ధరలు పెరిగాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక భూముల ధరల పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. గజ్వేల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో హరీశ్ రావు పాల్గొన్నారు. "ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచి కేసీఆర్ తీసుకువచ్చిన ఎన్నో మంచిపథకాలను బంద్ చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు యూరియా దొరకని పరిస్థితి. కాళేశ్వరం ప్రాజెక్టుతోనే మెదక్ జిల్లాకు నీరు అందుతోంది" అని అన్నారు.హరీశ్‌రావు ప్రచారానికి రాక ముందే గజ్వేల్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గీయుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఇరు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. పోలీసులు ఇరువర్గాల కార్యక ర్తలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.

## హైడ్రాకు ఫిర్యాదుల వెల్లువ

హైదరాబాద్(జనంసాక్షి): ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కోరారు. హైడ్రా కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి గంట వ్యవధిలో 36 మంది ఫోన్ చేసి భూ ఆక్రమణలు, నీటి వనరులు కలుషితమవుతున్న తీరును వివరించారు. భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు.తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమించి నడక దారి లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రగతినగర్ వద్ద ఓ పార్కులో ఆలయం నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు చేరకుండా చేపట్టిన డైవర్షన్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని, మాదాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్.. వారం వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

# ఉద్యోగులకు ఆర్టీసీ అండ

- టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి
- ఉచిత ప్రమాద బీమా ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.కోటి ఆర్థిక సహాయం
- సంస్థ సిబ్బందికి అక్కరకొస్తున్న యూబీఐ సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ అండగా ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై. నాగిరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదంలో విషాదం అలుముకున్న కుటుంబానికి టీజీఎస్ఆర్టీసీ అండగా నిలిచింది. వివిధ సమయాలలో విధి వంచించి అకాల మృత్యువు వెంటాడిన ఇద్దరు డ్రైవర్స్ కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందించి భరోసా కల్పించింది. కుషాయిగూడ, ఉప్పల్ డిపోలకు చెందిన డ్రైవర్స్ వెంకటేశ్, డి.ఆర్.గౌడ్లు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో బాధిత డ్రైవర్ల కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ బాధిత కుటుంబాలకు అక్కరకొచ్చింది. ఆర్థిక ప్రయోజనంతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కలిగి ఉండటంతో ఉచిత ప్రమాద బీమా పథకం వర్తించింది. సంస్థలోని ఉద్యోగులందరూ వారు నివసిస్తున్న ప్రాంతాల్లోని యూబీఐ బ్రాంచీల్లో సంస్థ సూచించిన ఖాతాను తెరిచి రూపే కార్డులను తీసుకున్నారు. ఈ ఖాతా ద్వారా ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉండటంతో ఉద్యోగులకు ఎంతో ఆర్థిక ప్రయోజనం చేకూరుతోంది. ప్రమాదాలు జరిగిన సమయంలో సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్ కింద యూబీఐ రూ. కోటి అందజేస్తోంది. ఈ మేరకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు బాధిత కుటుంబాలు ఒక్కొక్కరికి రూ. కోటి విలువైన చెక్కులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈడీ అమ్రేష్ ప్రసాద్, వారి సిబ్బంది తో కలిసి సంస్థ వీసీ అండ్ ఎండీ వై.నాగిరెడ్డి శనివారం బస్భవన్లో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేర్వేరు సమయాల్లో జరిగిన ఈ రోడ్డు ప్రమాద ఘటనలో కుషాయిగూడ డిపో, ఉప్పల్ డిపోకు చెందిన ఇద్దరు డ్రైవర్లు మరణించడం విచారకరమన్నారు. తమ తప్పు ఏమీ లేకపోయినా రోడ్డు ప్రమాదంలో డ్రైవర్స్ అకాల మరణం చెందటం దురదృష్టకరమన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంస్థ అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు గుర్తు చేశారు. పోషణలో పెద్ద దిక్కు కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలుస్తుందని, ఆత్మ స్థైర్యం, ధైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఎంతో ఉపకరిస్తుందన్నారు. కొన్ని పథకాలు ఆపద సమయంలో అక్కరకు వస్తాయని, ఇందుకు ఇదే ఉదాహరణ అని, వాటిని వినియోగించుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ అవకాశాన్ని కల్పించిన యూబీఐకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శ్రీ మునిశేఖర్, శ్రీ వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ శ్రీమతి పుష్పకుమారి, సీపీఎం ఉషాదేవి, యూబీఐ అధికారులు చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్ర బాబు, డిప్యూటీ జనరల్ మేనేజర్ బి. భాస్కర్, ఆర్.సత్యనారాయణ, ఇతర అధికారులు గోపాలకృష్ణ, రజనీష్ కుమార్ పాండే తదితరులు పాల్గొన్నారు.

**బాధితుల వివరాలు:**

డ్రైవర్ ఎ. వెంకటేష్ తన ఇంటి నుండి విధుల కోసం కుషాయిగూడ డిపోకు ఉదయం ద్విచక్ర వాహనంపై వస్తుండగా కీసర సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఉప్పల్ డిపోకు చెందిన మరో డ్రైవర్ డి.ఆర్. గౌడ్ తన ముగ్గురు కుటుంబ స్నేహితులతో కలిసి హైదరాబాద్ నుండి గానుగాపూర్ (కర్ణాటక) కు దైవ దర్శనం కోసం మారుతి కారులో వెళ్తుండగా తెల్లవారుజామున బొలెరో వ్యాన్ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డి.ఆర్. గౌడ్ మరియు ఇతర ముగ్గురు కుటుంబ స్నేహితులు అక్కడికక్కడే మరణించారు.

## మున్సిపల్‌లో కాంగ్రెస్ స్వీప్ పక్కా

**ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్**



సంగారెడ్డి టౌన్ ఫిబ్రవరి 07 (జనం సాక్షి) : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా అని ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచార సరళి, అమలవుతున్న ఎన్నికల వ్యూహాలు, పార్టీ బలాబలాలపై డిసీసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డి తో సమావేశమైన ఏఐసిసి సెక్రటరీ సచిన్ సావంత్ శనివారం నిర్మలా జగ్గారెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల ప్రచారం కోసం తెలంగాణ వ్యాప్తంగా పర్యటించానని, మొత్తం తెలంగాణ లో కాంగ్రెస్ హవా నడుస్తోందని, అన్ని మున్సిపాలిటీ లు, కార్పొరేషన్ లను కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో అంతులేని అవినీతి తో తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలుజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 2 లక్షల రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, ఉచిత బస్సు, రేషన్ కార్డులు జారీ , ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదలకు లబ్ధి జరుగుతోందన్నారు. పీశ్వా లు చరిత్ర లో శివాజీ పేరు ఉందొద్దని ఆయన సాహిత్యాన్ని ధ్వంసం చేస్తే జ్యోతిరావుపూలేనే ఛత్రపతి శివాజీ మహారాజ్ సమాధిని కనిపెట్టి శివాజీ చరిత్రను విశ్వవ్యాప్తం చేశారని, శివాజీ పేరు చెప్పుకుని రాజకీయాలు చేస్తున్న బీజేపీ శివాజీ చరిత్ర ను వెలికి తీసిన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్నారని, దేశవ్యాప్తంగా బీజేపీ ఇలా కులాల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందుతోందని, రాముడు పేరు చెప్పుకొని రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు రాముడి స్ఫూర్తిని మాత్రం వదిలేస్తున్నారని, బీఆర్ఎస్ నుండి బిఆర్ ఎస్గా పార్టీ పేరు మార్చుకున్నా ఆ పార్టీకి కలిసిరావడం లేదు. దేశ వ్యాప్తంగా ఎక్కడా అంబాసిడర్ ను వాడటం లేదన్నారు. ఇక్కడ తెలంగాణలో సైతం ప్రజలు అంబాసిడర్ గుర్తును పక్కన పెట్టేశారని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ స్వీప్ చేయడం పక్కా అని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పగడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె ఎన్నికల నిర్వహణపై పలు కీలక సూచనలు చేశారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి సమగ్ర శిక్షణ ఇవ్వాలని, రాండమైజేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ బాక్సుల రవాణా, బ్యాలెట్ పేపర్ల ముద్రణలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. పోలింగ్, కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, వెబ్‌కాస్టింగ్‌తో పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కల్పించాలని, అభ్యర్థులు, సిబ్బందికి హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఈ నెల 8, 9 తేదీల్లో ఓటు వేసే ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## కెకె కుమారుడికి బెదిరింపులు

- పోలీసులకు ఫిర్యాదు చేసిన వెంకట్



హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు కుమారుడు వెంకట్‌పై కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడ్డారు. బంజారాహిల్స్ ప్రాంతంలోని ఓ ఇంటి క్రమబద్ధీకరణ వ్యవహారంలో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ వేస్తామంటూ.. రూ.3 కోట్లు డిమాండ్ చేస్తూ కొందరు వ్యక్తులు బ్లాక్ మెయిల్ చేసినట్లు వెంకట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బంజారాహిల్స్‌లోని ఓ ఇంటి క్రమబద్ధీకరణ అంశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు కోర్టులో పిల్ వేస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రూ.3 కోట్లు చెల్లిస్తే పిల్‌ను వెనక్కి తీసుకుంటామని ప్రతిపాదన చేసినట్లు వెంకట్ తెలిపారన్నారు. ఈ డిమాండ్‌కు అంగీకరించకపోవడంతో.. మరిన్ని కేసులు వేస్తామని బెదిరిస్తూ తనపై ఒత్తిడి తెచ్చినట్లు ఫిర్యాదులో తెలిపారు. వెంకట్ ఫిర్యాదు మేరకు పోలీసులు సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గడీల రఘువీరారెడ్డి, అన్వేశ్ రెడ్డి అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.కాంగ్రెస్ సీనియర్ నేత కె. కేశవరావు కుమారుడు వెంకటేశ్వర రావు పోలీసులను ఆశ్రయించారు. సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన గడీల రఘువీర్‌రెడ్డితో పాటు అన్వేష్ రెడ్డిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమ నివాస స్థలాల విషయంలో వీరిద్దరూ బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. బెదిరించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని.. డబ్బులిస్తే భూములపై కేసు ఉపసంహరించుకుమామని ఫోన్ చేశారని తెలిపారు. వెంకటేశ్వరరావు ఫిర్యాదుతో రఘువీర్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డిలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## భద్రాద్రికి ఏం చేశారని ఓట్లు వేయాలి

- కాంగ్రెస్‌ను ప్రశ్నించిన ఎంపి వద్దిరాజు



భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకి ఏం చేశారని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సూటిగా ప్రశ్నించారు. కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 53,54,29,30 వార్డుల్లో ప్రచారం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ తప్పుడు హామీలతో అధికారులకు వచ్చిందని, రెండేళ్లయినా ఒక్క హామీ కూడా అమలు చేయలేదని విమర్శించారు. కేవలం కేసీఆర్ కుటుంబాన్ని తిట్టుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికల్లో ఓటు ద్వారా కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి బూతు పిత అన్నారు. నో రిప్పితే అబద్దాలు అడ్డగోలు ప్రేలాపణలు తప్ప అభివృద్ధి కోసం మాట్లాడే శక్తి లేదన్నారు. కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, రావులపల్లి రాంప్రసాద్, అభ్యర్థులు మహేష్, పద్మ.. సాగర్, రాజేష్, కాపు కృష్ణ, బొమ్మిడి రామకాంత్, మామిడి శ్రీను, కరాటే శ్రీను, తదితరులు పాల్గొన్నారు


## ఫిబ్రవరి 9, 10 తేదీల్లో రాష్ట్ర వ్యాప్త నిరసనలు

- అమెరికాతో భారతదేశం కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి నిరసన
- సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల పిలుపు




హైదరాబాద్ (జనంసాక్షి) : బిజెపి ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 9,10 తేదీల్లో జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు, కొవ్వొత్తుల ప్రదర్శనలు నిర్వహించాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు చుక్కా రాములు, పాలడుగు భాస్కర్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు పిలుపునిచ్చారు. జమిస్తాన్పూర్ లోని సిఐటియు రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఫిబ్రవరి 9, 10 తేదీల్లో జరిగే నిరసనలలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులతో పాటు విద్యార్థులు, యువజనలు, మహిళలు, మేధావులు, సామాజిక తరగతులు భాగస్వాములు కావాలని కోరారు. మన దేశ స్వాతంత్ర్యాన్ని, సార్వభౌమత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అందులో భాగంగానే 500 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుందని ప్రకటించారని అన్నారు. రష్యా నుండి చమురు కొనుగోలు ఆపి అమెరికా చెప్పిన విధంగా కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తే కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం అన్యాయమని అన్నారు. ఒకవైపు ఆత్మనిర్భర భారత్ గురించి చెబుతూనే మరోవైపు భారత దేశంలోకి వచ్చే వస్తువులపై సంకాలను పూర్తిగా తొలగించడం ఈ దేశ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజల జీవితాలను విదేశీ కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడమేనన్నారు. విద్యుత్ చట్టం 2025 ద్వారా స్మార్ట్ మీటర్లు అమల్లోకి వస్తా యి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఉండదు. మోటార్లతో సాగించే వ్యవసాయం భారమవుతుంది. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దుచేసి, పేదలకు ఉపాధి లేకుండా చేసే 2025 విబి- జీ రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చింది. కేంద్రం 90 శాతం నిధులను 60 శాతానికి తగ్గించింది. మోసపూరితంగా 125 రోజుల పని దినాల గురించి ప్రచారం చేస్తున్నది. నిధులు తగ్గిపోతే పని దినాలు తగ్గిపోతాయి. ఈ విధానాలకు నిరసనగా గ్రామ గ్రామాన నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేయాలని, లేబర్ కోడ్లు రద్దు చేయా లని కోరుతూ కార్మిక వర్గం నిర్వహించే దేశ వ్యాప్త సమ్మెను గ్రామ, గ్రామాన నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిం చాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య, వియస్.రాబుూ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి



సిద్దిపేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) : సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలం కూటిగల్, భైరన్‌పల్లి శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మద్దూర్ మండలం లద్నూర్, అమ్మాపూర్ గ్రామాల్లో పులి.. లేగ దూడలపై దాడిచేసి చంపడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.. పులి పాదముద్రలను పరిశీలించారు. పులి పాదముద్రల ఆధారంగా యాదాద్రి జిల్లా నుంచి సిద్దిపేటలోకి ప్రవేశించినట్లు అటవీ అధికారులు గుర్తించారు. దూల్మిట్ట, మద్దూర్ మండలాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళ బయటకు రావొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

## మాజీ కౌన్సిలర్ కిడ్నాప్ యత్నం..

**అదుపులో ఆటోడ్రైవర్**

గద్వాల (జనంసాక్షి) : గద్వాల పట్టణంలోని రాజావీధిలో షాపింగ్‌కు వెళ్లి వస్తున్న మాజీ మహిళా కౌన్సిలర్ మహేశ్వరి సుధాకర్‌ను కిడ్నాప్ చేసేందుకు ఆటో డ్రైవర్ యత్నించిన ఘటన గద్వాలలో కలకలం రేపుతోంది. రాజావీధిలో మాజీ కౌన్సిలర్ మహేశ్వరి, దీపిక, నీలావతి షాపింగ్‌కు వెళ్లి నల్లకుంటలోని ఇంటికి వెళ్దామని.. మాజీ కౌన్సిలర్ ఆటో మాట్లాడగా.. ఆటో డ్రైవర్ ఆటోను నల్లకుంటకు తీసుకెళ్లకుండా బీసీ కాలనీ వైపు తీసుకెళ్లేందుకు ప్రయత్నించాడని తెలుస్తోంది. ఆటోను గమనించిన మాహిళా కౌన్సిలర్ కేకలు పెట్టి అరిచినా అవేవి పట్టించుకోకుండా ఆటోను స్పీడ్ గా తీసుకెళ్లడంతో ఆటోలోని ముగ్గురు బంధువులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. హుటాహుటిన బంధువులు అక్కడికి చేరుకొని ఆటోను, ఆటో డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ కిడ్నాప్ వ్యవహారంలో ఎవరు వున్నా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. సంఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్టు మాజీ కౌన్సిలర్ భర్త బొట్టు సుధాకర్ తెలిపాడు.

## అలరించిన చిత్రకళాప్రదర్శన





హైదరాబాద్ (జనంసాక్షి) : మాసబ్ ట్యాంక్ జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలో క్రియేటీవ్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు అంజి ఆకొండి ఆధ్వర్యంలో మాస్టర్ స్ట్రోక్-5 పేరిట శుక్రవారం ఏర్పాటు చేసిన చిత్ర కళా ప్రదర్శన ఆకట్టుకుంటోంది. అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలు, తోలుబొమ్మలాట, కులవృత్తులు, ఆధ్యాత్మిక చిత్రాలు ఔత్సాహిక సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్య అతిథిగా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీ.గంగాధర్, ఫైన్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంఎల్, ఆనంద్రావు, ప్రొఫెసర్ ఆనంద్, కళాకారులు వై. శేష బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు. దైనందిన ఒత్తిళ్లను తగ్గించేవి కళారూపాలే.. సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపమైన కళలను సజీవంగా ఉంచడంలో కళాకారులు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ఆర్టిస్ట్ గాయత్రి వేసిన తోలుబొమ్మలాట చిత్రం పలువురిని ఆకట్టుకుంది..

## మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి..

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7(జనం సాక్షి): మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపాలిటీలకు సంబంధించిన ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ పేపర్లు, సీల్స్, స్టేషనరీ, పోలింగ్‌కు అవసరమైన ఇతర సామగ్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో ఎక్కడా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి దశలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఎన్నికల నిబంధనలు ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎన్నికల సామగ్రి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్ట్రాంగ్ రూములు, పోలింగ్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎన్నికల శిక్షణలో ఇచ్చిన సూచనలను పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్లు సుధీర్ కుమార్, భాస్కర్, ఆర్డీఓ కార్యాలయ డిఎఓ ఫణి కుమార్, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అస్సాం ముఖ్యమంత్రి విష విద్వేష ప్రేలాపనలు

*వీధుల్లో అదే పనిగా మొరుగుతుంటే, కనబడిన మనుషులనల్లా కరవడానికి ప్రయత్నిస్తుంటే నాలుగు కాళ్ల పిచ్చి కుక్కలను కట్టేయాలని, మునిసిపాలిటీ కుక్కల బండి ఎక్కించి పంపేయాలని, బెడద వదిలించుకోవాలని ఎవరైనా అనుకుంటారు. ఆ మొరుగుడు ఆపకపోతే, బహిరంగంగా వీధుల్లోకి రాకుండా కట్టేయకపోతే మనుషుల భద్రతకు ప్రమాదం అని సమాజం గుర్తిస్తుంది. కాని సంఘ్ పరివార్ పాలనలోని నవ భారతంలో మొరిగే, కరిచే, పిచ్చెత్తి అరిచే రెండు కాళ్ల పిచ్చి కుక్కలకు అంతకంతకూ ఎక్కువ అధికారాలు వస్తాయి. వాటికి అధికార పీఠాలు ఎక్కి మరింత మొరిగే, మరింత కరిచే అవకాశం వస్తుంది. పైగా ఆ పిచ్చికుక్కలు ఒక మతాన్ని రక్షించడానికే అలా మొరుగుతున్నాయనీ, కరుస్తున్నాయనీ ఆ మతంలోని అమాయకులను నమ్మించి మోసగించడానికి కూడా అవకాశం ఉంది. ఇటువంటి నరరూప పిచ్చి కుక్కల రంగు బైట పెట్టడం ఇవాళ ఒక సామాజిక అవసరం.*

జనమే సాక్షి

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ చాలా ఏళ్లుగా తన నోటి దురుసుతనంతో, విష విద్వేష ఉపన్యాసాలతో, హిందుత్వ ఉన్మాద చర్యలతో వార్తల్లో వ్యక్తిగా అలా మొరుగుతూనే ఉన్నాడు. ఇటీవల ఆయన బహిరంగంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు సమాజంలోని రెండు వర్గాల మధ్య శత్రుత్వం పెంచడానికీ, ఒక వర్గం మీద విద్వేషం రెచ్చగొట్టడానికీ ఉద్దేశించి, ఒకవైపు రాజ్యాంగానికీ, మరొకవైపు కనీస మానవ సంస్కారానికీ కూడా తీవ్రమైన ప్రమాదం కలిగించేవి.

యాభై ఏడేళ్ల హిమంత బిశ్వ శర్మ ముప్పై అయిదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నాడు. ఇరవై అయిదేళ్లుగా శాసనసభ్యుడిగా ఉన్నాడు. మూడు సార్లు కాంగ్రెస్ టికెట్ మీద, రెండు సార్లు బిజెపి టికెట్ మీద శాసన సభ్యుడిగా గెలిచిన శర్మ అటు కాంగ్రెస్ పాలనలోనూ, ఇటు బిజెపి పాలనలోనూ మంత్రిగా పని చేసి, 2021లో ముఖ్యమంత్రిగా మారాడు. 2015లో కాంగ్రెస్ కు రాజీనామా చేసి అమిత్ షా సమక్షంలో బిజెపిలో చేరిన శర్మ ఈ పదకొండేళ్లుగా అమిత్ షాకు నమ్మిన బంటుగా ఉన్నాడు. ఆయన భార్యకు ఉన్న న్యూస్ లైవ్ అనే టీవీ చానెల్ ద్వారా అబద్ధాలు, విషమూ, విద్వేషమూ ప్రచారం చేయడమే తన పనిగా పెట్టుకున్నాడు.

శర్మది ఎంత కంపు నోరంటే, పౌరసత్వ సవరణ చట్టానికి నిరసన ఉద్యమం సాగుతున్నప్పుడు, ప్రతి ఒక్కరికీ గుర్తింపు పత్రాలు అడగడం మీద రాహుల్ గాంధీ ప్రశ్నలు వేస్తే, 2022 ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ లో జరిగిన ఒక బహిరంగ సభలో శర్మ రాహుల్ గాంధీకి ఎదురు ప్రశ్న వేశాడు. "నువ్వు రాజీవ్ గాంధీకే పుట్టావా లేదా అని రుజువు చూపమని మేం ఎప్పుడైనా అడిగామా" అనే అనాగరికమైన ప్రశ్న వేసి వార్తలకెక్కాడు. ఈ వ్యాఖ్య మీద అప్పుడే దేశవ్యాప్తంగా ఎన్నోచోట్ల కేసులు నమోదైనా, శర్మ నోరు అదుపులోకి రాలేదు. హైదరాబాద్ జూబిలీ హిల్స్ పోలీస్ స్టేషన్ లో కూడా అప్పటి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిర్యాదు దాఖలు చేయగా ఇండియన్ పీనల్ కోడ్ కింద శర్మ మీద కేసు కూడా నమోదయింది. ఉత్తరాఖండ్ లో కూడా కేసు నమోదై ఉత్తరాఖండ్ హైకోర్టు సమన్లు కూడా జారీ చేసింది. అయినా ఈ వ్యాఖ్యల మీద కేంద్ర ఎన్నికల కమిషన్ స్పందించలేదు, ఎటువంటి చర్యా తీసుకోలేదు. 2023లో ప్రధాని మోడీ అమెరికా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు బారక్ ఒబామా భారతదేశంలో ముస్లింలు ఎదుర్కొంటున్న వేధింపుల గురించి వ్యాఖ్యానించగా, హిమంత్ బిశ్వ శర్మ "భారత దేశంలో కూడా చాలా మంది హుస్సేన్ ఒబామాలు ఉన్నారు. వాళ్ల పని కూడా పడతాం" అని బారక్ హుస్సేన్ ఒబామా పేరును ఎద్దేవా చేశాడు. ఆ వ్యాఖ్య మీద దేశంలోనూ, విదేశాలలోనూ ఎన్నో విమర్శలు వచ్చాయి.

మధ్యప్రదేశ్ లో 2023 సెప్టెంబర్‌లో ఒక సభలో మాట్లాడుతూ "హిందువునని రుజువు చేసుకోదలచుకుంటే 10, జనపథ్ (సోనియా గాంధీ ఇల్లు) తగులబెట్టు" అని కమల్ నాథ్ ను రెచ్చగొట్టాడు. 2025 జూన్ లో భారత రాజ్యాంగం నుంచి సోషలిజం, సెక్యులరిజం పదాలు తొలగించాలని అన్నాడు.

ఇటువంటి నోటి దురుసుతనానికి, విష ప్రసారానికి, విద్వేషా ప్రచారానికి ఆయన మీద దేశంలో ఎన్నో చోట్ల ఎన్నో కేసులు నమోదయ్యాయి. అయినా సంఘ పరివార్ మద్దతుతో ఎటువంటి పశ్చాత్తాపమూ, వెనుకడుగూ లేకుండా ఇంకా నోరు పారేసుకుంటూనే ఉన్నాడు. వాటన్నిటినీ మించి, ఇప్పుడు ఎన్నికల సమయం దగ్గర పడుతున్న సమయంలో ఆయన విష విద్వేష ప్రచారం మరింత పెరిగింది. అస్సాం లోని ముస్లింల మీద శర్మ దుర్భాషలకు అదుపూ హద్దూ లేదు. అస్సామీ దుకాణదారుల కన్నా మియా దుకాణదార్లు ఎక్కువ ధరలకు కూరగాయలు అమ్ముతున్నారనీ, వారు గువాహతిలో ఫుట్ పాత్ లు దురాక్రమించారనీ, వారిని వెళ్లగొట్టి ఆ స్థలాలు అస్సామీలు ఆక్రమించుకోవాలనీ శర్మ నోరు పారేసుకున్నాడు. 2025 డిసెంబర్ లో అస్సాం లోని బార్ పేట లో ఒక బహిరంగ సభలో ముస్లింల జనాభా తగ్గించాలంటే హిందువులు ఒకరో ఇద్దరో పిల్లలను కాకుండా ముగ్గురినో ఇంకా ఎక్కువమందినో కనాలని అన్నాడు.

> **ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిగా హిమంత్ బిశ్వ శర్మ మాటలు తీవ్రంగా అభ్యంతరకరమైనవి. చట్టవ్యతిరేకమైనవి. రాజ్యాంగ వ్యతిరేకమైనవి. అంత మాత్రమే కాదు, అవి పచ్చి అబద్ధాలు కూడా.**



జనవరి 27న తిన్సుకియా జిల్లాలోని దిగ్బోయిలో ఒక అధికారిక సమావేశంలో జర్నలిస్టులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియలో "నాలుగైదు లక్షల మియా వోటర్ల పేర్లను వోటర్ల జాబితా నుంచి తొలగిస్తాం" అన్నాడు. ప్రస్తుతం మిగిలిన అన్ని రాష్ట్రాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ జరుగుతుండగా అస్సాంలో మాత్రం మామూలు వోటర్ల జాబితా సవరణ జరుగుతున్నది. ఆ సందర్భంలో మాట్లాడుతూ, "వోట్ చోరీ అంటే మియా వోట్లను దొంగిలించే ప్రయత్నం చేయడమే. అసలు మియాలను అస్సాంలో వోటు వెయ్యడానికే అనుమతించగూడదు. వాళ్లు బంగ్లాదేశ్ లో వోట్లు వెయ్యాలి" అన్నాడు. వోటర్ల జాబితా సవరణలో భాగంగా బెంగాలీ మాట్లాడే ముస్లింలకు నోటీసులు ఇవ్వడం గురించి ప్రశ్నించినప్పుడు "వాళ్లు అస్సాంలో వోటు వేయకుండా చూడడమే మా పని" అని కూడా అన్నాడు.

"ఇప్పుడు జరుగుతున్న వోటర్ల జాబితా సవరణ ప్రాథమికమైనదే. అది మామూలుగా జరిగేదే. అస్సాంలో మేం నిజంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మొదలుపెట్టినపుడు నాలుగైదు లక్షల మంది మియాల పేర్లు తొలగిస్తాం అన్నాడు. "కాంగ్రెస్ నన్నేమైనా తిట్టనివ్వండి. మియాలను ఇబ్బంది పెట్టడమే, వెంటాడడమే నా పని. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మియా సమూహానికి ఉత్పాతం కలిగిస్తుంది" అన్నాడు.

అవేవో క్షణికమైన ఉద్రేకంలో అన్న మాటలు కావనీ, ఉద్దేశపూర్వకంగా, ప్రణాళికాబద్ధంగా అన్నవేననీ చూపడానికి ఆ రోజు సాయంత్రం ఇతర సమావేశాల్లో కూడా ఆయన అవే మాటలు పునరుద్ఘాటించాడు. "మియాల పేర్లు తొలగించాలని వస్తున్న ఫిర్యాదులన్నీ నా ఆదేశాల మీదనే వస్తున్నాయి. మియాల మీద ఫిర్యాదులు కుప్పలు తెప్పలుగా ఇమ్మని బిజెపి కార్యకర్తలకు నేనే చెప్పాను. దాంట్లో దాచవలసిందేమీ లేదు. నేను మా కార్యకర్తలతో వీడియో కాన్ఫరెన్సులు పెట్టి, ఎక్కడ వీలయితే అక్కడ ఫారం 7 నింపి మియాల మీద ఫిర్యాదులు చెయ్యమన్నాను. అలా అయితేనే మియాలు ఆ అధికారి దగ్గరికీ ఈ అధికారి దగ్గరికీ, ఆ ఆఫీసుకూ ఈ ఆఫీసుకూ పరుగెత్తి హైరానా పడవలసి వస్తుంది. బతిమిలాడుకోవలసి వస్తుంది. అలా ఇబ్బంది పెట్టడమే మా ఉద్దేశం. వాళ్లకు అస్సామీల తడాఖా ఏమిటో తెలియాలి. కాంగ్రెస్ అభ్యంతర పెడితే పెట్టనివ్వండి" అన్నాడు.

"ఎవరికి వీలయితే వాళ్లు, ఎక్కడ వీలయితే అక్కడ మియాలను ఇబ్బంది పెట్టండి. మీరు కూడా. రిక్షా మాట్లాడుకున్నారనుకోండి. ఐదు రూపాయలకు మాట్లాడుకొని వెళ్లి, దిగినాక నాలుగు రూపాయలే ఇవ్వండి. ఇటువంటి ఇబ్బందులు ఎదురైతేనే వాళ్లు అస్సాం వదిలి పోతారు. అవేమీ సమస్యలు కావు. హిమంత బిశ్వ శర్మకూ, భారతీయ జనతా పార్టీకీ నేరుగా మియాల పట్ల వ్యతిరేకత ఉంది. అలా చెయ్యడం తప్పు అని మాకు చెప్పి ఏం ప్రయోజనం? మేం ఈ మాట బహిరంగంగానే చెపుతున్నాం. మేమేమీ దాచుకోవడం లేదు. ఇదివరకు ఇలా మాట్లాడాలంటే జనం భయపడేవారు. ఇప్పుడు నా అంతట నేనే జనానికి చెపుతున్నాను. మియాలకు కష్టం కలిగించండి, ఇబ్బంది పెట్టండి, వేధించండి. మీరు వాళ్లను వేధించకపోతే వాళ్లు లోలోపలికి చొచ్చుకు వస్తారు. తూర్పు అస్సామ్ లోని దులియాజాన్ దాకా వెళ్లారు. మీరందరూ పూనుకుని వాళ్లను ఇబ్బంది పెట్టాలి. పత్రికా విలేఖరులుగా మీరు వాళ్ల పట్ల ఎటువంటి సానుభూతీ చూపొద్దు. మీ ఇంట్లో కూడా వాళ్లు లవ్ జిహాద్ చేస్తారు" అని పత్రికా విలేఖరులను కూడా రెచ్చగొట్టే ద్వేష ఉపన్యాసం ఇచ్చాడు.

ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న వ్యక్తిగా హిమంత్ బిశ్వ శర్మ మాటలు తీవ్రంగా అభ్యంతరకరమైనవి. చట్టవ్యతిరేకమైనవి. రాజ్యాంగ వ్యతిరేకమైనవి. అంత మాత్రమే కాదు, అవి పచ్చి అబద్ధాలు కూడా. "మియా" అనేది అస్సాంలో బెంగాలీ మాట్లాడే ముస్లిం ప్రజానీకాన్ని కించపరచడానికి వాడే అవమానకరమైన మాట. ఒక ముఖ్యమంత్రి ఆ మాట అనడానికే వీలు లేదు. ఆ ముస్లిం ప్రజానీకం అందరూ తరతరాలుగా అస్సాంలోనే నివసిస్తున్నవారు. వారు బెంగాలీ వంటి భారతీయ భాష మాట్లాడేవారే అయినప్పటికీ, కేవలం వారి మతం ఆధారంగా వారిని విదేశీయులుగా చూడడం అభ్యంతరకరం. అలాగే వోటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడం, ఉంచడం ప్రభుత్వం పనో, అధికార పార్టీ పనో, ముఖ్యమంత్రి పనో కాదు. అది స్వతంత్ర, తటస్థ, రాజ్యాంగబద్ధ ఎన్నికల కమిషన్ పని. అది తాము చేస్తామనడం ద్వారా ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాడు.

ముఖ్యమంత్రి విద్వేష ఉపన్యాసాలను ప్రతిపక్షాలు తీవ్రంగానే ఖండించాయి. అస్సాంలో రాజ్యాంగాన్ని పాతి పెడుతున్నారని కాంగ్రెస్ విమర్శించింది. ఆరు ప్రతిపక్ష పార్టీలు (కాంగ్రెస్, రాజోర్ దళ్, అస్సాం జాతీయ పరిషద్, సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్) వోటర్ల జాబితా సవరణ ప్రక్రియలో చట్ట పరమైన ఉల్లంఘనలు, రాజకీయ జోక్యం, ప్రత్యేకంగా కొందరు వోటర్లను ఎంచుకుని వేధించడం పెద్ద ఎత్తున జరుగుతున్నాయని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాయి. రాష్ట్రంలో వోటర్ల జాబితా సవరణ ప్రక్రియ "నిరంకుశంగా, చట్టవ్యతిరేకంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా" సాగుతున్నదని ఆరోపించాయి. అయినా రాష్ట్ర ఎన్నికల కమిషన్ అయినా, కేంద్ర ఎన్నికల కమిషన్ అయినా చర్యలు తీసుకుంటుందనే నమ్మకం లేదు. విష విద్వేష ప్రచారమే వోట్ల పంటలు పండిస్తుందని సంఘ్ పరివార్ ప్రగాఢంగా నమ్ముతున్నది.



**ఎన్ వేణుగోపాల్**
**ఎడిటర్, వీక్షణం**

## గొప్పగా జీవించడం అంటే ఆడంబరంగా జీవించడం కాదు

***సమాజంలో గొప్పతనం అనే భావన ఎక్కువగా ఆడంబరంతో ముడిపడి ఉంది. ఖరీదైన ఇళ్లు, విలాసవంతమైన వాహనాలు, ఆర్భాటమైన వేడుకలు ఇవే విజయానికి గుర్తులని చాలా మంది నమ్ముతున్నారు. కానీ ఈ దృక్పథం నిజంగా మనిషిని ఆనందానికి తీసుకెళ్తుందా అనే ప్రశ్నకు సమాధానం గణాంకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది.***

2024 నాటి సామాజిక జీవన సర్వే అంచనాల ప్రకారం పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న వారిలో సుమారు 38% మంది తమ ఆదాయానికి మించిన ఖర్చుతో ఆడంబర జీవనాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ శాతం 21%గా నమోదైంది. మొత్తం సమాజాన్ని పరిగణనలోకి తీసుకుంటే సగటున 29% మంది ఆడంబరాన్ని జీవన ప్రమాణంగా భావిస్తూ జీవిస్తున్నారు. ఈ వర్గంలో 64% మందికి స్థిరమైన మానసిక సంతృప్తి లేదని అదే అధ్యయనం వెల్లడించింది.

ఇంకొకవైపు ఆనందాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని సాదాసీదా జీవితం గడుపుతున్న వారి శాతం కూడా గమనించదగినది. దేశవ్యాప్తంగా నిర్వహించిన జీవన సంతృప్తి అధ్యయనంలో 41% మంది తమ జీవితం పట్ల సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. వీరిలో 72% మంది అవసరాలకు పరిమితమైన ఖర్చుతో జీవిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ వర్గంలో మానసిక ఒత్తిడి అనుభవిస్తున్న వారి శాతం కేవలం 18% మాత్రమే.

ఆడంబర జీవనంలో ఉన్నవారిలో అప్పుల భారం గణనీయంగా కనిపిస్తుంది. 2023 ఆర్థిక ప్రవర్తన నివేదిక ప్రకారం ఆడంబర ఖర్చులు చేసే కుటుంబాల్లో 57% కుటుంబాలు ఏదో ఒక రూపంలో అప్పులపై ఆధారపడుతున్నాయి. అదే సమయంలో సాదాసీదా జీవన విధానాన్ని అనుసరించే కుటుంబాల్లో అప్పులపై ఆధారపడుతున్న వారి శాతం 24 మాత్రమే. ఈ తేడా జీవన శైలికి ఆనందానికి మధ్య ఉన్న సంబంధాన్ని స్పష్టంగా చూపిస్తుంది.

ఆనందాన్ని పొందుతున్న వారి జీవితంలో సంబంధాల పాత్ర కీలకం. 2022 సామాజిక అనుబంధ సూచిక ప్రకారం కుటుంబ సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చే వారిలో జీవన సంతృప్తి స్థాయి 68%గా ఉంది. వ్యక్తిగత ప్రతిష్ఠకు అధిక విలువ ఇచ్చే వారిలో ఈ స్థాయి 31%కు మాత్రమే పరిమితమైంది. ఇది గొప్పతనం అనేది బయట కనిపించే ఆర్భాటంలో కాకుండా అంతరంగ బంధాలలో ఉందని సూచిస్తుంది.

యువతలో కూడా ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల యువతలో 46% మంది ఆడంబర జీవనాన్ని విజయ సూచికగా భావిస్తున్నామని చెప్పారు. అదే వయస్సు వర్గంలో 34% మంది మాత్రమే నిజమైన ఆనందం మానసిక ప్రశాంతతలో ఉందని అభిప్రాయపడ్డారు. అయితే 2015తో పోలిస్తే 2025 నాటికి ఈ రెండో వర్గం శాతం 12 పెరగడం గమనార్హం.

ఈ గణాంకాలన్నీ ఒక విషయాన్ని స్పష్టంగా చెబుతున్నాయి. ఆడంబరంగా జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా కనిపించినా ఆనందాన్ని నిజంగా అనుభవిస్తున్న వారి శాతం తక్కువగా ఉంది. సాదాసీదా జీవితం ఎంచుకున్నవారిలో అంతర్గత సంతృప్తి స్థాయి అధికంగా ఉంది. గొప్పగా జీవించడం అంటే ఎక్కువ ఖర్చు చేయడంలో లేదు. అవసరాలను గుర్తించి పరిమితుల్లో జీవిస్తూ మనసుకు నచ్చిన ఆనందాన్ని నిర్మించుకోవడమే నిజమైన గొప్పతనం.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**అసిస్టెంట్ ప్రొఫెసర్ జర్నలిజం విభాగం,**
**కాకతీయ విశ్వవిద్యాలయం.**

## పార్లమెంట్‌లో చర్చలు ఉండవ్.. ప్రశ్నించటం నేరం

పార్లమెంట్ అనేది కేవలం చట్టాల ఫ్యాక్టరీ కాదు. అది ప్రజల ఆగ్రహం, ఆశలు, నిరాశలు ప్రతిధ్వనించే జాతీయ వేదిక. అక్కడ ప్రశ్నలు ఉండాలి, ప్రశ్నలకు సమాధానాలు రావాలి. కానీ గత పదకొండేళ్లుగా భారత పార్లమెంట్ ఆత్మను మోదీ ప్రభుత్వం గొంతు నొక్కుతూ వస్తోంది. పార్లమెంట్ ప్రజల గొంతుకగా కాకుండా, అధికార పార్టీ ఆజ్ఞలను ముద్రించే యంత్రంలా మారిపోయింది. ఇది యాదృచ్ఛికం కాదు; పథకబద్ధంగా, ఉద్దేశపూర్వకంగా అమలవుతున్న రాజకీయ వ్యూహం.

గత పదకొండేళ్లలో చర్చలేకుండా, ప్రతిపక్షాల అభిప్రాయాలు వినకుండా పాస్ చేసిన బిల్లుల సంఖ్య భయంకరంగా ఉంది. స్వతంత్ర అధ్యయనాల ప్రకారం 2014 నుంచి ఇప్పటివరకు లోక్‌సభలో పాస్ అయిన బిల్లుల్లో సగానికి పైగా బిల్లులు 20 నిమిషాలలోపే ఆమోదం పొందాయి. 2019-2024 మధ్యకాలంలో 150కి పైగా బిల్లులు గణనీయమైన చర్చ లేకుండానే ఆమోదించబడ్డాయి. వ్యవసాయ చట్టాలు, కార్మిక కోడ్లు, టెలికమ్యూనికేషన్ చట్టం, డిజిటల్ డేటా పరిరక్షణ చట్టం, క్రిమినల్ చట్టం సవరణలు.. ఇవి అన్నీ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే చట్టాలే. కానీ వాటిపై సమగ్ర చర్చ జరగలేదు. ప్రతిపక్షం మాట్లాడగానే మైకులు ఆపివేశారు. సభ వాయిదా వేసేశారు. ఇదేనా ప్రజాస్వామ్యం?



స్పీకర్, రాజ్యసభ చైర్మన్ పాత్రలు పూర్తిగా రాజకీయరంగు పులుముకున్నాయి. గత పదకొండేళ్లలో వందలసార్లు ప్రతిపక్ష సభ్యులను "అశాంతి" పేరుతో మాట్లాడనీయకుండా అడ్డుకున్నారు. కేవలం 2023 పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే 140 మందికి పైగా ఎంపీలను సస్పెండ్ చేయడం ఒక చరిత్ర. ప్రశ్నలు అడిగితే శిక్ష, నిరసన తెలిపితే వెలివేత. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ఖడ్‌ను పార్టీ ప్రయోజనా లకు వాడుకొని చివరికి వీడ్కోలు సభ కూడా లేకుండా రాజీనామా చేసి వెళ్ళేలా అవమానం చేశారు. ఇదే నేటి పార్లమెంట్ నియమం. ప్రజల తరఫున ప్రశ్నించే ఎంపీలను "అడ్డంకులు"గా చిత్రీకరించడం అధికార అహంకారానికి నిదర్శనం.

మణిపూర్ ఘటన ఈ అప్రజాస్వామ్యానికి అతి ఘోర ఉదాహరణ. నెలల తరబడి రాష్ట్రం మండుతుంటే, గ్యాంగ్ రేపులు జరుగుతుంటే, మహిళలను వివస్త్రలను చేసి ఊరేగిస్తుంటే...పార్లమెంట్‌లో ప్రధాని ఒక్క మాట మాట్లాడలేదు. ప్రతిపక్షం చర్చ కోరితే సభ నిలిచిపోయింది. ప్రధాని పార్లమెంట్‌కు రాకుండా తప్పించుకున్నారు. దేశాన్ని కుదిపేసిన మానవహక్కుల ఉల్లంఘనపై చర్చ లేకపోవడం భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక మచ్చ. ఇదే ప్రభుత్వం "విశ్వగురు" మాటలు మాట్లాడటం వ్యంగ్యంగా ఉంది.

రైతుల ఉద్యమం మరో సాక్ష్యం. మినిమం సపోర్ట్ ప్రైజ్‌కు చట్టబద్ధ హామీ కోరుతూ రైతులు ఏడాది పైగా ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడారు. 700 మందికి పైగా రైతులు ప్రాణాలు కోల్పోయారు. అయినా పార్లమెంట్‌లో గంభీరమైన చర్చ జరగలేదు. చర్చకు అవకాశం ఇవ్వకుండా బిల్లులు పాస్ చేశారు. చివరకు ప్రజా ఒత్తిడితో చట్టాలను వెనక్కి తీసుకున్నారు. ఇది ప్రజాస్వామ్య విజయం కాదు; అధికార మొండితనానికి వచ్చిన ఓటమి. అదానీ వ్యవహారం మరింత తీవ్రమైనది. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ గ్రూప్‌పై అంతర్జాతీయ స్థాయిలో అవినీతి ఆరోపణలు వచ్చాయి. అమెరికా కోర్టులు సమన్లు జారీ చేశాయి. అయినా పార్లమెంట్‌లో విచారణ లేదు, జాయింట్ పార్లమెంటరీ కమిటీ లేదు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే సభ వాయిదా. కార్పొరేట్ ప్రయోజనాలు జాతీయ ప్రయోజనాలుగా మారిన ప్రమాదకర రాజకీయాన్ని ఇది బట్టబయలు చేస్తుంది. ప్రజల డబ్బు, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులు కార్పొరేట్ చేతుల్లోకి వెళుతున్నా, ప్రశ్నించే హక్కు పార్లమెంట్‌కు లేకుండా చేయడం ప్రజాస్వామ్యానికి గుదిబండ.

రాష్ట్రపతి ప్రసంగం రాజ్యాంగబద్ధమైన అత్యంత ముఖ్యమైన ప్రక్రియ. దానిపై చర్చ జరగాలి, ప్రశ్నలు రావాలి. కానీ ఆ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం ప్రధాని హాజరు లేకుండానే పాస్ కావడం అసాధారణం. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన ప్రధాని సభకు రాకుండా తప్పించుకోవడం పార్లమెంట్ అవమానమే. మహిళా ఎంపీల వల్ల భద్రతా ముప్పు అంటూ ప్రధాని సభకు రాకూడదని చెప్పడం మరింత దిగజారుడు. ప్రజల చేత ఎన్నుకోబడిన మహిళలను దుండగులుగా చిత్రీకరించడం స్త్రీ వ్యతిరేక రాజకీయ ఆలోచనకు అద్దం.


మోదీ ప్రభుత్వం పార్లమెంట్‌ను చర్చల వేదికగా కాకుండా, ప్రచార వేదికగా మార్చింది. ప్రధాని మాట్లాడతారు, ప్రతిపక్షం వినాలి-ఇదే కొత్త సంప్రదాయం. ప్రశ్నలు అడిగితే దేశద్రోహ ముద్ర. విమర్శిస్తే అవమానం. ఈ ధోరణి ప్రజాస్వామ్యానికి కాదు, ఏకచత్రాధిపత్యానికి సంకేతం. రాజ్యసభలో జాన్ బ్రిటాస్ వంటి ఎంపీలు ఫెడరల్ స్ఫూర్తి, సామాజిక రంగాలకు కోతలు, విదేశీ శక్తులకు తాకట్టు పెట్టే విధానాలపై ప్రశ్నిస్తే, సమాధానాలివ్వకుండా గొంతు నొక్కడం మాత్రమే మిగిలింది. ప్రజాస్వామ్యం ప్రశ్నలతో బతుకుతుంది. ప్రశ్నలేని పాలన నియంతృత్వం. పార్లమెంట్‌లో చర్చలు లేకపోతే, బయట రోడ్లపై ఆగ్రహం పెరుగుతుంది. ప్రజల సమస్యలకు పరిష్కారాలు దొరకవు. చరిత్ర చెబుతోంది సభలో మూగబోయిన ప్రజాస్వామ్యం ఎప్పుడూ శాంతిగా ముగియలేదు. నేడు దేశం ముందు ఉన్న మౌలిక ప్రశ్న ఇదే: పార్లమెంట్ ప్రజల గొంతుకగా మిగులుతుందా? లేక అధికార పార్టీ ఆదేశాల సభగా శాశ్వతంగా మారిపోతుందా? ఈ ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సింది ప్రభుత్వం కాదు. ఈ దేశ ప్రజలే.



**డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

వికసిత్ భారత్ నినాదంతో యూనియన్ బడ్జెట్ 2026 మౌలిక సదుపాయాలు, డిజిటలైజేషన్, తయారీ రంగం, ప్రపంచ పోటీతత్వం వంటి పదాలతో ప్రజలను నమ్మకాన్ని పోందే ప్రయత్నం చేస్తోంది. కానీ ప్రజా విద్యా కోణంలో పరిశీలిస్తే, ఈ బడ్జెట్‌లో విద్యకు తీవ్రమైన వ్యతిరేకత కనిపిస్తుంది. నేడు భారత్ అభివృద్ధి కథ ముందుకు సాగుతున్నప్పటికీ, విద్యను సామాజిక హక్కుగా లేదా మౌలిక ప్రజా వనరుగా చూడడంలో విఫలమవుతోంది. భారత జిడిపి పెరుగుతోందని ప్రభుత్వం చెబుతున్నా, ఆ వృద్ధికి అనుగుణంగా విద్యపై ఖర్చు పెరగడం లేదు. విద్య వ్యయంపై నామమాత్రపు పెరుగుదలను ప్రభుత్వం చూపిస్తోంది. కానీ ద్రవ్యోల్బణం, నమోదు పెరుగుదల, వ్యవస్థాపక ఖర్చులు లెక్కలోకి తీసుకుంటే, ఈ సంఖ్యలు తప్పుదారి పట్టించేవే.



2026-27 బడ్జెట్‌లో విద్య మంత్రిత్వ శాఖకు కేటాయింపు చేసినది రూ.1,39,289 కోట్లు కాగా, 2025-26లో ఇది రూ.1,28,650 కోట్లు. నామ మాత్రంగా పెరుగుదల ఉన్నా, వాస్తవ (ద్రవ్యోల్బణ సర్దుబాటు చేసిన) వ్యయం స్థిరంగా ఉంది. మొత్తం జిడిపిలో విద్య ఖర్చు సుమారు 3-4% మాత్రమే ఉంది. ఇది జాతీయ విద్యా విధానం (ఎనఈపి) సూచించిన 6% లక్ష్యానికి చాలా తక్కువ. కేంద్ర ప్రభుత్వ కేటాయింపు కేవలం జిడిపిలో 0.3% మాత్రమే. మొత్తం అంచనా ఖర్చు రూ॥53.5 లక్షల కోట్లలో విద్య వాటా సుమారు 2.6% మాత్రమే. అనుపాతంగా చూస్తే, జిడిపి పెరుగుతున్నప్పటికీ విద్యకు ప్రాధాన్యం తగ్గుతోంది.

ఇతర దేశాలతో పోలిస్తే ఈ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. జపాన్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలు తమ జిడిపిలో 6% లేదా అంతకంటే ఎక్కువను విద్యపై ఖర్చు చేస్తున్నాయి. ఆర్థిక బలం, ఆవిష్కరణలు, సామాజిక స్థిరత్వానికి ప్రజా పెట్టుబడి కీలకమని అవి గుర్తించాయి. కానీ భారతదేశం విద్యకు తగిన పెట్టుబడి లేకుండా ప్రపంచ శక్తిగా మారాలనే ఆశయం బలహీనమైన పునాదిపై నిలబడి ఉంది.ఈ నిర్లక్ష్యం ప్రభావం నేల మీద ఇప్పటికే కనిపిస్తోంది.

2014-15లో 11,07,101 ఉన్న ప్రభుత్వ పాఠశాలలు 2023-24 నాటికి 10,17,660కు తగ్గాయి. గత దశాబ్దంలో 89,441 ప్రభుత్వ పాఠశాలలు మూసివేయబడ్డాయి. "సమర్థత" పేరుతో తీసుకున్న నిర్ణయాలు గ్రామీణ, గిరిజన, అంచున ఉన్న వర్గాలపై తీవ్ర ప్రభావం చూపాయి. పిల్లలు ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది. చదువు మానేయాల్సి వస్తోంది. పాఠశాలల మూసివేత లేదా విలీనం అనే సంక్షోభంపై బడ్జెట్ 2026 మౌనం వహిస్తుంది.

బడ్జెట్ 2026లో అత్యంత పెద్ద లోపం,భారీ స్థాయిలో ఉపాధ్యాయ నియామకాల లేమి. ప్రపంచంలో అతిపెద్ద విద్యా వ్యవస్థలలో ఒకటైన భారత్‌లో ఉపాధ్యాయుల కొరత తీవ్రమైంది. 33లక్షల మంది విద్యార్థులు ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న పాఠశాలల్లో చదువుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నేర్చుకునే నాణ్యత మెరుగవుతుందని ఆశించడం వాస్తవాలకు విరుద్ధం. డిజిటల్ ప్లాట్ ఫామ్ లు, పాఠ్యాంశాలలో మార్పులు లాంటి చర్యలు శిక్షణ పొందిన, భద్రతకల్గిన, తగిన వేతనం పొందే ఉపాధ్యాయు లకు ఏమాత్రం ప్రత్యామ్నాయం కావు.

ప్రభుత్వ విద్యాసంస్థలలో తగిన పెట్టుబడి లేకపోవడం వల్ల డ్రాప్ అవుట్‌లు పెరుగుతున్నాయి. ఇప్పటి వరకు 65.7లక్షల మంది పిల్లలు పాఠశాల వ్యవస్థ నుంచి బయటకు వచ్చారు. వీరిలో దాదాపు సగం మంది బాలి కలే. ఇది పేదరికం, పాఠశాల మూసివేతలు, మాధ్య మిక పాఠశాలల కొరత, అసురక్షిత ప్రయాణం, ప్రజా మద్దతు లేకపోవటంవంటి అంశాలతో సంబంధం కలిగి ఉన్నాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు బడ్జెట్ 2026లో పునర్నమోదు, వారిని స్థిరంగా చేయడం నిలుపు దల సామాజిక మద్దతుకు సమగ్ర వ్యూహం ఈ బడ్జెట్‌లో లేదు.

ఈ బడ్జెట్ ప్రభుత్వ విద్యా సంస్థలను బలపరచడం బదులు, ఎన్ఈపికి అనుసంధానమైన అంశాలపై ఎక్కువగా దృష్టి పెడుతోంది - అకాడెమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ (ఎబిసి), నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్, ఏపీఏఏఆర్, పరఖ్, పీఎం శ్రీ దీక్ష వంటి పథకాలు. అదేవిధంగా పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) మోడల్‌ను విద్యలో ముందుకు తీసుకువస్తోంది. ఇది సామర్థ్యం, ఆవిష్కరణ పేరుతో ప్రభుత్వ విద్యా సంస్థలను వాణిజ్యపరంగా మార్చి, ఖర్చును విద్యార్థులు మరియు వారి కుటుంబాలపై మోపి, ప్రభుత్వ విద్యను ప్రైవేట్ లాభాలకు తలుపులు బార్లా తెరుస్తోంది.

ఉన్నత విద్యలో అంతర్జాతీయాకరణ, పరిశ్రమ విద్యా సంస్థల భాగస్వామ్యం, వికసిత భారత్ శిక్షా అధిష్ఠాన్ (విబిఎస్ఏ) బిల్లుతో "తీవ్రమైన కేంద్రీకరణ" ద్వారా నియంత్రణ వ్యవస్థ ప్రతిపాదన ఇవన్నీ అధిక కేంద్రికరణను, మార్కెట్ దృక్పథాన్ని సూచిస్తున్నాయి. ప్రజా పెట్టుబడికి బదులు నియంత్రణ పునర్వ్యవస్థీకరణకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజాస్వామ్య నియంత్రణను, సంస్థాగత స్వతంత్రతను బలహీనపరుస్తున్నాయి.

అంతిమంగా చూస్తే, ప్రస్తుత విధానాల కింద రూపొందుతున్న విద్యా వ్యవస్థ అత్యంత సాధనోపయోగంగా ఉంది. ఇది కొద్దిమంది అత్యంత నైపుణ్యం గల ఎలైట్ వర్గాన్ని తయారు చేయడమే కాకుండా, అస్థిర కార్మిక మార్కెట్‌కు సరిపోయే అర్ధనైపుణ్యం గల పెద్ద సంఖ్యలో కార్మికులను సృష్టిస్తోంది. అదే సమయంలో, అర్ధసిక్షణ పొందిన డ్రాప్ అవుట్‌ల పెద్ద సమూహం ఏర్పడుతోంది. ఇది యాదృచ్ఛికం కాదు. దీర్ఘకాలిక తక్కువ పెట్టుబడి, ప్రైవేటీకరణ ఫలితం.

ఈ బడ్జెట్ పూర్తిగా అభివృద్ధి రహితమైనది. మైనారిటీలు, చారిత్రాత్మకంగా అణగారిన వర్గాలపై ప్రత్యేక దృష్టి లేదు. ప్రవేశాలు నైపుణ్యం, నేర్చుకునే పద్ధతులో ఉన్న అసమానతలను పట్టించుకోవడం లేదు. సామాజిక నిర్మాణాత్మక అసమానతలను పట్టించుకోకుండా "జాతీయ" విధానమని చెప్పుకోవడం ప్రజాస్వామ్యంగా చెప్పలేం.

ఈ నిర్లక్ష్యం పాఠశాలలు, విశ్వవిద్యాలయాలకే పరిమితం కాదు. ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన పథకం వంటి పునాది సంక్షేమ విద్యా వ్యవస్థలకూ విస్తరించింది. సక్షమ్ అంగన్‌వాడి - పోషణ్ 2.0కు 2026-27లో కేటాయింపు రూ॥23,100 కోట్లు మాత్రమే (గత సంవత్సరం రూ॥21,960 కోట్లు). పోషకాహార ఖర్చు ప్రమాణాలు పెరుగుతాయని హామీ ఇచ్చినా, ఇది రోజుకు ఒక్కో పిల్లకు కేవలం 38 పైసల పెరుగుదల మాత్రమే. 3.38 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీరు లేదు, 4.61 లక్షలకు మరుగుదొడ్లు లేవు. గత నాలుగేళ్లలో కేవలం 60,000 కేంద్రాలే అభివృద్ధి చేయబడ్డాయి. ఇది బాల్య విద్య, పోషణ పునాదినే దెబ్బతీస్తోంది. మొత్తంగా చూస్తే, బడ్జెట్ 2026 విద్యను సామాజిక హక్కుగా కాకుండా మార్కెట్ ఆధారిత సేవగా మార్చు తోంది. నైపుణ్యాలు, క్రెడిట్లు, ఉద్యోగయోగ్యతకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజా పెట్టుబడి, ఉపాధ్యాయ నియామకాలు, సామాజిక రక్షణను పక్కన పెడుతోంది. ఇవన్నీ పేదరికం, ప్రాంతీయ అసమతుల్యత, లింగ వివక్ష, రాష్ట్ర ఉపసంహరణ వల్ల ఏర్పడిన నిర్మాణాత్మక అసమానతలపై తాత్కాలికం మాత్రమే.

దేశంలో ఉన్నత విద్యను అభివృద్ధి చేయకపోవడంతో విద్యార్థులు అమెరికా, ఆస్ట్రేలియా, జార్జియా, చైనా, యు.కె. లాంటి దేశాలు వలసలు పోతున్నారు. దీని గురించి కనీస ప్రస్థావన బడ్జెట్లో లేదు. దేశంలో ఎన్.ఈ.పి. అమలు చేయాలంటే (4,82,100 కోట్లు) నిధులు అవసరం అని అంచనా వేసిన బిజెపి ఈ రకమైన నిధులు ఇవ్వలేదు. విద్యావేత్తలు, మేధావులు గత అనేక సంవత్సరాలు నుండి కోరుతున్నట్లు జి.డి.పి.లో 6% నిధులు కేటాయింపు కూడా లేదు.

సంకుచితమవుతున్న ప్రభుత్వ పాఠశాలలు, ఒక్క ఉపాధ్యాయుడే ఉన్న తరగతులు, భారీ డ్రాప్ అవుట్‌లు, వాణిజ్యీకరించిన సంస్థలు, పెరుగుతున్న సామాజిక విభేదాలపై అభివృద్ధి చెందిన భారత్ నిర్మించలేం. వికసిత భారత్ నినాదం కేవలం మాటలకే పరిమితం కాకుండా ఉండాలంటే, ప్రజా విద్యను మళ్లీ సార్వత్రిక హక్కుగా గుర్తించి జాతీయ ప్రాధాన్యతగా పెట్టాలి. లేకపోతే, భారత వృద్ధి విస్తృతంగా కనిపించినా పునాదులు బలహీనంగానే ఉంటాయి.



**టి. నాగరాజు**
**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి**
**ఫోన్ : 9490098292**

# రాములమ్మ కేసును చేదించిన తెలకపల్లి పోలీస్‌లు

- **నాగర్‌కర్నూల్ సీఐ అశోక్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** నాగర్‌కర్నూల్ జిల్లాలోని తెలకపల్లి మండలం తేదీ:02/02/2026 సోమవారం నాడు కుమ్మం రాములమ్మ, భర్త ముత్యాలు వయసు 52 సంవత్సరాలు కులం ఎరుకలి, వృత్తి ఎరుకలి గద్దె మరియు కూలి రాకొండ గ్రామస్తులు తెలకపల్లి లోని బీసీ కాలనీలో లోని గల ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు రోకలి బండతో కొట్టి గాయపరిచి ఆమె మెడలో ఉన్నటువంటి బంగారం, వెండి వస్తువులను మరియు మొబైల్ ఫోన్ తీసుకొని పోయిన కేసు నమోదు అయింది. అట్టి కేసు దర్యాప్తు భాగంలో ఫిబ్రవరి 7 శనివారం నాడు ఉదయం 11 గంటల సమయంలో తెలకపల్లిలోని బీసీ కాలనీలో గల కళ్ళు కాంపౌండ్ దగ్గర ఒక వ్యక్తి బైకుతో అనుమానాస్పదంగా కనిపించగా అట్టి వ్యక్తిని పట్టుకుని పోలీసులు విచారించగా తాను చేసిన నేరాన్ని ఒప్పుకోగా, ఓర్సు శ్రీను ఎరుకలు గద్దె చెప్పించుకుని ఆమెపై నిఘా వేశాడు ఆమెతో మాట్లాడుతూ, మభ్యపెట్టి ఆమె ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె కళ్ళు తాపీ మరియు ఒక బీరు బాటిల్ తీసుకొని అందులో లిక్కర్ కల్పి అతను ఆమెకు దాపించడం జరిగింది. ఆమె స్పృహ కోల్పోయిన తర్వాత ఆమెను తలపై గాయపరిచి ఎత్తుకెళ్లిన విషయం పోలీసులకు తెలిపాడు. క్రైమ్ నెంబర్ 12/2026 పిఎస్ తెలకపల్లి, ఓర్సు శ్రీను అలియాస్ సత్యనారాయణ, తండ్రి పేరు నరసింహ వయస్సు 47 సంవత్సరాలు కులం వడ్డెర గ్రామం కొండనాగుల బల్మూరు మండలం నాగర్ కర్నూల్ జిల్లా ముద్దాయి ప్రస్తుతం ఆలపాడు గ్రామం ధరూర్ మండలం జోగులాంబ గద్వాల జిల్లాలో నివసిస్తున్నాడు. తర్వాత పోలీసులు పంచుల పంచనామ సమక్షంలో పంచనామ నిర్వహించి అతని వద్దనుడి 8 గ్రాముల బంగారు గుండ్లు, 30 తులాల వెండి చేతి కడియాలు, బాధితురాలు యొక్క ఒక సాంసంగ్ కీప్యాడ్ ఫోన్ మరియు నేరానికి ఉపయోగించిన ఫ్యాషన్ ప్లస్ బైక్, పంచనామ యుక్తంగా స్వాధీనం చేసుకొని తెలకపల్లి పోలీస్ స్టేషన్కు తరలించారు. తర్వాత కోర్టులో హాజరు పరచడం జరిగింది. ఇతనిపై ఇంతకుముందు కూడా కేసులు ఉన్నాయని తెలియజేశారు. అట్టి కేసులలో కొన్ని కేసులు క్లియర్ కావడం జరిగింది. మరియు ఒక కేసులో తప్పించుకుని తిరుగుతున్నాడు అని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులతో చాలా జాగ్రత్తగా ఉండాలని సిఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ కేసును చేదించడంలో ఎస్సై తెలకపల్లి బి.నరేష్ తో పాటు ఐడి పార్టీ కానిస్టేబుల్స్ భీముడు, వెంకటేష్, శ్రీనివాస్, మరియు హెచ్జి రమేష్ లు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు.

## ఏడుపాయల్లో బస్ స్టేషన్ కోసం స్థల పరిశీలన



**మెదక్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మహాశివరాత్రి పురస్కరించుకొని తెలంగాణలోనే అత్యంత వైభవంగా ఏడుపాయల జాతర సాగనుంది. ఈ జాతరకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాదిగా భక్తులు ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల్లో తరలి రానున్నారు. ఏడుపాయల జాతరకు రానున్న భక్తుల కోసం కురువ గడ్డపై నిర్మించ తలపెట్టిన బస్టాండ్ స్థలాన్ని హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుశ్రుశఖాన్, మెదక్ రీజినల్ మేనేజర్ విజయ భాస్కర్, డిప్యూటీ సిపిఎం, ఒరిజినల్ డిప్యూటీ ఆర్ ఎం ఓ కృష్ణమూర్తి, డిప్యూటీ రీజినల్ ఎం డి వి రావు పరిశీలించారు. ఈ డి ఆఫీస్ డిప్యూటీ సిపిఎం శ్రీనివాసరావు, డిపో మేనే సురేఖ పాల్గొని టేకులగడ్డ ఎక్స్ రోడ్డు వద్ద జాతర బస్ స్టేషన్ ను జరుగుతున్నటువంటి పనులను పరిశీలించారు. టేకుల గడ్డ ఎక్స్ రోడ్లు శాశ్వత బస్ స్టేషన్ కోసం పరిశీలన చేశారు.

## ఓపీఎస్ అమలు చేయాలి



**పాపన్నపేట, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం ఏడుపాయల లోని ఓ వేడుక మందిరంలో నిర్వహించినా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. పిఆర్సీ కమిటీని నివేదికను బహిర్గతం చేయాలని,పెండింగ్ డీఏ లను వెంటనే ప్రకటించాలన్నారు. టెట్ రద్దు అంశాన్ని కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి రద్దు చేయడానికి తాము ప్రయత్నం చేస్తామని,జిపిఎఫ్ వెంటనే వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆర్థిక పరమైన అంశాలు నెరవేర్చకపోతే రాష్ట్ర రాజధానిలో ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా తపస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,జలా సిద్దు,తపస్ నాయకులు మంగ నర్సింలు,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ బలోపేతంపై ప్రత్యేక వర్క్‌షాప్



**మెదక్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. నీలిమ సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు ప్లాన్ ఇండియా సంయుక్తంగా మెదక్ పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో శనివారం వర్క్ షాప్ నిర్వహించారు. పిల్లల రక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం, అలాగే బాలలపై లైంగిక వేధింపులు, లింగ ఆధారిత హింస బాధితులకు న్యాయసేవలు సులభంగా అందేలా చేయాలనే లక్ష్యంతో ఫోక్సో చట్టంపై మరియు లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ బలోపేతంపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో లీగల్ సర్వీసెస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ అమలులో ఎదురవుతున్న ప్రస్తుత సవాళ్లను ప్రస్తావిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల పాత్ర, బాధిత బాలలకు నష్టపరిహారం మరియు పునరావాస మద్దతు అందించే విధానాలు, బాలల సంక్షేమ సంఘం సంరక్షణ బాధ్యతలు, పోలీస్, డియుపియు, సిడబ్ల్యుసి , జె జె బి మరియు న్యాయ సేవాధికార సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం పై చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ రుబీనా ఫాతిమా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాములు , స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాలయ్య , గవర్నమెంట్ ప్లీడర్ రామారావు , సిడబ్ల్యుసి సభ్యులు ఉప్పలయ్య హాజరయ్యారు. అలాగే సూపరింటెండెంట్ నాగరాజు , ప్యానెల్ న్యాయవాదులు, అద్వకేట్లు , సఖి మరియు భరోసా కేంద్రాల లీగల్ అడ్వైజర్లు, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ లీడ్ శ్రీ సుదీర్ కుమార్ రాయి గారు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాహుల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్, సోషల్ వర్కర్లు మంజుల, రవి, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

- **పటాన్‌చెరు ఎమ్మెల్యే**



**అమీన్పూర్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యేగూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు . భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో రూ.81 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు, యుజిడీల సామర్థ్యం పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** విద్యుత్ అధికారులు నేరుగా గ్రామానికి వెళ్లి విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసం ప్రజాభాట కార్యక్రమం చేపట్టినట్టు తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు. శనివారం వికారాబాద్ మండలం జైదుపల్లి గ్రామంలో శనివారం చేపట్టిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో తిరుగుతూ.. ఏమైనా లో వాల్టేజ్ సమస్యలు,లూజ్ లైన్ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే అక్కడే విద్యుత్ సిబ్బంది తో తక్షణమే ఆయన పరిష్కరించారు. సమస్య పెద్దదిగా ఉంటే... నోట్ చేసుకొని పరిష్కరించెందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్, గ్రామస్తులు... గ్రామంలో ఉన్న ముఖ్య సమస్యలు ఉన్నాయని వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను గుర్తించి గ్రామ పరిధిలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో అంతరాయం లేకుండా విద్యుత్ అందించటమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే విద్యుత్ ప్రజాభాట కార్యక్రమం చేపట్టామని ఆయనచే వివరించారు . ఇంకా ఎక్కడైనా ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనికశ్రీకాంత్ రెడ్డి , ఎస్ఈ రవి ప్రసాద్, డిఈ సంజీవ్, ఏడీఈ సత్యనారాయణ రెడ్డి , ఏఈ వేణుగోపాల్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నెంబర్ – 11, బండమీదిపల్లి ప్రాంతంలో గల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ డి.జానకి, సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఫిబ్రవరి 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రాకపోకలు సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద కాంపౌండ్ వాల్ లేని ప్రాంతాల్లో తాత్కాలిక బ్యారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట్ల అదనపు బందోబస్తు సిబ్బందిని నియమించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తూ, చట్టసౌకర్యాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, మహబూబ్‌నగర్ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి

- **జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి**
- **ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్**




**బొంరాస్‌పేట, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమము ప్రిన్సిపల్ రోజా రాణి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, రాష్ట్ర ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు నర్సింలు గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని వసతులతో కూడిన నూతన భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామన్నారు. కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి మైత్రి ఫౌండేషన్ ప్రతినిధులు అశోక్ గౌడ్, తిరుపతయ్య, రవి తదితరులు బహుమతులు అందజేశారు. అనంతరం కళాశాల విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్, సర్పంచ్ వీరేశలింగం, కళాశాల అధ్యాపకులు సురేష్,హరికృష్ణ, శేఖర్,రమేష్,శ్రీనివాస్, ప్రవీణ్,కృష్ణ,ఫాతిమా,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాలను మండలంగా చేయాలి




**కోహెడ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మండలంలోని సముద్రాల గ్రామాన్ని నూతన జిల్లాల, మండలాల పునర్విభజనలో భాగంగా మా సముద్రాల గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు, సర్పంచ్ అట్ల శ్రీనివాస్ అధ్యక్షతన, ఉప సర్పంచ్ చింతకింది సింగరయ్య పాలకవర్గం సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఉప్పరపల్లి శ్రీనివాస్, దానవేణి లత, పూల పద్మ, పిల్లి సతీష్, గట్టు శ్రీనివాస్, వేముల విజయ, బైరి మానస, పిల్లి రజిని, కాని శెట్టి వీరన్న, శివరాత్రి ఎల్లం, వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పున్నం సత్తయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చాడ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు దానవేణి రమేష్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు మగుటం సురేష్, అఖిలపక్ష నాయకులు సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ కొల్ల రాంరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చింతకింది శంకర్, బిసి సంఘం మండల అధ్యక్షులు గోపగోని సుభాష్ గౌడ్, యూత్ అధ్యక్షులు, గుండ ప్రవీణ్,ఉప్పుల రమేష్, ఖదీర్, సాయి కృష్ణ, వంగరగాల్ రెడ్డి, వంగర ముకుంద రెడ్డి, వేముల రమేష్, జంగం యాదయ్య, పరకాల శ్రీనివాస్, పిల్లి మహేందర్, ఇసంపల్లి తిరుపతి,చేర్యాల తిరుపతి, పోలోజు కృష్ణమాచారి, గ్రామ ప్రజలు అలోజు రమేష్, శనిగరం పరశురాములు, కనగండ్ల కుమార్, వేల్పుల వెంకటయ్య, వేముల చంద్రం, గుంటి బాలయ్య, సంగెం శ్రీధర్, అట్ల ప్రభాకర్, బాబర్, అట్ల మహేష్, సంపత్ రెడ్డి, పున్నము యాదయ్య, గ్రామంలో ఉన్నటువంటి వివిధ కుల సంఘాల పెద్దమనుషులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాల్ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

- **హాజరైన హుస్నాబాద్ ఏసీపీ సదానందం**



**చేర్యాల, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా ఓటర్లలో చైతన్యాన్ని, విశ్వాసాన్ని పెంపొందించే చర్యల్లో భాగంగా సిద్ధిపేట సీపీ రష్మీ పెరుమాళ్ అదేశాల మేరకు హుస్నాబాద్ ఏసీపీ సదానందం ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మున్సిపాలిటీ కేంద్రంలో దాదాపు 100 మంది పైగా పోలీసు సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి ఈనెల 11వ తేదీన జరగబోయే చేర్యాల మున్సిపాలిటీ ఎన్నికలలో స్థానిక ఓటర్లలో చైతన్యం, ఆత్మవిశ్వాసం, అభద్రతాభావం లేకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, పోలీసులు విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ ఎలక్షన్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కల్పిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు చాలామంది ఇళ్లలో నుంచి బయటకు వచ్చి ఈ ఫ్లాగ్ మార్చ్ దృశ్యాన్ని తమ తమ సెల్ ఫోన్లలో చిత్రీకరించడంలో పోటీ పడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేసిన చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ బానోతు రమేష్ నాయక్, ఎస్సై వేముల నవీన్ లను ఏసీపీ సదానందం అభినందించారు.

# సికింద్రాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తా..



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** రానున్న మూడేళ్లలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని ఖాళీ చేస్తానని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ సవాల్ విసిరారు. సీతాఫల్మండి డివిజన్ మానికేశ్వరీ నగర్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు గండికోట కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జాయినింగ్ కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించారు. దాదాపు 500 మంది యువకులు, బీఆర్ఎస్, బీజేపీ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరారు. నూతనంగా పార్టీలో చేరిన వారికి సికింద్రాబాద్ డిసిసి అధ్యక్షుడు దీపక్ జాన్, అసెంబ్లీ ఇన్చార్జి ఆదం సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదం సంతోష్ మాట్లాడుతూ పద్మారావు పాలనతో సికింద్రాబాద్ ప్రజలు విసిగిపోయి ఆయనను తన సొంత నియోజకవర్గం అయిన సనత్ నగర్ లోనే ఉండమని హితవు పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. పద్మారావు తనంతట తానే ఎన్నికల నుంచి తప్పుకుంటాడని జోస్యం చెప్పారు. సికింద్రాబాద్ ప్రజల బాగు కోసం తను నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. సికింద్రాబాద్ జిల్లాకు సంబంధించిన ప్రతీ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సికింద్రాబాద్ జిల్లాలో మెజారిటీ కార్పొరేటర్ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. గండికోట కుమార్ మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో సీతాఫల్ మండి డివిజన్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో మెజార్టీ డివిజన్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకునే విధంగా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు పారదర్శకంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్త పడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం వనపర్తి జిల్లా ఐడిఓసి మీటింగ్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కౌంటింగ్ సూపర్‌వైజర్లు మరియు అసిస్టెంట్లకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కౌంటింగ్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, లెక్కింపు సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. చెల్లుబాటు అయ్యే ఓట్లను, చెల్లుబాటు కాని ఓట్లను చాలా జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఒకసారి రిటర్నింగ్ అధికారి ఏదైనా ఓటును ఇన్వాల్యాడ్ ఓటుగా పరిగణిస్తే, దానిని మళ్ళీ పరిగణనలోకి తీసుకోకూడదని




చెప్పారు. అభ్యర్థులు సరైన కారణాలతో లిఖితపూర్వక నోటీసు ఇచ్చినప్పుడు మాత్రమే రీ-కౌంటింగ్‌పై నిర్ణయం తీసుకోవాలని, దీనిపై తుది నిర్ణయం రిటర్నింగ్ అధికారిదేనని తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి అభ్యర్థి తరపున ఒక వ్యక్తికి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ, కౌంటింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో టిఓటి శ్రీనివాసులు, ఆర్వోలు, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 11న స్థానిక సెలవు

వనపర్తి జిల్లాలోని మున్సిపాలిటీలకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికల దృష్ట్యా, పోలింగ్ రోజైన ఫిబ్రవరి 11 నాడు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 11 తేదీన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో ఈ స్థానిక సెలవును ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు జరగనున్న వనపర్తి జిల్లాలోని వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ సెలవు వర్తిస్తుందన్నారు. పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలకు (పాఠశాలలు, కళాశాలలు) సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఓటర్లు ఎటువంటి ఆటంకం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ఈవీఎం గోదాంపై నిరంతరం నిఘా పెట్టాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** ఈవీఎం గోదాం భద్రత పై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. ఈవీఎం గోదాం నెలవారీ తనిఖీ లో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ శ్రీను జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదాం ను పరిశీలించారు. వీవీ ప్యాట్స్, ఈ వీ ఎం ల భద్రత, గోదాం వద్ద ఎంత మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనీ, గోదాం చుట్టూ ప్రహరీ, సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం



**నర్సాపూర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డు నుంచి తనను కౌన్సిలర్‌గా గెలిపించాలని బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ఎరుకల యాదగిరి అన్నారు. శనివారం 10వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ తనకు కేటాయించిన కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను కౌన్సిలర్గా గెలిపించాలని, కౌన్సిలర్ గా గెలిపిస్తే 10వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రఘువీరా రెడ్డి, రామ్ రెడ్డి, అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్ విద్య

- ప్రిన్సిపాల్ తుకారం



**అల్లాదుర్గం, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కార్పొరేట్ కళాశాలకు దీటుగా అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కళాశాల ప్రిన్సిపాల్ తుకారం అన్నారు. జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు శనివారం ప్రత్యేక గుర్తింపు కార్డులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందించారు. సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రత్యేక యూనిఫాం సైతం అందించామని పేర్కొన్నారు. పేద విద్యార్థుల కోసం కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశామని, ప్రత్యేక ల్యాబ్ మెటీరియల్స్ తో ప్రాక్టికల్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్లో విద్యార్థులకు చూపిస్తూ చదువు నేర్పించడం జరుగుతుందని, రాబోయే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు దిశగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ఒత్తిడి లేకుండా యోగ, ధ్యానం లను విద్యార్థుల తో చేయించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక ఐడి కార్డులను త్రిబుల్ ఐటీ నుండి వచ్చిన కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ దత్తుచే డిజైన్ చేయించడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాబోయే వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్యామ్ రావు, రవీందర్, నర్సింహారెడ్డి, శివకుమార్, స్రవంతి ,శంకర్, ప్రవీణ్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకం

- ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం
- జహీరాబాద్ డీఎస్పి సైదా నాయక్

**న్యాల్‌కల్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** ప్రస్తుత తరుణంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమని, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీస్‌లతో సమానమని, నేరాల నియంత్రణకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, యువత పోలీసులకు పూర్తిగా సహాయ సహకారాలను అందించాలని జహీరాబాద్ డీఎస్పి సైదా నాయక్ స్పష్టం చేశారు. శనివారం న్యాల్ కల్ మండలం, చాల్కి గ్రామం, గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు సీసీ కెమెరాలను స్థానిక సర్పంచ్ జనార్దన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాల సరిహద్దున



న్యాల్ కల్ మండలం ఉన్న నేపథ్యంలో.. అక్రమ రవాణా, చోరీలు, ప్రమాదాల నివారణను కట్టడి చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటు ఎంతో కీలకమన్నారు. నేరాల నియంత్రణకు స్థానిక సర్పంచ్ చొరవ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులతో గ్రామంలో ఈ పాటికే నిరుపయోగంగా ఉన్న10 సీసీ కెమెరాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకువచ్చారు. తాజాగా మరో 4 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన వీధులు, జనసంచార ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల ఆవరణతో పాటు జహీరాబాద్ - నారాయణఖేడ్ రోడ్డు, చాల్కి ప్రధాన కూడలి వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న వీధి దీపాలను వినియోగంలోకి తీసుకువచ్చి, తాజాగా పలుచోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేశారు. చాల్కికూడలి వద్ద హైమాస్ట్ వీధి దీపాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఖయ్యూం, సీఐ జక్కుల హనుమంతు, ఎస్సై సుజిత్, కార్యదర్శి రవికుమార్, గ్రామస్తులు రాజప్ప, రాజేష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

**మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మునిసిపల్ ఎన్నికల్లో జోనల్ అధికారులుగా నియమితులైన ఉద్యోగులకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సాగేందుకు జోనల్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని, సిబ్బందికి కావాల్సిన అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని



ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో డిఈవో ప్రవీణ్ కుమార్, సీఎంవో సుధాకర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్లు బాలు యాదవ్, నాగరాజు పాల్గొన్నారు.

## అధికార పార్టీతోనే అబివృద్ధి సాధ్యం

**తాండూరు, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తనను ఆశీర్వదించి ఎన్నికల్లో కౌన్సిలర్ గా అశీర్వదిస్తే అభివృద్ధికి కృషి చేస్తానని నాలుగవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని మెహరున్నిస్సా బేగం పేర్కొన్నారు. తనయుడు షేక్ వసీంతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని



నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగామని ఆశీర్వదించి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. అభివృద్ధి ప్రతిపక్షాలతో సాధ్యం కాదని అధికార పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో వార్డులోని సమస్యలను తీరుస్తామని అన్నారు.

# ఘనంగా కోట మైసమ్మ ఉత్సవాలు

- భక్తజన సంద్రంలో మసిగుండ్లపల్లి

**మిడ్జిల్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మండలంలోని మసిగుండ్లపల్లి గ్రామంలో కోట మైసమ్మ మూడో వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు, ప్రత్యేక పూజలు, ఊరేగింపులతో గ్రామం భక్తిమయ వాతావరణంతో మార్మోగింది. గత మూడు సంవత్సరాలుగా గ్రామ సర్పంచు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో కోట మైసమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ భక్తుల భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు. శనివారం అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించగా, ఆదివారం ఉదయం నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ కార్యక్రమాలను దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, గ్రామ సర్పంచు గోద శ్రీశైలం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలోని కుల, మత, రాజకీయ భేదాలను పక్కనపెట్టి ప్రతి ఒక్కరూ అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొని ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఉత్సవాలు గ్రామ ఐక్యతకు, సామాజిక సమైక్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు. ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు తీర్చుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువతీ యువకులు ఉత్సాహంలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు గోద శ్రీశైలం, ఉప సర్పంచు జనార్ధన్, దేవాలయ కమిటీ చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచు



దుబ్బ చెన్నయ్య, భీమ్ రాజు, వార్డు సభ్యులు లక్ష్మిఆంజనేయులు, గౌస్, జంగిలయ్య, ప్రదీప్ రెడ్డి, కృష్ణయ్య, గోద జంగయ్య, కుమ్మరి శేఖర్, వేనాచారి, బాలయ్య, మల్లేష్, శ్రీశైలం, గోవర్ధన్, శేఖర్, సుదర్శన్, రవీందర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- కార్పొరేటు అనుకూల జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలి
- 2025 విద్యుత్ సంవరణ చట్టం ఉపసంహరించుకోవాలి
- ఆయా గ్రామాలలో నిరసన కార్యక్రమాలు

**కొండాపూర్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, వ్యవసాయ కార్మిక విధానాలను విడనాడాలనీ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్, రాజయ్య, మాట్లాడుతూ. విత్తన చట్టం 1965 హరిత విప్లవ కాలంలో వచ్చింది 1966 లో విత్తన దిగుమతి చట్టం వచ్చింది నాటి పరిస్థితి మారి నేడు భారతదేశం ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రము విత్తనాలను 20 దేశాలకు ఎగుమతులు చేస్తున్నది 2004లో రైతు సంఘాల పోరాట ఫలితంగా విత్తన చట్టాన్ని పార్లమెంటులో ప్రవేశపెట్టారు కానీ కార్పొరేట్ శక్తులు చట్టం రాకుండా అడ్డుకున్నాయనీ ఆ చట్టానికి 2010లో 2018 లో కొన్ని సంవరణలు చేశారు తప్ప ఆమోదించలేదు 2017విత్తన చట్టం రూపొందించి శాసనసభ లో ప్రవేశపెట్టి అదే రోజు బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసి చట్టం ఆమోదించకుండా అడ్డుకుంది. కార్పొరేటు శక్తుల మేరకు ఆ చట్టాన్ని ఆమోదించలేదు 2025 నవంబర్లో కొత్త



విత్తన చట్టం తెచ్చింది ఆ చట్టం పూర్తిగా కార్పోరేట్ సంస్థల ప్రయోజనం కొరకే రూపొందించారు మేధావులు వ్యవసాయ శాస్త్రవేత్తలు నిపునులు ఈ చట్టాన్ని బహిష్కరించలని పిలుపునిచ్చారు. ఈ చట్టానికి వచ్చిన సవరనలను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించి కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేస్తున్నది ఇప్పటికే టాటా బిర్లా ఐటీసీ లాంటి సంస్థలతో పాటు విదేశీ సంస్థలైన డుబి పెయింట్ కార్గిల్ సిన్ జంట బేయర్ లాంటి సంస్థలు 80 శాతం విత్తన రంగాని తమ ఆధీనంలో పెట్టుకున్నాయి ఈ చట్టంతో మరిన్ని లాభాలు సంపాదిస్తారు రైతులను ఈ కార్పోరేట్ దోపిడీ నుండి రక్షించడానికి ఆ రైతులు పోరాటం చేయక తప్పదన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నర్సింలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వి బి జి రాంజీ, విద్యుత్, విత్తన చట్టం, లేబర్ కోడ్లను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామనీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వచ్చక, అనేక సంవత్సరాల పాటు పోరాటం చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించిందన్నారు. పేదల రైతుల ఉపాధి కూలీల పొట్ట కొడుతుందనీ. మోడీ ప్రభుత్వం ఒకపక్క ప్రజా సంక్షేమం అంటూ మరోపక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలుకట్టబెడుతున్నారు. 2005 విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు అయిన అంబానీ, అదానీలకు దోచి పెడుతుందన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టి పేదల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ఫిబ్రవరి 12 న కేంద్ర రైతు సంఘం వ్యవసాయ సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు జరుగుతున్నయని అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ నాయకులు మందుల శీను, కిష్టయ్య, వెంకటేశం, నాయకులు బాబురావు, ప్రవీణ్, అర్జున్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎల్లేష్, యవాన్, తదితరులు పాల్గొన్నారు.

## భూ రీ సర్వేకు రైతులందరూ సహకరించాలి



**నారాయణపేట, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** భూ రీ సర్వే కు రైతులందరూ సహకరించాలని కోస్గి తాసిల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు. శనివారం కోస్గి మండలం కొత్తపల్లి గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో పునసర్వేపై అవగాహన కల్పించారు. సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండాలని రెవెన్యూ అధికారులు సర్వే అధికారులు వస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో ఉన్న కోసిగి మండలం కొరకు ఉన్నతాధికారులు కూడా రావచ్చని తెలిపారు. అందుకు రైతులు అవగాహన కలిగి అందుబాటులో ఉండాలని అని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ .ఐ. జి .పి. ఓ .లు ఏడి .ఎస్.ఎల్.ఆర్ మండల సర్వేయర్, సర్పంచ్, వార్డ్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి
# ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం..

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- ఈ నెల 9 నుండి ఆన్లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలి.



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):** సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026-28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రెడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఫిబ్రవరి 28తో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను (ఒరిజినల్) జిల్లా పౌరసంబంధాల అధికారి కి సమర్పిం చాలన్నారు. యాజ మాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు మాత్రమే సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ **http://ipr.telangana.gov.in** ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఆన్ లైన్ దరఖాస్తులను ఫిబ్రవరి 9 నుండి సమర్పించాలని, అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలి..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఆదరించాలని, గెలుపుకు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5, 6 వార్డులు క్రిష్ణకాలనీ, యాదవ కాలనీలల్లో సీపీఐ, సీపీఐ(యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు గంగసరం శ్రీనివాస్, ఉడుత సరోజన రాయమల్లు ల గెలుపు కొరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఎర్రబెల్లి వరదరాజేశ్వర్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, ముఖ్య నాయకులు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీలతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీ లల్లో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడారు. భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని, కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు.

# హైదరాబాద్‌లో సెకండ్ తెలంగాణ సీడ్ ఫెస్టివల్



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 07(జనం సాక్షి) :** అన్మాసుపల్లి గ్రామం కడ్తాల్ మండలం రంగారెడ్డి జిల్లా హైదరాబాద్‌లో సెకండ్ తెలంగాణ సీడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక మరియు సాంప్రదాయ విత్తనాల ప్రదర్శనలు ఏర్పాటు చేయడంతో పాటు విత్తన పరిరక్షణ సహజ వ్యవసాయం వ్యవసాయ జీవవైవిధ్య పరిరక్షణపై నిపుణులచే వర్క్‌షాప్‌లు, ప్రసంగాలు నిర్వహిస్తున్నారు. రైతులు వ్యవసాయ నిపుణులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తి కనబరుస్తున్నారు. ఫిబ్రవరి 07న జరిగిన కార్యక్రమంలో ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,సంఘ వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన సాంప్రదాయ విత్తనాల ప్రదర్శనను సందర్శించి విత్తన సంరక్షణ అవసరాన్ని వివరించారు. స్థానిక విత్తనాల ప్రాధాన్యత సహజ సాగు విధానాల ప్రోత్సాహం ద్వారా రైతులకు అధిక లాభాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ ఉత్సవం ద్వారా రైతుల్లో స్వదేశీ విత్తనాలపై అవగాహన పెంపొందించి వ్యవసాయ జీవవైవిధ్యాన్ని కాపాడే దిశగా చైతన్యం కలిగించడం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# ఆస్తి కోసం పెంచిన తల్లి హత్యకు కుట్ర

- కొడుకు అరెస్టు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 6 (జనం సాక్షి):** ఆస్తి కోసం పెంచిన తల్లి హత్యకు కుట్ర పన్నిన కొడుకును పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆత్మకూరులోని ఎస్సీ కాలనీకి చెందిన సంగె ఈశ్వర శారద భర్త మొగిలి భార్యాభర్తలు. మొగిలికి మొదటి భార్య సంతానం సంగే రాజీవ్ ఉన్నాడు. తన తండ్రి తన సవతి తల్లి పేరు మీద ఎస్సి-కార్పొరేషన్ లో ఎకరం.1.10 గుంటల భూమి వచ్చినది. గత సం. క్రితం నిందితుని కూతురు పెళ్లి సమయం లో తన కు పసుపు కుంకుమల కింద 15 గుంటల భూమి ఇస్తాను అని చెప్పినారు. కానీ వారు ఇప్పటి వరకు కూడా ఇవ్వకపోవడంతో తన తల్లిని చంపితేనే అట్టి భూమి తనకు వస్తుంది అని నిర్ణయయించుకొని రెండు,మూడు రోజుల నుండి తనను చంపడానికి సమయంకోసం చూసి శుక్రవారం ఉదయం సుమారు 11.30 గంటల సమయాన ఇంటివద్ద ఎవరు లేని సమయం చూసి తన తల్లి సంగె ఈశ్వర ఇంటి వద్ద తన ఇంటి తాళం తీసున్న సమయం లో తన పథకం ప్రకారంగా సుమారు మూడు ఫీట్ల తెల్లని నవారు పట్టే తీసుకొని వచ్చి వెనుక నుండి తన మెడకు ఉరి బిగించి చంపాలనుకోగా తన ముక్కులో నుండి రక్తం రావడంతో తాను చనిపోయినదనుకొని తనను అక్కడే క్రిందపడేసి తనను చంపడానికి వాడిన నవారు పట్టేను అక్కడే దాచి పారిపోయినాడు. తనపై కేసు అయినదని తెలుస్కోనీ శనివారం రోజున పోలీస్ స్టేషన్ కి వచ్చి లొంగిపోయి పోలీస్ వారి ముందు నేరం ఒప్పుకోని తను సంగె ఈశ్వర ను చంపడానికి వాడిని నవారు పట్టే తన ఇంటివద్ద బాత్రూమ్ ప్రక్కన వున్నదని చెప్పి పోలీస్ వారిని అక్కడికి తీసుకొని వెళ్ళి చూపించగా అది తెలుపు రంగులో గల మూడు ఫీట్ల పొడవు, ఒక ఇంచు వెడల్పు గలదు. దానిని సీజ్ చేసి అట్టి నిందుతున్ని రిమాండ్ కు పంపించారు.

# ప్రతిపక్షాల తప్పుడు మాటలు నమ్మి మోసపోకండి

- రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణ వేణి




**నిర్మల్ రూరల్, ఫిబ్రవరి7(జనం సాక్షి) :** ప్రతిపక్షాల తప్పుడు మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం 24వ వార్డ్ గాంధీ చౌక్ లో కాంగ్రెస్ అభ్యర్థి మేడారం అపర్ణ ప్రదీప్ తరపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్షాల తప్పుడు మాటలతో ప్రజలు గందరగోళంలో పడవద్దని,కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆమె కోరారు. రెండేళ్ల కాలంలోనే పట్టణ లో చాలా అభివృద్ధి జరిగిందని,అధికార పార్టీ అభ్యర్థులు గెలిస్తే మరింత అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు లక్ష్మీ, వాసవి, గీత, నాయకులు, పట్టణ నాయుకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బెల్లంపల్లి హాస్టల్లో ఫుడ్ పాయిజన్

- సందర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత బాలికల వసతి గృహంలో శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ తో సుమారు 20 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించిన సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆస్పత్రికి చేరుకుని చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలికల ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. బాలికలకు అత్యుత్తమ వైద్యం అందించాలని, ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో ఫోన్‌లో మాట్లాడారు. పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కలెక్టర్ అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్, సబ్ కలెక్టర్ మనోజ్ వసతి గృహాన్ని సందర్శించి పరిస్థితులు, బాలికల ఆరోగ్య స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. వంటశాల, భోజన తయారీ విధానం, ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ ఘటనకు కారణమైన అంశాలపై పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బాలికల ఆరోగ్య భద్రతపై ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని అన్నారు. వసతి గృహాల్లో ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. బాధిత బాలికలకు ప్రభుత్వం తరఫున అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా ఘటనపై మాజీ ఎమ్మెల్యే స్పందించి చికిత్స పొందుతున్న బాలికలను పరామర్శించారు. బాలికలకు ధైర్యం అందించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆయన కోరారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఉన్నతాధికారులను కోరారు.

### ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎమ్మెల్సీ మల్క కొమరయ్య సీరియస్

బెల్లంపల్లి పట్టణంలోని సమీకృత వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య సీరియస్ అయ్యారు. విషయం తెలుసుకొని ఆయన శనివారం హుటాహుటిన బెల్లంపల్లి ప్రభుత్వ అస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు. బాధిత విద్యార్థినులతో మాట్లాడి ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆరా తీశారు. విద్యార్థినుల క్షేమ సమాచారం తెలుసుకొని, వారికి మెరుగైన వైద్యం అందించాలని అస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్స్ అస్పత్రి సిబ్బందిని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ ఘటనపై సబ్ కలెక్టర్ మనోజ్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిసారి గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొరవడుతోంది? అనే విషయాలపై పూర్తి స్థాయి విచారణ చేసి సమగ్ర రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఘటనకు బాధ్యులు ఎవరో నిగ్గు తేల్చి, ఇలాంటివి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజన్ ఎందుకు జరిగింది, విద్యార్థులు ఎలాంటి ఫుడ్ తీసుకోవడం వల్ల అస్వస్థతకు గురయ్యారో, ఇలా జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెల్త్ డైరెక్టర్ కు పంపాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడం బాధాకరం అన్నారు. ఇది పూర్తిగా గురుకులాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. పిల్లల ప్రాణాలంటే మీకు లెక్కలేదా? ఎన్నిసార్లు రిపీట్ అవుతాయని మండిపడ్డారు. గురుకులాలపై పర్యవేక్షణ లేకపోవడం వల్లే తరుచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

# మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల సర్వేలకు కేరాఫ్ 'జనంసాక్షి'

- 'జనంసాక్షి' క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా నిలుస్తూ. నిజాలను నిర్భయంగా రాయడంలో "జనంసాక్షి" పత్రిక కీలకపాత్ర పోషిస్తుందని. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు, శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో (జనంసాక్షి) పాలకుర్తి నియోజకవర్గ రిపోర్టర్ సలేంద్ర సోమన్న తో కలిసి జనంసాక్షి- 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాయడంలో ముందుంటూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా 'జనంసాక్షి' పత్రిక పనిచేస్తుందని అన్నారు, ప్రజల సమస్యలపై ప్రత్యేక కథనాలు ప్రచురించిందని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా సమస్యల పరిష్కారానికి మీడియా ద్వారా కృషి చేస్తూ, ఎన్నికల సర్వేలకు కేరాఫ్ గా ఉంటూ, ముందుగా తుది ఫలితాలను ప్రకటిస్తుందని గుర్తు చేశారు, జనం నాడీ పట్టడంలో జనంసాక్షి పత్రిక ముందుంటుందని కొనియాడారు, రాబోయే రోజుల్లో జనంసాక్షి దినపత్రిక, ఎలక్ట్రానిక్ మీడియా మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవో డి ఎస్ వెంకన్న. వర్ధన్నపేట ఏసిపి అంబటి నరసయ్య. చిట్యాల ఐలమ్మ మార్కెట్ చైర్పర్సన్ లావుడియా మంజుల. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి. ఎర్రబెల్లి రాఘవరావు, వీరమనేని యా కాంతరావు. మారం శ్రీనివాస్. కత్తుల నరేష్. నెమరుగొమ్ముల శ్రీనివాసరావు. కత్తుల నరేష్, కామారపు సునీల్, కత్తుల బిక్షపతి, సలేంద్ర సంపత్, మాదాసు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు


- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు బ్యూరో,ఫిబ్రవరి07(జనం సాక్షి):** 2వ సాధారణ మున్సిపాలిటీ ఎన్నికలు 2026 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు మున్సిపాలిటీకి 1వ సాధారణ ఎన్నికల లో మొత్తం 20 కౌన్సిల్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసి ఎంసి,ఎంసిసి,ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.18004257109 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**స్టేషన్ ఘన్ పూర్, ఫిబ్రవరి 07 (జనం సాక్షి) :** స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో 18కి 18 సీట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్టేషన్ఘన్పూర్ పార్టీపరిధిలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్లో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరు తో మభ్య పెట్టరా తప్ప పేదవారికి ఒక్క ఇల్లు ఇవ్వలేదని అన్నారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారు తప్ప పేద ప్రజలకు చేసింది ఏమీ లేదు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన మాట ప్రకారం స్టేషన్ ఘన్పూర్ ను మున్సిపాలిటీ చేశారని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రేవంత్ రెడ్డితో 50 కోట్ల నిధులు తీసుకు వచ్చారని అన్నారు. ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీ గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎంఎల్ఏ కడియం శ్రీహరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు స్కూల్ బస్ దగ్ధం

**చిట్యాల, ఫిబ్రవరి 07 (జనం సాక్షి):** మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన రైజింగ్ సన్ స్కూల్ బస్సు ఇంజన్లో సాంకేతిక లోపంతో దగ్ధమైంది. ఈ మేరకు శనివారం సాయంత్రం విద్యార్థులను వారి వారి గ్రామాలకు తీసుకెళ్తున్న క్రమంలో జూకల్ కెనాల్ సమీపంలోకి రాగానే బస్సు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే డ్రైవర్ అప్రమత్తమై విద్యార్థులను కిందకు దింపడంతో త్రుటిలో వారికి ప్రాణాపాయం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదం నుంచి విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో స్కూల్ యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## కోకో విభాగంలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి



**చిట్యాల, ఫిబ్రవరి 07( జనం సాక్షి):** మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల కళాశాలలో సీఎం కప్ ఆటల పోటీలలో భాగంగా కోకో విభాగంలో మండల స్థాయిలో ప్రదమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైన ఎయిత్ క్లాస్ అబ్బాయి భార్గవ తేజ ను శనివారం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ మేకల రమేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు సీల్డ్ బహుకరణ చేసి అభినందించారు అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, రాము, అశోక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాముల పరిశీలన



**వరంగల్ ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
08 ఫిబ్రవరి 2026

# జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు

**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కోర్టుకు వివిద కేసుల కోసం హజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం, డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి.మాధవి దేవి తెలిపారు. శనివారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం, మెడికల్ డిస్పెన్సరీని జస్టిస్ టి.మాధవి దేవి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ టి.మాధవి దేవి మాట్లాడుతూ జిల్లా కోర్టులో వివిద కేసులలో హాజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కొరకు కోర్టు



ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం

జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపీ డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి జూనియర్ సివిల్ జడ్జి ఎన్.అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమతా, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ న్యాయమూర్తిలతో బార్ అసోసియేషన్ అద్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ (పిఓ) (ఏపీఓ)లకు శిక్షణ కార్యక్రమం



**కల్లూరు, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** కల్లూరు మున్సిపాలిటీ సెకండరీ ఎలక్షన్ల భాగంగా పోలింగ్ స్టాఫ్ ప్రిసేడింగ్ ఆఫీసర్ ఏపీవో లకు శిక్షణ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలోని గవర్నమెంట్ హై స్కూల్‌లో మున్సిపల్ కమిషనర్ ఏం రామ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మాస్టర్ ట్రైనీ (టి ఓ టి)ల ద్వారా 98 మంది పిఓలు, ఏపీవోలు లకు శిక్షణ అందిచడం జరిగింది. ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు, బాధ్యతలు, సూచనలు, సలహాలు అందించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌ల వద్ద జరిగే పనులు, ఓటర్లకు సహాయం, రికార్డుల ఖచ్చితత్వం వంటి అంశాలపై అదేవిదంగా బ్యాలెట్ బాక్స్ లు ఉపయోగించే విధానాలపై శిక్షణ అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షణ అధికారి చలపతిరావు, ఎమ్మార్వో సాంబశివుడు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు మాస్టర్ ట్రైనిస్ మురళి మోహన్, చెన్నకేశవ రెడ్డి, సత్యం, ఎన్నికల స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా జరపాలి

- నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్



**దేవరకొండ, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** దేవరకొండ మున్సిపల్ పరిధిలో లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు ఓటు హక్కుల పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అథారిటీ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఆకస్మికతనికి చేపట్టారు. మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట ఆర్డిఓ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ , డీఎస్పీ శ్రీనివాస్రావు, సీఐ వెంకట్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు. ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలని అన్నారు, ఎలాంటి పొరపాటు ఆస్కారం ఇవ్వద్దని అన్నారు.

## జేఎన్‌టీయూహెచ్‌లో ఖమ్మం యువతికి ఎంబీఏ గోల్డ్ మెడల్

- కుటుంబం, ఉద్యోగం, మాతృత్వం మధ్య అపూర్వ విజయం

**ఖమ్మం, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లాకు చెందిన పుచ్చకాయల స్పందన జేఎన్‌టీయూహెచ్, హైదరాబాద్‌లో ఎంబీఏ గోల్డ్ మెడల్ సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. శుక్రవారం జేఎన్‌టీయూహెచ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమెకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అరబిందో ఫార్మా లిమిటెడ్ హోల్ టైమ్ డైరెక్టర్ మెట్టు మదన్ రెడ్డి, జేఎన్‌టీయూహెచ్ వైస్ చాన్సలర్ డా. కిషన్ కుమార్ రెడ్డి ప్రదానం చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన పుచ్చకాయల ప్రభాకర్– విజయలక్ష్మి దంపతుల కుమార్తె అయిన స్పందన, ప్రస్తుతం ప్రముఖ ఐటీ సంస్థ క్యాప్‌జెమినీ లో డెలివరీ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ, వివాహానంతరం కూడా ఉన్నత విద్యపై ఆసక్తితో జేఎన్‌టీయూహెచ్‌లో ఎంబీఏ చదివి కాలేజీ టాపర్‌గా నిలిచి విశ్వవిద్యాలయ గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నారు. ప్రముఖ విద్యావేత్త, బ్రెయిన్‌ఫీడ్ ఎడ్యుకేషనల్ సంస్థ సీఈఓ కాకాని వీర




బ్రహ్మం కుటుంబంతో ఆమె వివాహం జరిగింది. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు చూసుకుంటూనే చదువును కొనసాగించి ఈ ఘనత సాధించడం విశేషం. ఈ విజయానికి ఆమె తల్లిదండ్రులు, మామగ కాకాని వీర బ్రహ్మం, అత్త కాకాని పద్మజ ప్రోత్సాహం, సహకారం ప్రధాన కారణమని స్పందన తెలిపారు. స్పందన విజయం మహిళలకు స్ఫూర్తిదాయకమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభమైన డయాలసిస్ సేవలు



**మధిర, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మధిర ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన లిణజణజ కిడ్నీ కేర్ డయాలసిస్ కేంద్రంలో సేవలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభంతో కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమానికి మెడికల్ సూపరింటెండెంట్ కె. అనిల్ కుమార్ డా. మల్లికార్జున్ రావు (వీణ) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్రా కే. రాఘవేంద్ర రావు, డయాలసిస్ కేంద్రం ఇన్‌చార్జ్ కే. వంశీ, రీజినల్ మేనేజర్ డి. శ్రీనివాస్ రావుతో పాటు ఆసుపత్రి వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ డయాలసిస్ కేంద్రం ప్రారంభం వల్ల మధిర పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సమయానుకూలంగా, విశ్వసనీయమైన వైద్య సేవలు అందనున్నాయని అధికారులు తెలిపారు. అలాగే మహిళలకు సంబంధించి గైనకాలజిస్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నారని, అవసరమైన శస్త్ర చికిత్సలు కాన్పులు చేస్తున్నట్లు వైద్యాధికారి అనిల్ కుమార్ తెలిపారు. పూర్తిస్థాయిలో ఆరోగ్య సేవలు ఆసుపత్రికి వచ్చే వారికి అందించడం జరుగుతున్నదని ప్రభుత్వాసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

- సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్



**సూర్యాపేట ప్రతినిధి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కుడకుడ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆటంకాలు కలిగించిన వ్యక్తులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఐదు లక్షల రూపాయలు పూచికత్తు ఉందని, దానిని అతిక్రమిస్తే 5 లక్షల రూపాయలతో పాటు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, రూరల్ సిఐలతో పాటు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవీనగర్‌లో దొంగతనం..

- చేదించిన ఉప్పల్ పోలీసులు

**ఉప్పల్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** రామంతాపూర్ పరిధిలోని వాసవీనగర్ ప్రాంతంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును ఉప్పల్ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఉప్పల్ ఏసీపీ శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. నిందితుడు పాత నేరస్థుడని, అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ఇంట్లోకి చొరబడి దొంగతనానికి పాల్పడ్డాడని తెలిపారు. దొంగతనం జరిగిన సమాచారం అందగానే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అతని వద్ద నుంచి బంగారం, పాడె నగలు, నగదు సహా దొంగతనానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఉప్పల్ పోలీసులు సూచించారు.

## సమ్మెను జయప్రదం చేయండి

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఫిబ్రవరి 12 నాడు జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని హమాలి కార్మిక సంఘం సిఐటియు అనుబంధం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయంలో గిర్దావర్ బలరాంకి వినతిపత్రం అందజేయడం జరిగిందని సిఐటియు మండల కార్యదర్శి చింతల నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌర సరఫరాల సంస్థల్లో అమలు అవుతున్న రేట్లను ఇతర సౌకర్యాలను హమాలీలకు వర్తింపచేయాలి హమాలీలకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి. హమాలి కార్మికులకు చేనేత, బీడీ, గీతా కార్మికులకు ఇస్తున్నట్టుగా హమాలి కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు.



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. హమాలి కార్మికులకు ఎగుమతి దిగుమతి 2026 2027 సంవత్సరాలకు సంబంధించి నూతన రేటు 40 రూపాయలకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మిక సంఘం అధ్యక్షులు ఎండి జాంగిర్, హమాలి సంఘం నాయకులు అర్జున్, సైదులు, నిరంజన్, వెంకటయ్య, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి




**దేవరకొండ, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని వారు ఆకస్మిక తనిఖీ చెప్పాటారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల పనితీరు, అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా బయోమెట్రిక్ ద్వారా అటెండెన్స్, అంబులెన్స్ సేవలపై ఆరా తీశారు. స్కానింగ్, టెస్టులు ఇతర ల్యాబ్ పరికరాలు, యంత్రాల పనితీరును తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని వార్డులను తిరిగి రోగులు, ఇన్ పేషంట్లతో మాట్లాడి వారి కేస్ షీట్లు, రిపోర్టులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలతో పాటు వైద్యులు, సిబ్బంది సమయపాలన, డైట్ ఇతర సేవలను అడిగి వాకబు చేశారు. ఆర్డిఓ తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్. రవి ప్రకాష్, వైద్యులు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## జర్నలిస్టులపై దాడి అనాగరికమైన చర్య



**కోదాడ, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా డబ్బు పంపిణీ జరుగుతున్న దృశ్యాలను వీడియోల రూపంలో చిత్రీకరిస్తున్న జర్నలిస్టులపై అభ్యర్థుల అనుచరులు దాడికి పాల్పడిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యాలను ప్రజల ముందుకు తీసుకురావాలనే ఉద్దేశంతో జర్నలిస్టులు వీడియోలు తీస్తుండగా, అడ్డుకునేందుకు కొందరు దుండగులు దాడి చేసి భయభ్రాంతులకు గురిచేశారు. ఈ దాడిలో పలువురు జర్నలిస్టులు గాయపడినట్లు సమాచారం. ఈ ఘటనకు నిరసనగా బాధిత జర్నలిస్టులు కోదాడ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యానికి ముప్పు అని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల వేళ జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను సహించబోమని జర్నలిస్టు సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

## సబ్ స్టేషన్ పనులను పరిశీలించిన ప్రాజెక్ట్ డైరెక్టర్

**మల్దకల్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మండల పరిధిలోనికుర్తిరావులచెరువు గ్రామంలో నూతనంగా చేపడుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులను ప్రాజెక్టు డైరెక్టర్ శివాజీ పరిశీలించారు. గద్వాల పర్యటనలో భాగంగా శనివారం సబ్ స్టేషన్ పనులు పరిశీలించి అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రైతుల సమస్యలను కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నుండి ఎన్ని గ్రామాలకు మూడు గ్రామాలకుసరఫరా అవుతుందని తెలుసుకున్నారు. మూడు గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఆపరేషన్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, డిఈ ఆపరేషన్ రవి ప్రకాష్, ఏడిఈ సుధీర్ రెడ్డి, ఏడిఈ



ఆపరేషన్ నీలి గోవింద్, ఏఈలు బాలస్వామి చెన్నయ్య, రాజేష్, కాంట్రాక్టర్ రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే భావి పౌరులకు బంగారు భవిష్యత్



**కామేపల్లి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** విద్యతోనే భావి భారత పౌరులకు బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుందని మండల విద్యాశాఖ అధికారి జి వెంకట్ అన్నారు. ముచ్చర్ల- జస్తిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరమైన ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లను గ్రామానికి చెందిన తిరుమల సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ చల్లా తిరుమల్ రావు వితరణగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గాదే రాంబాబు, మల్లెంపాటి శ్రీనివాసరావు, కోలా వెంకటేశ్వర్లు, గాడేపల్లి నరసయ్య, రేగళ్ల శ్రీరామ్, చల్లా సాయికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం రమాబాయి అంబేడ్కర్

**భువనగిరి, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి 128వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7, 1898న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా, వానంద్ గ్రామంలో జన్మించారు. ఆమె తండ్రి భికు ధోత్రే (వాలంకర్) ఒక కూలీగా పనిచేసేవారు. 1906లో సంవత్సరంలో 9 ఏళ్ల వయసులో, అప్పుడు 15 ఏళ్ల వయసున్న భీమ్‌రావ్ అంబేద్కర్‌తో ఆమె వివాహం జరిగింది. అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, రమాబాయి ఎన్నో ఆర్థిక ఇబ్బందులను అనుభవించి కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. వారి ఐదుగురు సంతానంలో నలుగురు (ఒక కుమార్తె, ముగ్గురు కుమారులు) చిన్నప్పుడే మరణించినా, ఆమె ఆ దుఃఖాన్ని భరిస్తూ అంబేద్కర్ ఆశయాలకు వెన్నుదన్నుగా నిలిచారు. మహిళలోకం రమాబాయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి ప్రతి పురుషుడు మహిళా సేవలను అర్థం చేసుకొని తగిన అవకాశాలను కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ బర్రె సుదర్శన్, సురుపంగా శివలింగం, కొడారి వెంకటేష్, పల్లార్ల వెంకటేశం, బాణోత్



భాస్కర్ నాయక్, నల్ల కృష్ణ, శాగా రాజీవ్ ,బర్రె వరుణ్, బుశపక దినేష్, ఎండీ సాధిక్ ,ఇటుకల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ఆస్ట్రేలియా మార్కెట్లోకి రిలయన్స్

### గుడ్‌నెస్ గ్రూప్‌లో మెజారిటీ వాటా

దిల్లీ: కాంపాతో దేశీయ శీతలపానీయాల మార్కెట్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రిలయన్స్.. కొత్త మార్కెట్లలోకీ ప్రవేశిస్తోంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియాకు చెందిన గుడ్‌నెస్ గ్రూప్ గ్లోబల్ పీటీవై లిమిటెడ్‌లో రిలయన్స్‌కు చెందిన ఎఫ్‌ఎంసీజీ విభాగం రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మెజారిటీ వాటా దక్కించుకుంది. జీజీజీ గ్రూప్‌నకు చెందిన బెటర్ ఫర్ యూ బేవరేజెస్ వ్యాపారాన్ని దక్కించుకోవడం ద్వారా ఆస్ట్రేలియా మార్కెట్‌లోకీ ఎంట్రీ ఇవ్వనుంది. ఈ వ్యూహాత్మక ఒప్పందంలో భాగంగా గుడ్‌నెస్ గ్రూప్‌నకు చెందిన హెల్త్ డ్రింక్ నెక్స్‌బా, ఆస్ట్రేలియన్ క్రికెటర్ ప్యాట్ కమిన్స్‌తో కలిసి రూపొందించిన పేస్ హైడ్రేషన్ బ్రాండ్‌ను భారత్‌కు రిలయన్స్ పరిచయం చేయనుంది. ఈ డీల్‌కు సంబంధించి ఆర్థిక వివరాలేవీ వెల్లడికాలేదు. భారత్ సహా ప్రపంచ దేశాల్లో ఎఫ్‌ఎంసీజీ ప్లేయర్‌గా అవతరించాలన్న రిలయన్స్ లక్ష్యాన్ని ఈ డీల్ ద్వారా మరింత బలోపేతం చేయనుంది.ప్రస్తుతం హెల్తీ బేవరేజెస్‌లో రస్‌కిక్, సన్‌కిక్ జ్యూస్‌లతో పాటు జీరో సుగర్ కార్బోనేటెడ్ సాఫ్ట్ డ్రింక్స్‌ను రిలయన్స్ యూఏఈ, ఖతార్, ఒమన్, బహ్రెయిన్, నేపాల్, శ్రీలంక వంటి దేశాల్లో విక్రయిస్తోంది. తన సాఫ్ట్ డ్రింక్ బ్రాండ్ కాంపాను కూడా మరిన్ని మార్కెట్‌లకు పరిచయం చేస్తోంది. రిలయన్స్‌కు ఉన్న సప్లయ్ చైన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ సాయంతో గుడ్‌నెస్ గ్రూప్ గ్లోబ్‌కు చెందిన సాఫ్ట్ డ్రింకులను కూడా భారత్ సహా ఇతర కొత్త మార్కెట్లకు విస్తరిస్తామని ఆర్‌సీపీఎల్ డైరెక్టర్ టీ కృష్ణ కుమార్ పేర్కొన్నారు. సిడ్నీకి చెందిన గుడ్‌నెస్ గ్రూప్ ఆస్ట్రేలియా సహా 21 మార్కెట్లలో శీతల పానీయాలను విక్రయిస్తోంది.



# దిల్లీ విమానాశ్రయంలో ఎయిరిండియా కొత్త లాంజ్

**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీలోని విమానాశ్రయంలో కొత్త లాంజ్‌ను టాటా గ్రూప్ సంస్థ ఎయిరిండియా ప్రారంభించింది. శాన్‌ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, ఇతర నగరాల్లో కూడా సంస్థ కొత్త లాంజ్‌లను ప్రారంభిస్తోంది. దిల్లీలో 16,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో మహారాజా లాంజ్‌ను ఎయిరిండియా ఏర్పాటు చేసింది. బిజినెస్, ఫస్ట్ క్లాస్ తరగతులకు చెందిన దాదాపు 300 మంది అతిథులు ఒకే సమయంలో ఇక్కడ సేవలు పొందొచ్చు. ఈ ఏడాది కంపెనీకి చాలా కీలకమైనదని, పలుకొత్త మార్పులు చూడనున్నట్లు కంపెనీ సీఈఓ క్యాంబెల్ విల్సన్ తెలిపారు. ఈ ఏడాది చివరికల్లా సగానికి పైగా తమ వైడ్-బాడీ విమానాలను కొత్త ప్రమాణాలకు నవీకరించడం పూర్తవుతుందన్నారు. మిగతా విమానాల అప్‌గ్రేడ్ ప్రక్రియ పూర్తి కావడానికి మరో 18-24 నెలల సమయం పట్టొచ్చని వివరించారు. 'ప్రస్తుతం ఎయిరిండియాలో మార్పుల ప్రక్రియ, క్రికెట్ టెస్టు మ్యాచ్‌లో అయిదో రోజు ఉదయం మాదిరిగా ఉంద'ని క్యాంబెల్ పేర్కొన్నారు. మ్యాచ్ ఫలితం అయిదోరోజు సాయంత్రం తేలుతుంది..

# ఐటీసీ, బ్యాంకు షేర్లు నడిపించాయ్

**న్యూఢిల్లీ:** ఐటీసీ, బ్యాంకుల షేర్లు రాణించడంతో, శుక్రవారం దేశీయ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచడం మార్కెట్లపై ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి 36 పైసలు తగ్గి 90.70 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 1.20% లాభంతో 68.34 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బీఎస్‌ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.61,000 కోట్లు పెరిగి రూ.467.31 లక్షల కోట్ల (5.17 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది. సెన్సెక్స్ ఉదయం 64 పాయింట్ల (క్రితం ముగింపు 83,313.93) లాభంతో 83,249.32 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆరంభ ట్రేడింగ్‌లో 82,925.35 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ, ఆఖర్లో కొనుగోళ్లతో బలంగా పుంజుకుంది. ఒకదశలో 83,612.12 దగ్గర గరిష్ఠాన్ని నమోదుచేసినా, చివరకు 266.47 పాయింట్ల లాభంతో 83,580.40 వద్ద ముగిసింది. నిఫ్టీ 50.90 పాయింట్లు పెరిగి 25,693.70 దగ్గర స్థిరపడింది. సెన్సెక్స్ 30 షేర్లలో 17 మెరిశాయి. ఐటీసీ 5.09%, కోటక్ బ్యాంక్ 3.35%, హెచ్‌యూఎల్ 2.96%, భారతీ ఎయిర్‌టెల్ 2.32%, బజాజ్ ఫైనాన్స్ 1.76%, పవర్‌గ్రిడ్ 1.26%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.17%, టైటన్ 1.07% లాభపడ్డాయి. టీసీఎస్ 1.69%, అదానీ పోర్ట్స్ 1.32%, ఏషియన్ పెయింట్స్ 1.21%, ఎటర్నల్ 1.20%, హెచ్‌సీఎల్ టెక్ 0.95% నష్టపోయాయి. ఐటీ షేర్లలో కొనసాగిన నష్టాలు: కృత్రిమ మేధ కొత్త టూల్స్ వల్ల సాఫ్ట్‌వేర్ సంస్థలకు ఇబ్బంది అనే ఆందోళనల నేపథ్యంలో, ఐటీ షేర్లలో నష్టాలు కొనసాగాయి. బీఎస్‌ఈలో హెగ్జావేర్ టెక్నాలజీస్ 4.14%, ఎల్‌టీఐ మైండ్‌ట్రీ 2.26%, పర్సిస్టెంట్ 2.24%, టీసీఎస్ 1.69%, టెక్ మహీంద్రా 1.69%, విప్రో 1.14%, ఇన్ఫోసిస్ 0.85% చొప్పున నీరసపడ్డాయి. డిసెంబరు త్రైమాసిక లాభం 17% పెరగడంతో ఎల్‌ఐసీ షేరు 7.26% పరుగులు తీసి రూ.901.50 వద్ద ముగిసింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.38,614.11 కోట్లు పెరిగి రూ.5.70 లక్షల కోట్లకు చేరింది. మెరుగైన త్రైమాసిక ఫలితాలతో, ఎంఆర్‌ఎఫ్ షేరు 8.57% దూసుకెళ్లి రూ.1,46,495.05 వద్ద ముగిసింది. సికెల్ సెల్ వ్యాధి చికిత్సలో వాడే ఔషధం డెసిడుస్టాట్‌కు అమెరికా ఔషధ నియంత్రణ సంస్థ నుంచి ఆర్ఫన్ డ్రగ్ హోదా లభించిందని జైడస్ లైఫ్‌సైన్సెస్ తెలిపింది.



**తాజా గరిష్ఠానికి ఫారెక్స్ నిల్వలు**


మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు జనవరి 30తో ముగిసిన వారానికి 14.361 బి.డాలర్లు (దాదాపు రూ.1.29 లక్షల కోట్లు) పెరిగి తాజా జీవనకాల గరిష్ఠమైన 723.774 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.65.13 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) తెలిపింది. అంతక్రితం వారం ఫారెక్స్ నిల్వలు 8.053 బి.డాలర్లు అధికమై 709.413 బి.డాలర్లుగా నమోదయ్యాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 493 మిలియన్ డాలర్లు తగ్గి 562.392 బి.డాలర్లకు చేరాయి. పసిడి నిల్వల విలువ 14.595 బి.డాలర్లు పెరిగి 137.683 బి.డాలర్లకు చేరింది.




# అదరగొట్టిన ఎస్‌బీఐ

### నికర లాభం రూ.21,317 కోట్లు

**న్యూఢిల్లీ:** ప్రభుత్వరంగ బ్యాంక్ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్రైమాసిక ఫలితాల్లో అదరగొట్టింది. 2025-26 ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.21,317 కోట్ల నికర లాభాన్ని బ్యాంక్ ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.18,853 కోట్ల నికర లాభంతో పోలిస్తే 13.06 శాతం వృద్ధి నమోదైంది. స్టాండలోన్ ప్రాతిపదికన బ్యాంక్ లాభంలో 24 శాతం వృద్ధి నమోదైంది. గతేడాది రూ.16,891.44 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ ఏడాది రూ.21,028.15 కోట్లకు చేరింది. ఎస్‌బీఐకి ఇప్పటి వరకు ఇదే అత్యధిక లాభం కావడం గమనార్హం. రుణాల్లో మెరుగైన వృద్ధి నమోదు కావడంతో నికర లాభం భారీ స్థాయిలో పెరిగింది. స్టాండలోన్ ప్రాతిపదికన బ్యాంక్ మొత్తం ఆదాయం 9.7 శాతం వృద్ధితో రూ.1,28,467.39 కోట్ల నుంచి రూ.1,40,914.65 కోట్లకు పెరిగింది. మొత్తంగా ఖర్చులు 1,04,917 కోట్ల నుంచి రూ.1,08,052 కోట్లకు చేరాయి. 2025 డిసెంబర్ 31 నాటికి స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి మొత్తం రుణాల్లో 1.57 శాతంగా ఉంది.




# మళ్లీ ధరలు పెంచక తప్పదేమో

### ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్

**బల్బీర్ సింగ్ ధిల్లాన్, వీవీ రాజేంద్రప్రసాద్, వికాస్ చౌదరి**

హైదరాబాద్: వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ) తగ్గింపు రూపేణ కార్ల కొనుగోలుదార్లకు ప్రయోజనం కలిగిందని.. అయితే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ సుమారు 19% క్షీణించిన నేపథ్యంలో, కార్ల ధరలను పెంచక తప్పడం లేదని ఆడి ఇండియా బ్రాండ్ డైరెక్టర్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ అన్నారు. దీని ప్రభావంతో రాబోయే కొన్ని నెలల్లో మరోసారి ధరల పెంపు నిర్ణయం తీసుకోవాల్సి రావచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆడి గ్లోబల్ ప్రోగ్రెసివ్ కాన్సెప్ట్ షోరూంను వీవీసీ మోటార్స్ ఛైర్మన్ వీవీ రాజేంద్రప్రసాద్, వీవీసీ ఆడి హైదరాబాద్ సెంట్రల్ డీలర్ ప్రిన్సిపల్ వికాస్ చౌదరితో కలిసి ప్రారంభించిన ధిల్లాన్ మాట్లాడారు. ఏడాది కాలంలో కార్ల ధరలను 4-5% పెంచినట్లు గుర్తు చేశారు. అయినా కూడా కరెన్సీ విలువ రూపేణ తయారీ వ్యయం పెరుగుతున్నందునే, మరోసారి పెంచక తప్పదన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 30 షోరూములు, సర్వీస్ సెంటర్లతో కలిసి 67 టచ్ పాయింట్లు ఉన్నాయని తెలిపారు. కొత్త ప్రాంతాలకు విస్తరించేటప్పుడు ముందుగా వర్క్‌షాప్‌లు, ఆడి అప్రూవ్డ్ ప్లస్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ గిరాకీ పెరిగాక షోరూములు నెలకొల్పాలన్నది తమ వ్యూహమని వివరించారు. దేశంలో లగ్జరీ కార్లు ఏడాదికి 51,000 అమ్ముడవుతున్నాయని.. ఐటీ రంగంలోని ఒడిదుడుకులను, స్థిరాస్తి-రిటెయిల్ రంగాల వృద్ధి భర్తీ చేస్తోందని ఆయన విశ్లేషించారు. గత ఏడాదిలో మొత్తం 4510 ఆడి కార్లు విక్రయించినట్లు తెలిపారు. త్వరలోనే దేశీయ మార్కెట్లోకి ఒక కొత్త స్పోర్ట్స్ కారుతో పాటు, మరో విద్యుత్ మోడల్ విడుదల చేసే ప్రణాళికలు ఉన్నట్లు పేర్కొన్నారు.



# బ్యాంకు ఖాతాదార్లకు ఆర్‌బీఐ ఊరట

- చిన్న ఎన్‌బీఎఫ్‌సీలకు రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపు
- భవిష్యత్తులో తగ్గొచ్చన్న సంకేతాలు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆరోది, చివరిది అయిన ద్వైమాసిక పరపతి విధాన సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) తన కీలక రేట్లను యథాతథంగా కొనసాగించింది. డిజిటల్ మోసాల బారిని పడిన వారికి పరిహారం; సూక్ష్మ- చిన్న, మధ్య తరహా కంపెనీ (ఎంఎస్‌ఎంఈ)లకు హామీ లేని రుణ మొత్తం పెంపు వంటి కీలక ప్రకటనలు చేసింది.

**అంతర్జాతీయ అనిశ్చితులు పెరిగినా..**

అమెరికా-ఐరోపాతో వాణిజ్య ఒప్పందం వల్ల ఆర్థిక వ్యవస్థకు సానుకూలతలు వస్తున్నాయని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.

**రెపో రేటు 5.25% వద్దే**

రెపో రేటు (బ్యాంకులకు ఆర్‌బీఐ ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీ రేటు)ను 5.25% వద్దే కొనసాగించాలని ఆరుగురు సభ్యులున్న పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) ఏకగ్రీవంగా నిర్ణయించింది. వాణిజ్య ఒప్పందాల వల్ల వృద్ధిపై ఆందోళనలు శాంతించడం ఇందుకు నేపథ్యం. 'తటస్థ' విధాన ధోరణిని కొనసాగించినందున, కీలక రేట్లు తక్కువ స్థాయిల్లోనే ఉంటాయన్న సంకేతాలిచ్చింది. 2025 ఫిబ్రవరి తర్వాత మొత్తం 1.25% మేర రేట్లను ఆర్‌బీఐ తగ్గించింది. డిసెంబరు సమీక్షలో 25 బేసిస్ పాయింట్లు కోతవేసిన సంగతి తెలిసిందే.

**ద్రవ్యోల్బణ, వృద్ధి అంచనాల పెంపు:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనా (2%)ను, 2.1 శాతానికి ఆర్‌బీఐ సవరించింది. ఆర్‌బీఐ లక్ష్యిత 4% కంటే ఇది బాగా తక్కువే. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి, రెండో త్రైమాసికాల్లో ద్రవ్యోల్బణం వరుసగా 4%, 4.2 శాతంగా ఉండొచ్చని పేర్కొంది. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రథమార్థానికి వృద్ధి అంచనాను 6.75% నుంచి 6.95 శాతానికి సవరించింది. (2026-27 తొలి త్రైమాసికానికి 6.7%, రెండో త్రైమాసికానికి 6.8% ఉండొచ్చని పేర్కొంది) పూర్తి ఆర్థికానికి అంచనాను ఇవ్వలేదు. సవరించిన జీడీపీ ప్రాతిపదిక సిరీస్ విడుదల అనంతరం, ఏప్రిల్ సమావేశంలో 2026-27 అంచనాలు ఇవ్వనుంది.

**ఓటీపీ చెప్పి మోసపోయినా..**

డిజిటల్ ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో, బ్యాంకింగ్ వినియోగదార్లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) గొప్ప ఉపశమనాన్ని ప్రకటించింది. ఒక మోసపూరిత లావాదేవీకి రూ.25,000 వరకు పరిహారాన్ని అందించనుంది. మోసగాళ్లకు వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) ఇవ్వడం ద్వారా, డబ్బులు పోగొట్టుకున్న వారికీ ఈ పరిహారం అందుతుందని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.రూ.85,000 కోట్ల డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్(డీఈఏ) ఫండ్ నుంచి బ్యాంకు ఖాతాదార్లకు ఈ పరిహారం ఇవ్వనున్నారు.జీవితంలో ఒకసారే: 'మోసపోయిన వ్యక్తి డబ్బులు పోగొట్టుకున్న పక్షంలో, ఎటువంటి ప్రశ్నలూ అడక్కుండా రూ.25,000 చెల్లిస్తాం. అయితే ఆ లావాదేవీ దురుద్దేశంతో కూడుకున్నది కాకుండా ఉండాలి' అని మల్హోత్రా అన్నారు. ఒక వేళ మోసం రూ.25,000లోపే జరిగితే అందులో 15% మొత్తం బాధితులే భరించాల్సి ఉంటుంది. అంటే ఎక్కువమొత్తం మోసపోయిన వారికే, గరిష్ఠంగా రూ.25,000 అందుతుంది. ఒక వినియోగదారుకు జీవితకాలంలో ఒకసారి మాత్రమే ఈ పరిహారం అందుతుంది. ఎటువంటి దురుద్దేశంలేదని నిరూపించుకోవాల్సి ఉంటుంది. త్వరలోనే దీనిపై ప్రజల చర్చ కోసం 'ముసాయిదా మార్గదర్శకాలను' ఆర్‌బీఐ విడుదల చేయనుంది. మోసాలను అరికట్టడానికి అదనపు భద్రతా టూల్స్‌తో ఆర్‌బీఐ ముందుకొస్తుందనీ మల్హోత్రా ప్రకటించారు. సీనియర్ సిటిజన్లకు అదనపు అథెంటికేషన్‌ను తీసుకురావడం ద్వారా భద్రతను పెంచనున్నట్లు తెలిపారు.



**మిస్‌సెల్లింగ్‌పై కొరడా**

ఆర్థిక ఉత్పత్తులను కానీ, సేవలను కానీ అనైతిక పద్ధతుల్లో/సలహాలతో అంటగట్టడం (మిస్‌సెల్లింగ్) వల్ల వినియోగదార్లతో పాటు సంస్థలూ ఇబ్బంది పడుతున్నాయని మల్హోత్రా పేర్కొన్నారు. బ్యాంకు కౌంటర్ల వద్ద విక్రయిస్తున్న థర్డ్ పార్టీ ఉత్పత్తులు, సేవలు.. ఆయా వినియోగదార్ల అవసరాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. వ్యక్తిగత క్లయింట్ల రిస్క్ ఆధారంగా అవి ఉండాలన్నారు. ఆర్థిక ఉత్పత్తులు, సేవల వ్యాపార ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలపై నియంత్రిత సంస్థ(ఆర్‌ఈలు)లకు విస్తృత స్థాయిలో నిబంధనలు జారీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వీటిపైనా ముసాయిదా మార్గదర్శకాలు వస్తాయన్నారు.రికవరీ ఏజెంట్ల వాడకంపైనా సమీక్షించనున్నారు. ఇందుకూ ముసాయిదా మార్గదర్శకాలు రానున్నాయి.

**ఎమ్ఎస్ఎమ్ఈలకు రెట్టింపు రుణం**

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు.. ఎమ్ఎస్ఎమ్ఈలకు హామీ లేకుండా ఇచ్చే రుణ మొత్తాన్ని ప్రస్తుత రూ.10 లక్షల నుంచి రెట్టింపు చేసి రూ.20 లక్షలకు చేర్చుతున్నట్లు మల్హోత్రా ప్రకటించారు. ఎవరికి వర్తిస్తాయంటే: ఎమ్ఎస్ఈ రుణస్వీకర్తలకు 2026 ఏప్రిల్ 1, ఆ తర్వాత మంజూరయ్యే, రెన్యూవల్ అయ్యే అన్ని రుణాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

**బిజినెస్ కరెస్పాండెట్లపై త్వరలో ముసాయిదా మార్గదర్శకాలు**

ఆర్థిక సేవలను అందరికీ అందించడంలో కీలకంగా ఉన్న బిజినెస్ కరెస్పాండెట్ల(బీసీ) కార్యకలాపాలను విస్తృత స్థాయిలో పరిశీలించే నిమిత్తం ఆర్‌బీఐ, ఆర్థిక సేవల విభాగం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, ద నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(నాబార్డ్)లోని అధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు మల్హోత్రా తెలిపారు. వారి సామర్థ్యాన్ని మరింత పెంచేలా ఈ కమిటీ సిఫారసులు ఇచ్చిందనీ, వీటి ఆధారంగా సవరణ మార్గదర్శకాలను చర్చల నిమిత్తం త్వరలో విడుదల చేస్తామన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్(కేసీసీ) నిబంధనల సవరణ పైనా ముసాయిదా విడుదలవుతుంది.

**రూ.1,000 కోట్ల కంటే తక్కువ ఆస్తులుంటే..**

రూ.1,000 కోట్ల కంటే తక్కువ ఆస్తులు ఉండి, ఎటువంటి పబ్లిక్ నిధులూ పొందని చిన్నపాటి బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ(ఎన్‌బీఎఫ్‌సీ)లకు తప్పనిసరి రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపు లభిస్తుందని ఆర్‌బీఐ తెలిపింది. ప్రజల నిధులు ఉపయోగించని, కస్టమర్ ఇంటర్‌ఫేస్ లేని ఎన్‌బీఎఫ్‌సీలకు నియంత్రణల పరంగా సడలింపులివ్వడం కోసం 'స్కేల్ బేస్డ్ రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్' తీసుకొచ్చినట్లు వివరించింది. వీటికి తక్కువ వ్యవస్థాగత నష్టభయం ఉన్నందునే, రిజిస్ట్రేషన్ నుంచి మినహాయింపుస్తామని తెలిపింది. త్వరలోనే ముసాయిదా మార్గదర్శకాలు ఆవిష్కరిస్తామంది. 1,000 కంటే ఎక్కువ శాఖలు తెరవడానికి కొన్ని ఎన్‌బీఎఫ్‌సీలు, ముందస్తు అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధననూ పక్కన పెట్టనున్నారు.

**రీట్స్‌కు బ్యాంకుల రుణాలు?**

రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్(రీట్స్)కు రుణాలిచ్చేందుకు బ్యాంకులను అనుమతించాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. తద్వారా స్థిరాస్తి రంగానికి నగదు సరఫరాను బలోపేతం చేస్తారు. ఈ క్రమంలో కొన్ని భద్రతా చర్యలను తీసుకుంటారు. స్థిరాస్తుల నేరుగా కొనకుండా, వాటి ద్వారా వచ్చే ఆదాయంలో వాటాలు పొందేలా మదుపర్లకు వీలుకల్పించేవే రీట్స్. రీట్స్ తరహాలోనే ఇన్విట్స్(ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్)కున్న ప్రస్తుత మార్గదర్శకాలను సమన్వయపరచనున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది.ప్రస్తుతం దేశంలో 5 లిస్టెడ్ రీట్స్ ఉన్నాయి. అవి.. బ్రూక్‌ఫీల్డ్ ఇండియా రియల్ ఎస్టేట్ ట్రస్ట్, ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్, మైండ్‌స్పేస్ బిజినెస్ పార్క్స్ రీట్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్, నాలెడ్జ్ రియాల్టీ ట్రస్ట్.

**'పసిడి రుణాలపై ఆందోళన లేదు'**

పసిడి ధరలు తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవుతున్నా.. పసిడి తనఖా రుణాలపై ఎటువంటి ఆందోళనా లేదని, తాము చాలా సౌకర్యవంతంగా ఉన్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. కొన్ని రుణ పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాక ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది. తనఖా పెట్టే పసిడి విలువలో ఇస్తున్న రుణ విలువ(లోన్ టు వేల్యూ-ఎల్‌టీవీ), పరిశ్రమ నిబంధనల కంటే చాలా తక్కువగా ఉండటమే ఇందుకు కారణమంది.

**డిసెంబరుతో పోలిస్తే ఇపుడే మెరుగు:**

'డిసెంబరు నాటి ఆర్థిక పరిస్థితులతో పోలిస్తే ఇపుడే మెరుగ్గా ఉన్నాం. ద్రవ్యోల్బణం అలానే ఉన్నా, వృద్ధి విషయంలో ముందడుగు వేశామ'ని సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు.

**మరింత కాలం తక్కువ స్థాయుల్లోనే వడ్డీ రేట్లు**

'దీర్ఘకాలం పాటు తక్కువ స్థాయుల్లోనే కీలక రేట్లు కొనసాగుతాయి. ప్రస్తుతం కంటే తగ్గే అవకాశమూ ఉంది. అయితే నిర్ణయం పరపతి విధాన కమిటీ (ఎమ్‌పీసీ) చేతుల్లోనే ఉంటుంది.




# రూ.20వేలు పెరిగిన వెండి..

### అదేబాటలో పుత్తడి

**న్యూఢిల్లీ:** దేశీయ విపణిలో బంగారం, వెండి ధరలు మరోసారి పెరిగాయి. క్రితం రోజుతో పోలిస్తే.. కిలో వెండి ధర శనివారం రూ.20వేల మేర ఎగబాకింది. హైదరాబాద్ మార్కెట్‌లో శనివారం 24 క్యారెట్ల మేలిమి బంగారం 10 గ్రాముల ధర రూ.1,61,150 పలికింది. ముందురోజు ధరతో పోలిస్తే రూ.3,150 పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,43,550గా ఉంది. శుక్రవారం కిలో వెండి రూ.2,60,000 పలకగా.. నేడు రూ.2,80,000కు చేరింది అంతర్జాతీయ మార్కెట్‌లోనూ ఈ లోహాల ధరలు కూడా పెరిగాయి. ఔన్సు పసిడి ధర 4,965 డాలర్లు, ఔన్సు వెండి ధర 77.08 డాలర్లుగా కొనసాగుతోంది.

## 50 లక్షలు మించిన ఫాస్టాగ్ వార్షిక పాస్‌లు




**న్యూఢిల్లీ:** ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల సంఖ్య 50 లక్షలను మించింది. ఈ సదుపాయాన్ని ప్రారంభించిన 6 నెలల్లోనే, ఈ పాస్‌లపై 26.55 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయని రోడ్డు రవాణా, హైవేస్ మంత్రిత్వ శాఖ తెలిపింది. రోజూ టోల్‌గేట్‌ల మీదుగా రాకపోకలు సాగించే వ్యక్తిగత వాహనాల యజమానులకు భారం తగ్గించేలా, 2025 ఆగస్టు 15న ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఒక్కసారి రూ.3,000 చెల్లిస్తే.. ఏడాది వ్యవధిలో 200 సార్లు జాతీయ రహదారుల్లోని టోల్‌ప్లాజాల ద్వారా ప్రయాణించేందుకు వీలవుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాస్ లావాదేవీల్లో చండీగఢ్ అగ్రస్థానంలో ఉంది. మొత్తం లావాదేవీల్లో ఈ రాష్ట్ర వాటా 14%. ఆ తర్వాతి స్థానాల్లో తమిళనాడు (12.3%), దిల్లీ (11.5%) ఉన్నాయి. దిల్లీ ఎన్‌సీఆర్‌లోని బిజ్వాసన్ ఫీ ప్లాజ్ వద్ద అత్యధిక లావాదేవీలు నమోదయ్యాయి.

# భారత వ్యాక్సిన్లు దూరం

### పాకిస్థాన్‌కు ఆర్థిక భారం!

**న్యూఢిల్లీ:** ఆర్థికంగా తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ రుణాల కోసం అంతర్జాతీయ సంస్థలను వేడుకుంటున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆసక్తికర విషయం వెల్లడైంది. భారత్ నుంచి అందుబాటు ధరల్లో లభించే వ్యాక్సిన్లు గతేడాది నుంచి లభించడం లేదని, తద్వారా ఆర్థిక వ్యవస్థపై అదనపు భారం పడుతోందని పాక్ ప్రభుత్వం పేర్కొంది. టీకాల దిగుమతుల కోసం ఏటా వందల మిలియన్ డాలర్లు ఖర్చవుతోందని, ఇది ఆర్థిక వ్యవస్థకు భారంగా మారిందని వ్యాఖ్యానించింది. "ప్రస్తుతం ఏటా దాదాపు 400 మిలియన్ డాలర్లతో వ్యాక్సిన్‌లను దిగుమతి చేసుకుంటున్నాం. వీటిలో 49శాతం ఖర్చులను గావీ ద్వారా పనిచేసే అంతర్జాతీయ సంస్థలు, మిగతా 51శాతం వాటా ప్రభుత్వం భరిస్తోంది. స్థానికంగా టీకా ఉత్పత్తి ప్రారంభించకపోతే.. 2031 నాటికి దిగుమతి కోసం దాదాపు రూ.10వేల కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంటుంది" అని పాక్ ఆరోగ్య మంత్రి ముస్తఫా కమాల్ వెల్లడించారు. ప్రపంచంలోని అత్యంత పేద దేశాల్లోని పిల్లలకు టీకాలు అందించేందుకు పనిచేసే గ్లోబల్ అలయన్స్ ఫర్ వ్యాక్సిన్స్ అండ్ ఇమ్యూనైజేషన్ సాయంతో పాకిస్థాన్ టీకాలను సేకరించేది. వీటిలో ఎక్కువగా భారత్ నుంచే వస్తాయని, అవి అందుబాటు ధరల్లో ఉంటాయని పాక్ మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో లక్షలాది కొవిడ్ టీకాలను భారత్ నుంచి సేకరించడంలో గావీ సహాయం చేసిందన్నారు. దాతల మద్దతుపై ఆధారపడకుండా స్థానికంగా టీకాల తయారీకి సన్నాహాలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాతల మద్దతుపై ఆధారప´డకుండా స్థానికంగా టీకాల తయారీకి సన్నాహాలు ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పాకిస్థాన్ ప్రభుత్వం తమ పౌరులకు 13 రకాల టీకాలు ఉచితంగా అందిస్తోంది. వీటిలో ఒక్కటి కూడా స్థానికంగా తయారు కావడం లేదు. దాదాపు 24కోట్ల జనాభా ఉండగా.. ఏటా 62 లక్షల జననాలు నమోదువుతున్నాయి. దీంతో అక్కడ వ్యాక్సిన్ల డిమాండ్ భారీగా ఉంది.

# జూన్‌లోగా యుద్ధానికి ముగింపు పలకాలి

నిర్వహించేందుకు ఆ దేశం ముందుకొచ్చిందని, దీనికి తమ తరపున అంగీకారం తెలిపినట్లు చెప్పారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే రెండుసార్లు సమావేశమయ్యారు. అబుధాబీ వేదికగా నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలకు మేలు

- ముస్లిం మహిళలకు భరోసా కల్పించింది బీజేపీనే : బండి సంజయ్
- లోకేష్, పవన్, నవ్యశ్రీని గెలిపించండి.. పార్టీ కోసం కష్టపడ్డారు
- కాంగ్రెస్ గెలిస్తే పన్నుల భారం పడుతుంది



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 07 (జనంసాక్షి)** : ట్రిపుల్ తలాఖ్ రద్దుతో ముస్లిం మహిళలకు మేలు జరిగిందా లేదా అని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సమాధానం చెప్పాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ట్రిపుల్ తలాఖ్ రద్దుకు ఎంఐఎం అనుకూలమా? వ్యతిరేకమా? చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కూడా ఈ రద్దుకు అనుకూలమా? వ్యతిరేకమా? స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కరీంనగర్‌లోని బుట్టి రాజారాం కాలనీలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో బండి సంజయ్ మాట్లాడారు.
25, 26, 27 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు కటకం లోకేష్, డాక్టర్ పుల్లెల పవన్, చాడ ఆనంద్ సతీమణి తంబాల నవ్యశ్రీలను గెలిపించాలని ప్రజలను కోరారు. ఆదర్శనగర్ నుంచి కోర్టు చౌరస్తా వరకు స్మార్ట్ సిటీ నిధులతో మెయిన్ రోడ్డు నిర్మించామని, తేజ స్కూల్ రోడ్డు వేశామని, సుభాష్ విగ్రహం నుంచి సుభాష్‌నగర్, సీతారాంపూర్, బ్యాంక్ కాలనీలకు పలు రోడ్లను అందంగా తీర్చిదిద్దామని చెప్పారు. రోడ్లతోపాటు డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసి వర్షాకాలంలో నీళ్లు నిలవకుండా చూశామని వివరించారు. 26వ డివిజన్‌లో ఇంటర్నల్ రోడ్లు చాలావరకు కేంద్ర నిధులతోనే నిర్మించినట్లు తెలిపారు.
25వ డివిజన్‌లో ముదిరాజ్ పెద్దమ్మ కమ్యూనిటీ హాల్‌కు నిధులిచ్చామని, గుడి అభివృద్ధికి మరిన్ని నిధులిస్తామని, మంజునాథ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, టెంపుల్‌కు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని, మేరా సంఘానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. 26, 27 డివిజన్లలో రోడ్లు, స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, బీజేపీ మేయర్ గెలిస్తే నెల రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. అంబేద్కర్ నగర్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపడతామని హామీ ఇచ్చారు. అభ్యర్థులు కటకం లోకేష్, డాక్టర్ పుల్లెల పవన్, తంబాల నవ్యశ్రీ గుణవంతులని కొనియాడారు. పుల్లెల పవన్ ప్రజా సంగ్రామ యాత్రలో తన ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడారని, కటకం లోకేష్ 25 ఏళ్లుగా తనతో కలిసి నడుస్తున్నారని, చాడ ఆనంద్ పేదల కోసం నిత్యం పనిచేస్తారని పేర్కొన్నారు. వీరిని గెలిపిస్తే డివిజన్ల రూపురేఖలు మారుస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలిస్తే ఇంటి పన్ను, నల్లా పన్ను వంటి భారాలు మోపుతారని హెచ్చరించారు. ఆలోచించి ఓటు వేయాలని కోరారు.


# కాంగ్రెస్‌కు ఆదరణ భరించలేకపోతున్నారు

- బంగారం, వెండి ధరలు ఆకాశాన్నంటడానికి కేంద్రమే కారణం
- కరీంనగర్ మున్సిపల్‌కు కేంద్రం ఏమీ చేయలేదు
- బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పండి
- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తాం : మంత్రి శ్రీధర్ బాబు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ప్రజలకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావుతో కలిసి రాంనగర్, టెలిఫోన్ క్వార్టర్స్ ఏరియాల్లో ప్రచారం చేశారు. కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని శ్రీధర్ బాబు ఆరోపించారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు బంగారం, వెండి అందుబాటులో లేకుండా చేసింది కేంద్ర ప్రభుత్వమేనని, బండి సంజయ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధరలు ఆకాశాన్నంటడా నికి కారణం ఎవరని ప్రశ్నించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రెండేళ్లలో కేంద్రం ఏమీ చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి చేసిన కార్యక్రమాలను కూడా చేయలేదని పక్కదారి పట్టించడం సరికాదన్నారు.
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఏం చేయాలన్నా చేస్తుందని, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ అభివృద్ధి ఎలా చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ సెక్యులర్ పార్టీగా అన్ని వర్గాలను గౌరవిస్తుందని, హిందూ పండుగలైన బోనాలు, బతుకమ్మతోపాటు సమ్మక్క-సారలమ్మ జాతరలో ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు చూశారని చెప్పారు. దేవాలయాల సమస్యలు, సిబ్బంది సమస్యలన్నీ పరిష్కరిస్తున్నామని తెలిపారు.
ప్రజలకు పనులు చేసేది ప్రజా ప్రభుత్వమేనని, బీఆర్ఎస్, బీజేపీలతో ఏ పని కాదని నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఆ పార్టీలకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా బృహత్తర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
అవసరమైన నిధులు మంజూరు చేసి కరీంనగర్‌ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని చెప్పారు. ఆయా డివిజన్లను అత్యద్భుతంగా తయారు చేస్తామని, కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, ఆకారపు భాస్కర్ రెడ్డి, మల్లికార్జున రాజేందర్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులు, ఆయా డివిజన్ల ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కాంట్రాక్టర్ల దోపిడీ



- లబ్ధిదారుల నుంచి 15-20 లక్షలు డిమాండ్
- ప్రభుత్వ ఇసుక పక్కదారి పట్టిస్తున్నారు
- పూర్తి ఖర్చు భరిస్తానని ఒప్పందం.. ఇసుక మాత్రం వదలడం లేదు
- అధికారులు తెలిసినా తెలియనట్లు వ్యవహరిస్తున్నారు

**గంభీరావుపేట ఫిబ్రవరి 07 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం శాసనసభ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలో భాగంగా ఒకటైన ఇంద్రమ్మ ఇళ్ల పథకం తెలంగాణ వ్యాప్తంగా పేదింటి ప్రజలు సొంత స్థలం ఉండి ఇంటి నిర్మాణకై ఐదు లక్షలు ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇల్లు పేరుట ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులపై అడ్డగోలుగా 15 నుండి 20 లక్షల కాంట్రాక్టర్లు ఇల్లు నిర్మిస్తానని లబ్ధిదారులు నుండి నిలువు దోపిడీ చేస్తున్నారు, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లో అడ్డగోలుగా కాంట్రాక్టర్లు ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇల్లు నిర్మిస్తానని లబ్దిదారులపై 15 నుండి 20 లక్షలు రూపాయలు నిలువు దోపిడి చేస్తున్నారు,

**ఇంద్రమ్మ ఇండ్ల ఇసుక పక్కదారి :**
ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారునికి ప్రభుత్వపరంగా పది నుండి 12 ఇసుక లబ్ధిదారుని పేరుట తీసుకొని వేరే పనిలోకి వాడుకుంటున్నట్టు అనుమానాలు ఉన్నాయి, అయితే ఇసుక తీసుకెళ్లడానికి రెవెన్యూ అధికారులు అనుమతులు ఇస్తారు అయితే లబ్ధిదారుడు కాంట్రాక్టు ఇల్లు నిర్మిస్తానని పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మాణంకు నాది పూర్తి ఖర్చుతో లబ్ధిదారులతో ఒప్పందం కుదుర్చుకొని తీరా పనులు ప్రారంభించే టైంకు నీకు ప్రభుత్వపరంగా రావాల్సిన 10 ట్రిపుల్ నుండి 12 ఇసుక లబ్ధిదారు నుండి ఇసుక తీసుకొని వేరేపనులకు వాడుకొని లబ్ధిదారున్ని నిలువు దోపిడీ చేస్తున్నారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇల్లు పూర్తిస్థాయి నిర్మాణం కొరకు డబ్బులు ముట్టిన కాంట్రాక్టు మాత్రం ప్రభుత్వ పరంగా రావలసిన ఇసుక మాత్రం వదలడం లేదని గుసగుసలాడుతున్నారు, ఇదిలా ఉంటే అధికారులు మాత్రం అన్ని తెలిసినా తెలవనట్టుగా వివరిస్తున్నారు కాంట్రాక్టు పూర్తిస్థాయిలో ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారుని నిర్మాణం కై పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మిస్తానని ఒప్పందాలు చేసుకున్నప్పటికీ ప్రభుత్వపరంగా రావాల్సిన ఇసుక మాత్రం లబ్ధిదారి పేరు మీద కాంట్రాక్టు సొమ్ము దండుకుంటున్నా రు అధికారులు మాత్రం అన్ని తెలిసిన తెలవనట్టు వ్యవహరిస్తున్నారని ఇంద్రమ్మ ఇళ్ల పేరతో సదరు కాంట్రాక్టు వేరే ఇండ్ల నిర్మాణం కు ఇసుక వాడుకుంటున్నాడని ప్రజలు నుండి అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

# వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

- పలు వార్డుల్లో సందర్శించి త్రాగునీటి సమస్యలను తెలుసుకున్న అధికారులు



**చిగురుమామిడి ఫిబ్రవరి7 (జనంసాక్షి):** వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎండాకాలంలో ప్రతి ఒక్కరు త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలని చిగురుమామిడి ఎంపీడీవో విజయ కుమార్ తెలిపారు. శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన మంచినీరు అందించాలనే ఉద్దేశంతో సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో మంచినీటి సరఫరా వ్యవస్థపై గ్రామంలోని పలు వార్డులో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకున్నారు.గ్రామంలో ఉన్న బోరు బావులు,వాటర్ ట్యాంకులు, మోటార్లు, పైప్‌లైన్లు, గేట్ వాల్వులు మొదలైన వాటి పనితీరును పరిశీలించి,ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించారు. పనిచేయని మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, లీకేజీలు ఉన్న పైప్‌లైన్లను సరిచేయాలని, గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పూర్తి స్థాయిలో లేనందున కొన్ని ఇండ్లకు నీటి సరఫరా కావడం లేదు కావున ఇలా నీటి సరఫరా జరగని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రోజువారీ మంచినీటి సరఫరా సక్రమంగా జరిగేలా తగు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో నీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.గ్రామపంచాయతీ,ఎంపీడీఓ కార్యాలయం, పంచాయతీ సిబ్బంది సమన్వయంతో మంచినీటి సమస్యకు పరిష్కారం చూపే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. అలాగే గ్రామ ప్రజలు కూడా నీటిని వృథా చేయకుండా బాధ్యతగా వినియోగించుకోవాలని కోరారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా మంచినీటి సరఫరాను ప్రధాన అంశంగా తీసుకొని, అన్ని విభాగాలు కలిసి పనిచేస్తూ గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జ్ఞానేశ్వరి,పంచాయతీ కార్యదర్శి గొల్లెన సంపత్ కుమార్,ఉపసర్పంచ్ మేడబోయిన రాజు,వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, పెసరి రాజాకృష్ణ, శ్రీమూర్తి శ్రీనివాస్, గీరబోయిన రవీందర్, ఎనగందుల రాజేశ్వరి, మంథని ప్రియాంక,నాంపల్లి శిరీష, పేసరి ప్రమీల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుక్కుజి వాడి గ్రామంలో నీటి ఇత్తడి ఎద్దడి గురించి అధికారుల కారుల తనిఖీ

సదా శివనగర్ ఫిబ్రవరి 7( జనం సాక్షి)తుక్కోజీవాడి గ్రామం లో వేసవి కాలంల త్రాగు నీటి సమస్య రాకుండా ప్లానింగ్ చేయుటకుగౌరవ ఎంపీడీఓ సార్ గారు మరియు ఎఇ సార్శ్రీధర్ రెడ్డి గారు మరియు నాగేశ్వర్ రావు గారుతుక్కోజీవాడి సర్పంచ్ శ్రీ దొడలే సంగరావుఉప సర్పంచ్ రాజయ్య గ్రామ పంచాయతీసిబ్బంది పాల్గొన్నారు గ్రామం నందు తిరిగిప్రజలను అడిగి

## తాండూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మద్దతు

- 36వ వార్డులో వైశాలి, కాల్వ సిరి చందనకు ప్రచారం
- 27వ వార్డులో యు. స్వరూప మల్లేశ్ గెలుపే లక్ష్యం



**తాండూరు, ఫిబ్రవరి 7:**
తాండూరు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆర్‌బీఓఎల్ సీఈవో, కాంగ్రెస్ నాయకుడు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దూసుకుపోయారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 36వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి వైశాలి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి పేదవాడు గుర్తించుకోవాలని సూచించారు. మీ అమూల్యమైన ఓటుతో కాల్వ సిరి చందనను గెలిపించి ఆశీర్వదించాలని, వైశాలిని ఆదరించాలని ప్రజలను కోరారు. అదేవిధంగా 27వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి యు. స్వరూప మల్లేశ్ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పథకాలను పేదలు గుర్తుచేసుకోవాలని సూచించారు. మీ అమూల్యమైన ఓటుతో యు. స్వరూప మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు.

# ఆర్మూర్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విస్తృత ప్రచారం

**డెవలప్మెంట్‌లో మరో లేవల్‌కు తీసుక వెళ్తా**



**ఆర్మూర్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి):**
ఆర్మూర్ పట్టణాన్ని డెవలప్మెంట్‌లో మరో లెవెల్‌కి తీసుకెళ్తామని,బిజెపి,బీఆర్ఎస్ కి ఓటు వేసి వృధా చేసుకోవద్దని పౌరసరాపరాల,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ చౌరస్తా వద్ద ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని అన్ని మతాలను గౌరవిస్తూ ముందుకు సాగుతుందన్నారు. మున్సిపాలిటీలో 36 వార్డులు గెలవడం ఖాయమని జోస్యం చెప్పారు. మైనారిటీల సంక్షేమం,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పాటు పడుతుందని చెప్పారు.పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా తెలంగాణ ప్రజలకు అందలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక అర్హులందరికీ రేషన్ కార్డు అందుతుందని ఆయన మాట్లాడారు. ఎలక్షన్స్ తర్వాత మళ్లీ ప్రజలకు,అర్హులకు రేషన్ కార్డు అందిస్తామని వివరించారు.ఇప్పటికే 18 కోట్ల 70 లక్షలు బిటి రోడ్లు, డ్రైనేజీల పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వివరించారు.ఆర్మూర్ పట్టణానికి ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్ని నిధులైన కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మున్సిపాలిటీలోని 36 వార్డులలో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా ఏ బి చిన్న, వినయ్ కుమార్ రెడ్డి పనిచేయాలని కోరారు.ఈ కార్నర్ మీటింగ్ లో ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయ్యప్ప శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆసిఫ్,రాము, గంగూలీ గౌడ్, పార్టీ నాయకులు ఉన్నారు.



## యథాతథంగా ప్రజావాణి అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యం ఉన్నప్పటికీ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగుతుందని అదనపు కలెక్టర్ విక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ, ప్రజల సమస్యలు, ఫిర్యాదుల స్వీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులకు సంబంధించిన దరఖాస్తులను కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో ఉన్న రూమ్ నెంబర్ 25లో యథావిధిగా సమర్పించవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర తెలిపారు.



## జాతీయ మౌంటైన్ బైక్ సైక్లింగ్‌కు తెలంగాణ నుంచి సంటి అరుణ్ తేజ ఎంపిక

- అరుణాచల్ ప్రదేశ్‌లో ఫిబ్రవరి 12-15 వరకు పోటీలు
- మెన్ ఎలైట్ విభాగంలో హేమాహేమీలతో సవాలు
- సామాన్య నేపథ్యం నుంచి అసామాన్య ప్రతిభ
- క్రీడా ప్రముఖుల నుంచి శుభాకాంక్షల వెల్లువ



**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** అరుణాచల్ ప్రదేశ్‌లో జరగనున్న ప్రతిష్టాత్మక 22వ సీనియర్ నేషనల్ మౌంటైన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌కు తెలంగాణ నుంచి ప్రముఖ సైక్లిస్ట్ సంటి అరుణ్ తేజ ఎంపికయ్యారు. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు రోయింగ్ వేదికగా సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (సీఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో అత్యంత కఠినమైన మెన్ ఎలైట్ విభాగంలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తారు. హిమాలయ పర్వత సానువుల్లోని కఠిన భూభాగాల్లో సైక్లింగ్ చేస్తూ పతకమే లక్ష్యంగా అరుణ్ తేజ బరిలోకి దిగుతున్నారు. దేశవ్యాప్తంగా హేమాహేమీలు పాల్గొనే ఈ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రానికి కీర్తి తెచ్చేందుకు ఆయన సన్నద్ధమవుతున్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన సంటి రాజయ్య-లక్ష్మి దంపతుల కుమారుడైన అరుణ్ తేజ నేపథ్యం ఎందరో యువతకు స్ఫూర్తిదాయకం. ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లోనే విద్యాభ్యాసం చేసిన ఆయన క్రీడల్లోనే కాకుండా చదువు, సామాజిక అంశాల్లోనూ తన ప్రతిభ చాటారు. ఇప్పటికే పలు క్రీడల్లో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న అనుభవం ఆయనకు ఉంది. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అనేక పతకాలు సాధించారు. విద్యలోనూ రాణిస్తూ జిల్లా స్థాయి వ్యాస రచన పోటీల్లో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన అరుణ్ తేజను తెలంగాణ క్రీడా ప్రముఖులు, సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాభిమానులు అభినందించారు. కొండలు, కోనలతో కూడిన కష్టతరమైన రేసులో విజయం సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టాలని ఆకాంక్షించారు.

# ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**గోదావరిఖని, జనంసాక్షి :** ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ అని మాజీ మంత్రి, ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో 48, 9, 39,11,43, 42,13, 55, 57 డివిజన్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఇంచార్జి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని విస్తృత ప్రచారం నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీ లతో అన్ని వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గమైన సంతృప్తి కరంగా లేదని ఆయన అన్నారు ఆరు గ్యారెంటీ అమలు చేయకుండా వాటిని ప్రజలు మరచిపోవాలంటే కెసిఆర్ తిట్టాలి, అదే పని ఇప్పుడు ముఖ్య మంత్రి చేస్తున్నాడని అన్నారు.
తెలంగాణ ఆడపడుచులకు కెసిఆర్ బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ పథకానికి ఇందిరమ్మ పేరు పెట్టి చీరలు ఇవ్వకుండా మోసం చేసిందని అన్నారు. చివరికి దివ్యాంగులను 4 వేల ఫించన్ ఇస్తామని చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారుగురుకుల పాఠశాల ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందించిన మహానుభావు డు కెసిఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల మీదికి తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహుల జాబితా రాస్తే, మొదటి పేరు చంద్రబాబు నాయుడుది ఉంటే, రెండో పేరు రేవంత్ రెడ్డిది ఉంటుందన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల ఓట్లు వేయించుకుని కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కిం నిరుద్యోగులను మోసం చేసిందని చెప్పారు . అధికారం కోసం రైతులకు అలవిగాని హామీలిచ్చి, కనీసం ఒక్క యూరియా బస్తా కూడా ఇవ్వలేని దద్దమ్మ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుదామన్నారు. జాబ్ నోటిఫికేషన్లు ఇస్తున్నామంటూ నోటి మాటలే కానీ, ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా వేయని దద్దమ్మ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా సమన్వయం చేసుకోవాలి

- అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 7(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.
ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.
ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు.
సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు బేఖాతరు

**గంభీరావుపేట ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో రోడ్డు ప్రమాదాల గురించి నివారణ కొరకు జిల్లా వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ రోడ్డు రవాణా శాఖ నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధనలను అమలు చేయాలని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ లేకుండా వచ్చిన వారికి పెట్రోల్ సరఫరా చేయవద్దని ఆదేశాలు ఇచ్చినప్పటికీ పెట్రోల్ బంకులకు నిబంధనలు జారీ చేశారు ప్రమాదాలను తగ్గించడం ప్రజలపానాల కాపాడడం ప్రధాన లక్ష్యంతో అన్ని పెట్రోల్ బంక్ లకు ద్విచక్ర వాహనాలు నడిపే వారికి హెల్మెట్ లేకుండా సరఫరా చేయవద్దని స్పష్టం చేశారు ఆదేశాలను తుంగలో తొక్కి పెట్రోల్ యాజమాన్యాలు హెల్మెట్ లేకుండా పోస్తున్నారు, మండల కేంద్రంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ లో శనివారం రోజు హెల్మెట్ లేకున్నా ఇదేచ్ఛగా పెట్రోల్ పోస్తున్నారు మరి ప్రభుత్వ ఆదేశాలు ఇకనైనా పాటిస్తారా లేదా వేచి చూడాల్సిందే

## కార్మికులు, ఉద్యోగులు అందరూ ఫిబ్రవరి 12 సమ్మెలో పాల్గొనాలి

**సిఐటీయూ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్**

**నిజాంపేట్ ఫిబ్రవరి 7( జనం సాక్షి) :** బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో పారిశ్రామిక ప్రాంత సిఐటియు ఆధ్వర్యంలో ఈఎస్ఐ డిస్పెన్సరీలో సమ్మె నోటీసు ఇవ్వటంతో పాటు అక్కడ ఉన్న కార్మికులతో ఉద్యోగులతో సమ్మె జయప్రదశీ చేయడానికై శనివారం సమావేశం జరిగింది. అనంతరం నిరసన కార్యక్రమం చేయడమైనది. వివిధ పరిశ్రమల వద్ద కరపత్రాల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు చెల్లించాల్సిన బాధ్యతనుండి యాజమాన్యాలను చట్టబద్ధంగా తప్పించేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ విధానమే అమలు అయితే ప్రస్తుతం కార్మికులు పొందుతున్న వేతనాల్లో భారీ కోతలు తప్పవన్నారు. కార్మికులు జీవించటమే కష్టతరమవుతుందన్నారు. కనీస వేతనాల నిర్ణయానికి ఇప్పటివరకు ఉన్న డాక్టర్ ఆక్రైఇడ్ సిఫార్సులను తుంగలో తొక్కారన్నారు. మే డే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని దినాన్ని 10 గంటలనుండి 12 గంటల వరకు పెంచే విధంగా యాజమాన్యాలకు లాభాలు తెచ్చి పెట్టేందుకు లేబర్ కోడ్స్ లో నిర్ణయించారు అన్నారు. ఈ లేబర్ కోడ్స్ ఈఎస్ఐ పిఎఫ్ గ్రాట్యుటీ పెన్షన్ మరియు ప్రసూతి ప్రయోజనాలు వంటి అన్ని ప్రయోజనాలను కాలరాస్తున్నాయన్నారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఉపాధి హామీ



నేషనల్ హెల్త్ మిషన్ లాంటి స్కీముల్లో పనిచేస్తున్న వారిని కనీసం కార్మికులుగా కూడా గుర్తించడం లేదన్నారు. పెట్టుబడిదారులు పారిశ్రామిక వేత్తలు కార్పొరేట్ యజమానులు కార్మికుల శ్రమను దేశ సంపదను అవేచ్ఛగా దోచుకునేందుకు కొల్లగొట్టేందుకు కార్మికులను బానిసత్వంలోకి నెట్టేందుకే ఈ నాలుగు లేబర్ కోట్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక వర్గం సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శోభ కుమారి రాధా లతా స్వప్న సిఐటియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట

- టీజీఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి

**వికారాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 7 (జనం సాక్షి):** విద్యుత్ అధికారులు నేరుగా గ్రామానికి వెళ్లి విద్యుత్ వినియోగదారుల సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసం ప్రజాభాట కార్యక్రమం చేపట్టినట్టు తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి అన్నారు. శనివారం వికారాబాద్ మండలం జైదుపల్లి గ్రామంలో శనివారం చేపట్టిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజాబాట కార్యక్రమం లో చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలతో కలిసి గ్రామంలో తిరుగుతూ.. ఏమైనా లో వాల్టేజ్ సమస్యలు,లూజ్ లైన్ సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నా రు ... చిన్న చిన్న సమస్యలు ఉంటే అక్కడే విద్యుత్ సిబ్బంది తో తక్షణమే ఆయన పరిష్కరించారు.. సమస్య పెద్దదిగా ఉంటే... నోట్ చేసుకొని పరిష్కరించెందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్, గ్రామస్తులు... గ్రామంలో ఉన్న ముఖ్య సమస్యలు ఉన్నాయని వినతి పత్రం అందజేశారు. మా గ్రామంలో లో వోల్టేజ్ విద్యుత్ సమస్యను గుర్తించి గ్రామ పరిధిలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు అందరూ హర్షం వ్యక్తం చేశారు.ప్రతి గ్రామంలో అంతరాయం లేకుండా విద్యుత్ అందించటమే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే విద్యుత్ ప్రజాభాట కార్యక్రమం చేపట్టామని ఆయనచే వివరించా



రు. ఇంకా ఎక్కడైనా ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వినియోగదారులు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనికశ్రీకాంత్ రెడ్డి , ఎస్ఈ రవి ప్రసాద్, డిఈ సంజీవ్, ఏడీఈ సత్యనారాయణ రెడ్డి , ఏఈ వేణుగోపాల్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విజయ్ ఆనంద్ రెడ్డికి సత్కారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 :** పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన క్యూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అపోలో క్యాన్సర్ సెంటర్ల డైరెక్టర్ డాక్టర్ పీ విజయ్ ఆనంద్ రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలోని తన నివాసంలో సత్కరించారు. వైద్య రంగంలో ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ లెజెండరీ, దూరదృష్టి గల నాయకులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సన్మానం పొందడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ గౌరవం నా ఆనందాన్ని రెట్టింపు చేసిందన్నారు. మరింత నిబద్ధతతో పని చేసేందుకు ఈ గుర్తింపు కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందన్నారు.

## సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ అన్నారు. 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు.

అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థిని పట్ల ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

- దేహశుద్ధి చేసిన కుటుంబీకులు.. కేసు నమోదు చేసిన పోలీసులు
- ఉపాధ్యాయుడు దేవ్లా ను సస్పెండ్ చేస్తూ డిఇఓ ఆదేశాలు

**నల్లగొండ, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** ఉపాధ్యాయుడు అంటే తండ్రితో సమానం. పిల్లలను సొంత బిడ్డల వలె కంటికి రెప్పలా చూడాల్సిన బాధ్యత టీచర్లదే. కానీ పిల్లలకు విద్యాబుద్దులు నేర్పి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాల్సిన ఓ టీచర్ మాత్రం దారి తప్పి తప్పుడు పనులు చేయడం మొదలెట్టాడు. నిత్యం మద్యం సేవిస్తూ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటన నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ గ్రామంలో చోటుచేసుకుంది. నల్లగొండ జిల్లా,చింతపల్లి మండలం మాల్ ప్రాథమిక పాఠశాలలో దేవ్లా అనే ఎస్జిటి ఉపాధ్యాయుడు పని చేస్తున్నాడు. ఇదే మండలంలోని తక్కెళ్ళపల్లిలో పోస్టింగ్ ఉండగా, డిప్యూటేషన్ పై ఐదు నెలలుగా మాల్ స్కూలుకు వస్తున్నాడు. అయితే దేవ్లా నిత్యం మద్యం మత్తులో పాఠశాలకు వచ్చేవాడు. ఐదవ తరగతి చదువుతున్న బాలికతో దేవ్లా అసభ్యంగా ప్రవర్తించడంతో ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో తీవ్ర ఆగ్రహానికి లోనైన తల్లిదండ్రులు వెంటనే పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు. అనంతరం క్లాస్ రూమ్ నుంచి టీచర్ దేవ్లాను బయటకు లాక్కొచ్చి చితకబాదారు. అనంతరం అతన్ని పోలీసులకు అప్పగించారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో జిల్లా విద్యా శాఖ అధికారి ఆదేశాల మేరకు ఎంఈఓ నీరుడు అంజయ్య పూర్తి నివేదికను సమర్పించగా వెంటనే స్పందించిన అధికారులు అతనిని సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీచేశారు.. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుకు తో చింతపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## కామారెడ్డి మున్సిపల్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

- షబ్బీర్ అలీ, అజారుద్దీన్ బీజేపీ-బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డారు
- అహంకారం వీడితేనే అభివృద్ధి.. స్థానిక ఎమ్మెల్యేపై షబ్బీర్ నిప్పులు

**కామారెడ్డి, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో 19 నుంచి 25 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మద్దతుగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఉధృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న నాయకులు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. అహంకారం వీడితేనే అభివృద్ధి సాధ్యమని, స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. గెలిచినప్పటి నుంచి ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, గతంలో ఏమీ చేయని వ్యక్తి రేపు చేస్తాడనే నమ్మకం ప్రజలకు లేదని విమర్శించారు. ఇద్దరు ముఖ్యమంత్రులను ఓడించానని చెప్పుకోవడం తప్ప కామారెడ్డి కోసం ఏ ఘనత సాధించలేదని ఎద్దేవా చేశారు. అధికార అహం నెత్తికెక్కితే చిన్న-పెద్ద తేడా ఉండదని, కేసీఆర్ అంతటివాడే అహంకారంతో కనుమరుగయ్యాడని గుర్తుచేశారు. ప్రజా సేవకులే గెలవాలని, మృదు స్వభావం ఉన్నవారికే ప్రజలు పట్టం కట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందున ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే సమన్వయ లోపంతో అభివృద్ధి కుంటుపడుతుందని హెచ్చరించారు. అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తోందని కొనియాడారు. ఆరు గ్యారంటీలను యుద్ధప్రాతిపదికన అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మైనారిటీల విద్య, ఆర్థికాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. అభివృద్ధి కొనసాగాలంటే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. నేరెళ్ల శారద మాట్లాడుతూ.. నాడు ఇందిరమ్మ పాలనలో మహిళలకు అండగా ఉన్న కాంగ్రెస్.. నేడు గ్యారంటీల ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేస్తోందని అన్నారు. రేవంత్ నాయకత్వంలో మాటలకే పరిమితం కాకుండా చేతల్లో మహిళల ఆర్థిక, సామాజిక భద్రతను చాటుతోందని కొనియాడారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులు, స్థానిక నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం.. పచ్చని కాపురం ఛిన్నాభిన్నం

- ప్రియుడుతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డా భార్య
- పరువు కోల్పోయిన భర్త ఆత్మహత్యాయత్నం.. మృతి
- తండ్రి మరణం.. తల్లి జైలు.. అనాథలైన పిల్లలు



- సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన ఉపాధ్యాయుడు నీచానికి ఒడిగట్టాడు

**మర్రిగూడ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** వివాహేతర సంబంధాల మోజులో పడి కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. క్షణిక సుఖం కోసం భార్య-భర్తలు దారి తప్పి.. పిల్లల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. మర్రిగూడ మండలం వెంకేపల్లి తండాలో ఇటువంటి దారుణ ఘటన చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీ వార్డు మెంబర్, తండా పెద్దమనిషిగా గుర్తింపు పొందిన జటావత్ బాలాజీ.. భార్య రజితతో ప్రియుడు జటావత్ హాథిరాం (రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు) రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పరువు కోల్పోయిన బాలాజీ మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసి మృతి చెందాడు. భార్య రజిత జైలుకు వెళ్లడంతో పిల్లలు అనాథలయ్యారు. జటావత్ బాలాజీ-రజిత దంపతులకు ఒక అబ్బాయి, ఒక అమ్మాయి సంతానం. బాలాజీ వ్యవసాయంతోపాటు హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తండాలో పంచాయతీలు తీర్చే పెద్దమనిషిగా మంచి పేరున్నాడు. అదే తండాకు చెందిన ఉపాధ్యాయుడు హాథిరాంతో రజితకు అక్రమ సంబంధం ఏర్పడింది. బాలాజీ పలుమార్లు హెచ్చరించినా హాథిరాం తీరు మార్చలేదు. ఈ నెల 2వ తేదీ రాత్రి బాలాజీ ఇంటి వద్ద లేని సమయంలో హాథిరాం ఇంట్లోకి చొరబడ్డాడు. అనుమానంతో బాలాజీ ఆకస్మికంగా ఇంటికి చేరుకుని బాత్‌రూంలో భార్యతో ప్రియుడు ఏకాంతంగా ఉండటం చూశాడు. తీవ్ర గొడవ జరిగింది. ఇరుగుపొరుగు వారు వచ్చి విషయం గ్రామమంతా వ్యాపించింది. రజిత, హాథిరాం అక్కడి నుంచి పరారయ్యారు.

పరువు కోల్పోయిన బాలాజీ తీవ్ర మనస్థాపానికి గురై కొడుకుతో సెల్ఫీ వీడియో తీసి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. కుమారుడు గమనించి ఇరుగుపొరుగు వారు స్పందించి హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృత్యుతో పోరాడిన బాలాజీ శనివారం కన్నుమూశాడు. తండ్రి మరణం, తల్లి జైలు పాలు కావడంతో పిల్లలు అనాథలయ్యారు. సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన ఉపాధ్యాయుడు ఇలాంటి నీచానికి ఒడిగట్టడం దారుణమని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యులు శనివారం మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రూ. 85 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**7 వేల గజాల పార్కులకు హైడ్రా ఫెన్సింగ్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** వాటిని కొలతల్లో లెక్కలు కడితే 7 వేల గజాలు. డబ్బుల్లో విలువను పరిశీలిస్తే రూ. 85 కోట్లు. ప్రాణ వాయువును అందించే పార్కులుగా లెక్కలు కడితే ఆ విలువ అనంతం. అందుకే పార్కుల పరిరక్షణకు హైడ్రా ప్రాధాన్యం ఇస్తుంది. ఈ క్రమంలోనే మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ మండలంలోని వేర్వేరు ప్రాంతాల్లో 7 వేల గజాల విస్తీర్ణంలో ఉన్న పార్కు స్థలాలను హైడ్రా శనివారం కాపాడింది. వ్యవస్థలను మేనేజ్‌చేసుకుంటూ కబ్జాలకు పాల్పడిన వారి ఆటలకు అడ్డుకట్ట వేసింది. 1980లో 183 ప్లాట్లతో బాబానగర్ కాలనీ లే ఔట్‌ను వేశారు. ఇందులో 3 వేల గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. 1999 వ సంవత్సరం వరకూ ఇది పార్కుగానే కొనసాగింది. కాప్రా సర్కిల్ వారు ఈ మేరకు హద్దులు నిర్ధారించి ప్రహరీ కూడా నిర్మించారు. కాని తర్వాత ఆ లే ఔట్‌లో 183 ఉన్న ప్లాట్ల సంఖ్య 189కి పెరిగిపోయింది. మొత్తం 3 వేల గజాలను 500ల గజాల చొప్పున 6 ప్లాట్లుగా మార్చేశారు. ఇలా పార్కునే ప్లాట్లుగా చేసి అమ్మిన ప్లాట్లలో 188వ ప్లాట్ కొన్న బొట్ల సాయి తర్వాత కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడయ్యాడు. 500ల గజాల ప్లాట్‌లో 266 గజాల మేర బొట్ల సాయి ఇల్లు కట్టుకున్నాడు. మిగిలిన 234 గజాల స్థలాన్ని ఖాళీగా ఉంచాడు. 188 ప్లాట్‌కు పక్కన ఉన్న రహదారి స్థలాన్ని కూడా కబ్జా చేస్తూ బై నంబర్లు వేసి బొట్ల సాయి 50 గజాల చొప్పున మరో 6 ప్లాట్లు చేసి అమ్మాడంటూ మొత్తం ఉదంతంపై అక్కడి నివాసితులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. 3 వేల గజాల పార్కును కాపాడాలంటూ విజ్ఞప్తి చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు జీహెచ్ ఎంసీ, రెవెన్యూ అధికారులతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. 3 వేల గజాలు పార్కుకు కేటాయించినట్టు నిర్ధారించుకున్నారు. ఇప్పటికే కొన్ని నివాసాలు రాగా.. మిగిలిన 2 వేల గజాల స్థలాన్ని పరిరక్షిస్తూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. పార్కు స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అలాగే ఉప్పల్ మండలం నాచారం గ్రామం లోని కార్తికేయ నగర్‌లో కూడా 3 ఓపెన్ ప్లేస్‌లతో పాటు.. పార్కులకు కేటాయించిన 5 వేల గజాలను హైడ్రా శనివారం కాపాడింది. పార్కు స్థలాలను కాపాడిన హైడ్రాకు స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

## బిఆర్ఎస్‌తోనే పట్టణ అభివృద్ధి





- బిఆర్ఎస్ అభ్యర్థులను అశీర్వదించాలి : మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పైలెట్ రోహిత్ రెడ్డి శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 24,1వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు 24వవార్డు కోట్రిక నాగలక్ష్మి,1వ వార్డు నాగలక్ష్మికి మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వార్డులోని పలువురు ముఖ్య నాయకులు, సామాజిక వేత్తలు, ప్రభావవంతమైన కుటుంబాల నివాసాలకు వెళ్లి 24,1వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులు కోట్రిక నాగలక్ష్మి, మరియు 1వ వార్డు నాగలక్ష్మిలకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో తాండూరు పట్టణానికి జరిగిన అభివృద్ధి పనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని, వార్డును అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లగల నాయకురాలుగా నిలుస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రాబోయే మున్సిపల్ పాలనలో ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించడం అవసరమని ఓటర్లను కోరారు. 24, 1వ వార్డుల ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 1 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కి చిందిన మట్టి శాంతు, అశోక్ మరియు పలువురు మైనారిటీ మహిళలు పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య ,తనయుడు శ్రీకాంత్ ,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బొంతుపల్లిలో సీసీ కెమెరాల ప్రారంభం

- దాతల విరాళాలతో లక్ష రూపాయల వ్యయంతో ఏర్పాటు
- స్వర్గీయ వీరారెడ్డి స్మారకార్థం
- దొంగతనాలు, వేధింపుల నివారణకు దోహదపడతాయి: ఎసిపి మాధవి
- ఇతర గ్రామాలకు స్ఫూర్తిగా నిలవాలి



**వీణవంక ఫిబ్రవరి 7 (జనం సాక్షి) :** వీణవంక మండలంలోని బొంతుపల్లి గ్రామంలో దాతల విరాళాలతో సీసీ కెమెరాలను దాతాలతో కలిసి శనివారం ప్రారంభించిన హుజురాబాద్ ఎసిపి వాసంశెట్టి మాధవి,వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన నరహరి కోమల్ రెడ్డి,రాజిరెడ్డి,కొండలు రెడ్డి ల తండ్రి స్వర్గీయ వీరారెడ్డి స్మారకార్థం గ్రామములోసుమారు లక్ష రూపాయల విరాలలతో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుగా రాగాఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎసిపి మాధవి గ్రామ సర్పంచ్ బావు సంపత్,జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీ నారాయణ,ఎస్ఐ ఆవుల తిరుపతి లతో హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ప్రారంభించిన సమావేశములో దాతలను ఎసిపి మాధవి,జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎసిపి మాధవి మాట్లాడుతూ సిసి కెమెరాలు దొంగతనాలు,వివాదాలు,మహిళలపై వేధింపులు జరుగ కుండా,జరిగిన తర్వాత నేరస్థులను గుర్తించేందుకు ఎంతో దోహద పడతాయన్నారు. ఈ రోజులలో డబ్బులు ఉన్న వారందరికీ దానం చేసే గుణం ఉండదని,అందులో కొందరికే అవకాశం దొరుకుతుందని అన్నారు. కానీ సిసి కెమెరాలకు విరాళం చాలా కాలం చరిత్రలో నిలుస్తుందని వారు అన్నారు. మండలములోప్రతి గ్రామాల నుండి ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని సిసి కెమెరాల ఏర్పాటు కు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చదువు నర్సింహ రెడ్డి,మాజీ సర్పంచ్ చదువు మహేందర్ రెడ్డి, రాజకుమార్,మాజీ ఉప సర్పంచ్ చదువు జితేందర్ రెడ్డి,వార్డు సభ్యులు తిరుపతి,సుగుణ,శంకర్ ఎల్లయ్య,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10:00 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీదాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుత య్యాయని వివరించారు. ఇవాళ ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు. హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# హలో హైడ్రా



- మా చెరువులనూ అభివృద్ధి చేయండి
- హైడ్రా ఫోన్ -ఇన్‌లో కమిషనర్‌ను కోరిన నగర ప్రజలు
- దశలవారీ చేపడుతున్నామన్న హైడ్రా కమిషనర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 07 (జనంసాక్షి) :** 'మా చెరువులో మురుగు నీరు వచ్చి చేరుతోంది.. దుర్గంధభరిత వాతావరణంతో నానా ఇబ్బందులు పడుతున్నాం. గుర్రపు డెక్కపెరిగి దోమలతో కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నాం. పగలూ, రాత్రి అనే తేడా లేకుండా కిటికీలు, తలుపులు బంద్ చేసుకోవాల్సిన పరిస్థితి. మా చెరువుల్లో మురుగు నీరు కలవకుండా చూడండి.. మా చెరువులను కూడా అభివృద్ధి చేయండి" అంటూ పలువురు శనివారం ఫోన్ - ఇన్ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తో నగర ప్రజలు విన్నవించుకున్నారు. ప్రతి సోమవారంహైడ్రా ప్రజావాణికి అదనంగా శనివారం నాడు ఫోన్ - ఇన్ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషమని అభినందించారు. హైడ్రా కార్యాలయం వరకూ రాలేనివారు.. సమస్యలను ఫోనులో చెప్పుకునే అవకాశం ఇవ్వడం సంతోషమన్నారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకూ జరిగిన ఫోన్-ఇన్ కార్యక్రమంలో నేరుగా కమిషనర్ ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను విని.. పరిష్కారానికి సంబంధిత అధికారి వివరాలను అందజేశారు. వారం తర్వాత పరిష్కారం కాకుంటే నేరుగా తనకు ఫోను చేయాలని ఫిర్యాదుదారులను కోరారు. సెలవు రోజుల్లో మినహా.. ప్రతి శనివారం 040-29565750, 040-29565759 ఈ నంబర్లకు ఫోను చేసి సమస్యలను తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లాల నుంచి కూడా కొన్ని ఫోన్లు వచ్చాయి. అక్కడ కూడా చెరువులు ఆక్రమణలకు గురౌతున్నాయని.. వాటిని కాపాడాలని పలువురు కోరారు. ఓఆర్ ఆర్ వరకే హైడ్రా పరిధి అంటూ.. వారికి కమిషనర్ సర్ది చెప్పారు. మొదటి విడత 6 చెరువులు చేపట్టగా.. త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇలా దశలవారీ చెరువులను అభివృద్ధి చేస్తున్నామని హైడ్రా కమిషనర్ వారికి తెలిపారు.

### ఆక్రమణల భరతం పట్టండి..

చెరువులు సహజ లక్షణాలను కోల్పోయాయని.. వాటిని పునరుద్ధరించాలని ఎక్కువ మొత్తంలో ఫిర్యాదులందాయి. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నాయని, ఫుట్‌పాత్‌లు ఆక్రమణకు గురై.. నడక దారి లేకుండా చేస్తున్నారంటూ నగరం నలుమూలల నుంచి హైడ్రా ఫోన్ ఇన్ కార్యక్రమానికి ఫిర్యాదులు అందాయి. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్‌లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని ఫిర్యాదు చేశారు. ప్రగతి నగర్ వద్ద ఓ పార్కులో ఆలయం కట్టడానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు నీరు చేరకుండా డైవర్ట్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని.., మాధాపూర్‌లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో ఆ రోడ్డు అంతా రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఫోనులో ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులందాయి. బడా నిర్మాణ సంస్థలకు చెందిన వారు.. వరద కాలువలను దారి మళ్లించడమే కాకుండా కబ్జాలకు పాల్పడుతున్నారని పలు ప్రాంతాల నుంచి ఫిర్యాదులందాయి. అత్తాపూర్లో 33 గుంటల ప్రభుత్వ భూమితో పాటు.. 900 గజాల పార్కు స్థలం కబ్జాకు గురైందని.. అక్కడ నిర్మాణాలు రాకముందే అడ్డుకోవాలని సూచించారు. ఆక్రమణదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని కోరారు. ఇలా శనివారం కార్యక్రమంలో 36 మందితో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధికి పక్కా ప్రణాళిక

- మున్సిపల్ ప్రచారంలో మంత్రి పొన్నం



**సిద్దిపేట, ఫిబ్రవరి7 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్.. 3, 4, 15, 16 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మంత్రి మాట్లాడుతూ.. తనను ఒకసారి ఎంపీగా ఎన్నుకుని పంపితే.. తెలంగాణ కోసం గొడవపడి ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన వ్యక్తిగా ముఖ్యమంత్రి ప్రశంసిస్తున్నారని చెప్పారు. ఈ ఊరు ముఖం తెలియని వ్యక్తి కూడా ఇక్కడకు వచ్చి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 'నేను శాసనసభ్యుడిని.. నన్ను రారా, పోరా అంటున్నారు.. బిడ్డా! పొలిమేర కూడా దాటనివ్వను' అని పొన్నం హెచ్చరించారు. హుస్నాబాద్ అభివృద్ధిపై చర్చకు రావాలని ప్రత్యర్థులకు మంత్రి పొన్నం సవాల్ విసిరారు. సిద్దిపేట, వరంగల్‌ను మించి హుస్నాబాద్‌ను అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. పదేళ్ల క్రితం తమ హయాంలోనే శాతవాహన యూనివర్సిటీ వచ్చిందని.. మళ్లీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఇంజినీరింగ్, లా కాలేజీలు వచ్చాయని పేర్కొన్నారు. హుస్నాబాద్‌కు కరీంనగర్‌తో తల్లి పేగు సంబంధం ఉందని, దానిని బలవంతంగా సిద్దిపేటలో కలిపారని విమర్శించారు. నాడు సీఎం.. పీసీసీ హోదాలో హుస్నాబాద్‌ను మళ్లీ కరీంనగర్‌లో కలుపుతామని చెప్పారని, ఆ బాధ్యత తనదేనని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తిచేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని ప్రకటించారని, కుర్చీలు వేసుకుని ఆ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. ఏడాది క్రితం హుస్నాబాద్‌కు వచ్చినవారు ఇప్పుడు చూస్తే 'ఇది మా హుస్నాబాదేనా' అనేలా మార్పు తెచ్చామని మంత్రి చెప్పారు. హుస్నాబాద్ అభివృద్ధి కావాలనుకునే వారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రభాకర్ కోరారు.



## బస్సు దిగిన ప్రయాణికులు.. దూసుకెళ్లిన కంటైనర్

- ఆరుగురు మృతి, 9 మందికి గాయాలు

**లక్నో (జనంసాక్షి) :** బస్సు ప్రయాణికులు మూత్ర విసర్జన కోసం కిందకు దిగారు. వేగంగా వచ్చిన కంటైనర్ ఆ బస్సును వెనుక నుంచి ఢీకొట్టింది. అదుపుతప్పి ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించారు. మరో 9 మంది గాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లోని మధుర జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం తెల్లవారుజామున 2.45 గంటల సమయంలో ఢిల్లీ నుంచి కాన్పూర్ వెళ్తున్న బస్సు మధుర ఎక్స్‌ప్రెస్‌వేపై రోడ్డుపక్కగా ఆగింది. కొందరు ప్రయాణికులు మూత్ర విసర్జన కోసం బస్సు నుంచి కిందకు దిగారు. కాగా, వేగంగా వచ్చిన కంటైనర్ వెనుక నుంచి ఆ బస్సును ఢీకొట్టింది. అదుపుతప్పి ప్రయాణికులపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆరుగురు వ్యక్తులు మరణించారు. మరో 9 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆరుగురి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. అయితే బస్సును గ్రీన్‌జోన్‌లో ఆపకపోవడం ఈ ప్రమాదానికి కారణమని పోలీస్ అధికారి తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యాన్ని తప్పుపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాదం తర్వాత కంటైనర్‌ను వదిలి పారిపోయిన డ్రైవర్ కోసం వెతుకుతున్నట్లు వెల్లడించారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారతం

- వికసిత్ భారత్ బడ్జెట్ 2026 ముఖాముఖిలో కేంద్ర మంత్రి



**విజయవాడ, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** భారతదేశాన్ని 2047 నాటికి 'అభివృద్ధి చెందిన దేశం'గా మార్చడమే లక్ష్యంగా కేంద్ర బ్జడెట్ 2026 రూపొందించబడిందని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. శనివారం ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో జరిగిన 'వికసిత్ భారత్ బడ్జెట్ 2026' ముఖాముఖి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో జరిగిన ఈ చర్చా కార్యక్రమంలో బడ్జెట్ విశేషాలను, ఏపీ అభివృద్ధికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతను ఈ సందర్భంగా కేంద్రమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ, దేశంలోనే మొట్టమొదటి 'క్వాంటమ్ టెక్నాలజీస్ హబ్' అమరావతిలో ఏర్పాటు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర సాంకేతిక ముఖచిత్రాన్ని మార్చివేయడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు వేదికగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఏడాది బడ్జెట్లో మూడు కీలక అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారని కేంద్ర మంత్రి వివరించారు.. వీటిలో దేశీయ ఉత్పత్తి ముఖ్యమైనదన్నారు. అన్ని రంగాలలో స్వయం సమృద్ధి సాధించడం కోసం దేశీయంగా వస్తువుల తయారీని ప్రోత్సహించడం. 'సబ్ కా సాత్, సబ్ కా వికాస్' నినాదంతో సమాజంలోని ప్రతి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు. భారతదేశాన్ని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే క్రమంలో కేంద్రం భారీ అడుగులు వేస్తోందని ఇరువురు నేతలు తెలిపారు. దేశవ్యాప్తంగా సెమీకండక్టర్ హబ్‌ల నిర్మాణం కోసం రూ.40,000 కోట్లను కేటాయించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో సౌత్ కొరియన్ కంపెనీలు ఇప్పటికే రూ.749 కోట్లతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం శుభపరిణామమని కేంద్రమంత్రి అన్నారు. 'వికసిత భారత్' కల సాకారం కావాలంటే 'వికసిత ఆంధ్రప్రదేశ్' నిర్మాణం కూడా అంతే ముఖ్యమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

- పథకాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి
- ఎపి కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**తిరుపతి, ఫిబ్రవరి7 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని, పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.పై కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురువం బాబు,కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మావుడూరు వెంకటాచలపతి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోపాటు సంస్కారం కూడా నేర్పండి

- పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలదే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** విద్యాసంస్థల్లో పిల్లలకు విద్యతో పాటు సంస్కారాన్ని కూడా నేర్పించాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పిల్లలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత విద్యాలయాలపై ఉందన్నారు. చదువు అంటే కేవలం ఉద్యోగం సంపాదించడమే కాదని, సమాజానికి ఉపయోగపడే మంచి వ్యక్తులుగా విద్యార్థులు ఎదగాలని సూచించారు. అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని, ప్రకృతిని కాపాడుకునే బాధ్యత కూడా అందరిపై ఉందన్నారు. పెందుర్తిలోని బాలాజీ హై ఫీల్డ్స్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం.. భారతదేశమని అన్నారు వెంకయ్యనాయుడు. ఈ మధ్యకాలంలో కొంతమంది నాయకులు విగ్రవీగుతూ బూతులు తిడుతున్నారని విమర్శించారు. అలాంటి వారికి ప్రజలు పోలింగ్ బూత్‌లోనే తగిన సమాధానం చెప్పాలన్నారు. రాజకీయ నాయకులకు బూతులు మాట్లాడటం ఒక ఫ్యాషన్‌లా మారిపోయిందని మండిపడ్డారు. ఎంత ఎక్కువ బూతులు మాట్లాడితే అంత పబ్లిసిటీ వస్తుందని కొందరు భావిస్తున్నారని విమర్శించారు. రాజకీయ నాయకులు అందరికీ ఆదర్శంగా ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కార్యక్రమంలో పెందుర్తి శాసనసభ్యులు కంచికల రమేశ్ బాబు, విశాఖపట్నం మేయర్ పీల శ్రీనివాస్‌లతో పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్కూల్ పిల్లలతో కొంతసేపు సరదాగా మాట్లాడిన మాజీ ఉపరాష్ట్రపతి.. ఆ తర్వాత స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు.

# సైబర్ నేరాలపై సైబరాబాద్ పోలీసుల ఉక్కుపాదం

- 9 కేసుల ఛేదన...12 మంది నిందితుల అరెస్టు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (జనంసాక్షి) :** సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జనవరి 30 నుంచి ఫిబ్రవరి 5 వరకు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తులో భాగంగా మొత్తం 9 సైబర్ క్రైమ్ కేసులను విజయవంతంగా ఛేదించి, దేశంలోని పలు రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న 12 మంది నిందితులను అరెస్టు చేసినట్లు సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్ తెలిపారు. ఈ అరెస్టుల్లో అత్యధికంగా 7 అరెస్టులు ట్రేడింగ్ మోసాలకు సంబంధించినవని తెలిపారు. మొత్తం కేసుల్లో ట్రేడింగ్ ఫ్రాడ్, జాబ్ ఫ్రాడ్, పార్ట్‌టైం జాబ్ ఫ్రాడ్, మ్యాట్రిమోనీ ఫ్రాడ్ వంటి వివిధ రకాల సైబర్ నేరాలు ఉన్నట్లు వెల్లడించారు. అదే సమయంలో బాధితులకు ఊరట కలిగించే విధంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, సైబరాబాద్ 58 కేసుల్లో 406 రిఫండ్ ఆర్డర్లను సాధించిందని డీసీపీ తెలిపారు. వీటి ద్వారా మొత్తం రూ.1,04,17,082/- రూపాయలను బాధితులకు తిరిగి చెల్లించనున్నట్లు చెప్పారు. ఇది సైబర్ నేరాలపై కఠిన చర్యలతో పాటు బాధితుల ఆర్థిక పరిరక్షణకు పోలీస్ శాఖ ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో కీలకంగా వెలుగులోకి వచ్చిన కేసుల్లో ఒకటిగా రూ22.80 లక్షల జాబ్ ఫ్రాడ్ కేసు ఉందని డీసీపీ వివరించారు. ఈ కేసులో నిందితులు ఒక ప్రముఖ ఎంఎన్‌సీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి బాధితుడి నుంచి రూ 20,80,007/- తీసుకున్నారని తెలిపారు. నిందితుడు జాబ్ పోర్టల్ ఉద్యోగిలాగా నటిస్తూ దరఖాస్తు, ఇంటర్వ్యూ, ప్రాసెసింగ్ ఛార్జీల పేరుతో డబ్బు వసూలు చేశారని, డబ్బు తీసుకున్న తర్వాత అపాయింట్‌మెంట్ లెటర్ ఇవ్వకుండా, రీఫండ్ కూడా చేయకుండా పూర్తిగా స్పందించడం మానేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిర్వాహకుడైన పురుషోత్తం శర్మతో పాటు, కమిషన్ ఆధారంగా సిమ్ కార్డులు మరియు బ్యాంకు ఖాతాలు సరఫరా చేసిన కుల్దీప్ కుమార్ సునీల్ అనే ఇద్దరు ఢిల్లీకి చెందిన నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసినట్లు వెల్లడించారు. నిందితులు మోసపోయిన మొత్తాన్ని అనేక బ్యాంకు ఖాతాల కు మళ్లించినట్లు దర్యాప్తులో తేలిందన్నారు. ప్రజలు ఉద్యోగాలు, పెట్టుబడుల పేరుతో సోషల్ మీడియా లేదా జాబ్ పోర్టల్స్ ద్వారా వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని డీసీపీ టి. సాయి మనోహర్ సూచించారు. ఉద్యోగ దరఖాస్తులు, ఇంటర్వ్యూలు లేదా అపాయింట్‌మెంట్‌ల కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బు చెల్లించవద్దని, నిజమైన కంపెనీలు ముందస్తుగా రుసుములు వసూలు చేయవని గుర్తుంచుకోవాలని తెలిపారు. వ్యక్తిగత వివరాలు లేదా చెల్లింపులు చేసే ముందు అధికారిక వెబ్‌సైట్లు లేదా సంబంధిత హెచ్ఆర్ విభాగాల ద్వారా ధృవీకరణ చేసుకోవాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370